మంగళవారం
7.10.2025
సంపుటి : 22
సంచిక : 17
పేజీలు : 12 + 24
వెల : రూ. 6/-

Crime News
ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

తారా జువ్వలా దూసుకెళ్తున్న
# బంగారం ధరలు



24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,23,420

కిలో వెండి సుమారు రూ.1.54 లక్షలకు చేరిక

2

---

వైద్యశాస్త్రంలో
## విశేష కృషి

ముగ్గురికి నోబెల్ బహుమతి ప్రకటన



**న్యూఢిల్లీ,** : వైద్యశాస్త్రంలో విశేషకృషి చేసినందుకుగాను మేరీ ఇ.బ్రంకో, ఫ్రెడ్ రామ్స్‌డెల్, షిమన్ సకగుచీలకు ఈఏడాది అత్యంత ప్రతిష్ఠాత్మక నోబెల్ పురస్కారం 2025 వరించింది. రోగనిరోధకవ్యవస్థకు సంబంధించిన పరిశోధనలకుగుర్తింపుగా ఈ ముగ్గురికీ అవార్డు దక్కింది. స్వీడన్‌లోని స్టాక్‌హోంలో నోబెల్ బృందంఈ ప్రకటన చేసింది. మేరీ ఇ.బ్రంకో, ఫ్రెడ్‌రామ్స్‌డెల్ అమెరికాకు ➤ 2వ పేజీలో..

---

నేను దేవుడునని చెప్పినా
## అమ్మ నమ్మలేదు

అందుకే అమ్మను దేవుడి వద్దకు పంపించా

ప్రొద్దుటూరు హత్యపై పోలీసుల విచారణలో వెల్లడి

పోస్ట్‌మార్టమ్ అనంతరం తల్లి అంత్యక్రియలు పూర్తి



**కడప,** మానసిక స్థితి సరిగాలేని కొడుకు చేతిలో కన్నతల్లిని దారుణహత్య చేసిన ఘటన ప్రొద్దుటూరులో కలకలం రేపింది. ప్రొద్దుటూరు శ్రీరామ్ నగర్ కు చెందిన లక్ష్మీదేవి, భాస్కర్ రెడ్డి దంపతులకు యశ్వంత్ కుమార్ రెడ్డి ఒక్కడే కుమారుడు. ➤ 2వ పేజీలో..

---

జగన్ హయాంలో కల్తీమద్యంతో
## ప్రాణాలు హరీ

జంగారెడ్డిగూడెంలో కల్తీ మద్యం ఘటన మరిచారా

కెజిహెచ్‌లో గిరిజన విద్యార్థులకు హోంమంత్రి పరామర్శ



2

---

కడప జిల్లాలో
## భారీ వర్షం

మైదుకూరు ప్రాంతంలో నీట మునిగిన పంటలు

పంట నీట మునగడంతో ఉల్లి రైతుల ఆందోళన



2

---

మట్టి వాసనలు తెలిసిన రైతుబిడ్డ
# జస్టిస్ గోపాలగౌడ

- వృత్తి జీవితాన్ని కార్మికులు, కర్షకుల కోసం అంకితం
- ఎన్నో కీలక కేసుల్లో గోపాలగౌడ తీర్పులు చారిత్రాత్మకం
- చింతామణిలో గౌడ పుస్తకావిష్కరణలో పవన్ కల్యాణ్



*సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి వి.గోపాలగౌడ మట్టి వాసనలు తెలిసిన రైతుబిడ్డ అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. డబ్బు కోసం కాకుండా సగటు ప్రజలకు న్యాయం చేసేందుకు గోపాలగౌడ వచ్చారని ఉద్ఘాటించారు. తన వృత్తి జీవితాన్ని కార్మికులు, కర్షకుల కోసం అంకితం చేశారని ప్రశంసించారు. ఎన్నో కీలక కేసుల్లో గోపాలగౌడ ఇచ్చిన తీర్పులు చారిత్రాత్మకమని ఉద్ఘాటించారు. సోమవారం కర్ణాటక రాష్ట్రంలోని చింతామణిలో పవన్ కల్యాణ్ పర్యటించారు. గోపాల గౌడ 75వ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు. గోపాలగౌడ రాసిన పుస్తకాన్ని పవన్ కల్యాణ్ ఆవిష్కరించారు.*



**బెంగళూరు,** పవన్‌ని చూడటానికిఅభిమానులు, ప్రజలు భారీగా తరలివచ్చారు. భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య, ప్రసిద్ధకవి కుప్పలి వెంకటప్పను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భగా పవన్ మాట్లాడుతూ...పదవిలోఉన్నప్పుడు ఎలా ఉండాలి, పదవి తర్వాత ఎవరికోసం జీవించాలో గోపాలగౌడ ప్రత్యక్ష నిదర్శనమని కొనియాడారు. భూ సేకరణ చట్టంతో ఇబ్బందులు పడే వారి పక్షాన గోపాలగౌడ నిలిచారని ప్రశంసించారు. ఏ ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘనలు చేసినా ఎదురు నిలిచారని చెప్పుకొచ్చారు. జనసేన చేపట్టిన పోరాటాల్లో గౌపాల గౌడ ఇచ్చిన సలహాలు ఎంతో ఉపయోగపడ్డాయని పేర్కొన్నారు పవన్ కల్యాణ్. 'రాజ్యాంగాన్ని కాపాడే విషయంలో గోపాలగౌడ యువ న్యాయవాదాలకు దిశానిర్దేశర చేశారు. రైతులు, పర్యావరణం అనే అంశాలు నన్ను గోపాలగౌడకు దగ్గర చేసింది. మన బిడ్డల భవిష్యత్తు కోసం రాజకీయాలు చేయాలని నమ్మారు. నేను గతంలో ఓడిపోయిన సమయంలో వెన్నుతట్టి ధైర్యం చెప్పారు. కులం, సామాజిక కట్టుబాట్లను దాటి దేశ ప్రయోజనాల కోసం ముందుకెళ్లాలని గోపాలగౌడ చెప్పారు. పెన్నా పరివాహక ప్రాంతం విస్తారంగా చెరువులు ఉన్నా... ➤ 2వ పేజీలో..

---

కురుపాం ఘటన
## ప్రభుత్వం నిర్లక్ష్యమే

- కూటమి ప్రభుత్వమే ఇందుకు బాధ్యత వహించాలి
- ఒక్కో కుటుంబాలకు 50 లక్షల పరిహారం చెల్లించాలి
- పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్




**విజయవాడ,** కురుపాం గిరి జన గురుకులంలో కలుషిత నీరు తాగి ఇద్దరు విద్యార్థినులు మరణించిన ఘటనపై ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. ఈ మేరకు షర్మిల ఓ ప్రకటన విడుదల చేశారు. పాలనా వైఫల్యంతో 2వ పేజీలో..

---

ముంబై పర్యటనలో
## మంత్రి లోకేశ్

- టాటా గ్రూపు ఛైర్మన్ చంద్రశేఖరన్‌తో భేటీ
- టీసీఎస్ డెవలప్‌మెంట్ సెంటర్ ప్రారంభోత్సవ ఆహ్వానం
- మరిన్ని పెట్టుబడులు పెట్టాలని వినతి



మిగతా 2వ పేజీలో..

---

వర్షాల వల్లనే టమోటా
## ధరలపై ప్రభావం

రైతులను ఆదుకుంటామన్న మంత్రి అచ్చన్న



మిగతా 2వ పేజీలో..

---

## మోగిన బీహార్ ఎన్నికల నగారా

- రెండు విడుతల్లో ఎన్నికల నిర్వహణ
- నవంబర్ 6, 11 తేదీల్లో ఎన్నికలు
- నవంబర్ 14న కౌంటింగ్..అదేరోజు ఫలితాలు
- ఈవీఎంలపై తొలిసారి అభ్యర్థుల కలర్ ఫొటోలు
- ఓటు వేయనున్న 7.43 కోట్ల మంది ఓటర్లు
- 3.92 కోట్ల పురుషులు, 3.50 కోట్ల మహిళా ఓటర్లు
- షెడ్యూల్ విడుదల చేసిన కేంద్ర ఎన్నికల సంఘం



మిగతా 2వ పేజీలో..

---

సుప్రీంకోర్టులో తెలంగాణ
# ప్రభుత్వానికి ఊరట

- బిసి రిజర్వేషన్లకు వ్యతిరేకంగా పిటిషన్ కొట్టివేత
- హైకోర్టులో కేసు పెండింగ్‌లో ఉండగా విచారించలేం
- సుప్రీం ధర్మాసనం స్పష్టీకరణ



**న్యూఢిల్లీ,** : సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి ఊరటలభించింది. బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఈ అంశం హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నందున విచారణకు స్వీకరించలేమని జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. హైకోర్టులో ఇదే ➤ 2వ పేజీలో..

---

## పారిశుధ్య కార్మికులే నిజమైన దేశభక్తులు

స్వచ్ఛత కోరుకునే ప్రతిఒక్కరూ సేవకులే

ఆ కార్మికులు లేకపోతే స్వచ్ఛ ఉద్యమం లేదు

స్వచ్ఛతా అవార్డుల ప్రదానం కార్యక్రమంలోచంద్రబాబు




2

---

రేవంత్ చీఫ్ మినిస్టర్ కాదు
## కటింగ్ మాస్టర్

రిబ్బన్ కట్ చేయడం లేదంటే...పథకాలు కట్ చేయడం

మల్లన్న సాగర్ నుంచి నీళ్లు ఎలా తరలిస్తారు

సిఎం రేవంత్‌పై ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు



2

---

సుప్రీం కోర్టు తీర్పు
## శుభ పరిణామం

- 42శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం
- ఢిల్లీలో మీడియాతో మంత్రులు భట్టి, పొన్నం



2

---

## 42శాతం రిజర్వేషన్లకు ఢోకా లేదు

పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



బీసీ రిజర్వేషన్ల పిటిషన్‌కు కొట్టివేస్తూ సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడం పట్ల కాంగ్రెస్ నేతలు స్పందించారు. పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ స్పందిస్తూ.. సుప్రీం తీర్పు శుభ పరిణామమన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఆపాలని సుప్రీం కోర్టులో వేసిన కేసును కొట్టివేయడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చే విషయంలో అన్ని రకాలుగా పోరాటాలు చేసి సాధిస్తామని చెప్పారు.

➤ 2వ పేజీలో..

---

కార్యరూపం దాల్చేలా
## పోలవరం పనుల నిర్వహణ

- రూ. 900 కోట్లతో నిర్వాసితులకు పునరావాసం
- వచ్చే మే నెల చివరి వరకు 28,946 మందికి లబ్ధి
- కేంద్రమంత్రి సిఆర్ పాటిల్‌తో మంత్రి నిమ్మల చర్చలు



2

CrimeNews క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

మంగళవారం
7.10.2025

## మోగిన బీహార్ ఎన్నికల నగారా

**న్యూఢిల్లీ, (నినాదం) :**బీహార్ శాసనసభ ఎన్నికలకు నగారా మోగింది. రెండు విడతల్లో పోలింగ్ నిర్వహిస్తారు. నవంబర్ 6, నవంబర్ 11న పోలింగ్ జరగనుంది. నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం సోమవారం ఈ మేరకు షెడ్యూల్ ఖరారు చేసింది. పోలింగ్ తేదీలు, ఇతర వివరాలను కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్ సోమవారం మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. బీహార్ లో మొత్తం 243 శాసనసభ స్థానాలున్నాయి. ప్రస్తుత అసెంబ్లీ గడువు వచ్చే నెల చివరి వారంతో ముగియనుంది. బీహార్‌లో నిర్వహించిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్‌పై జ్ఞానేశ్ కుమార్ స్పందించారు ఎస్ఐఆర్ ముసాయిదాను ఆగస్టు ఒకటిన విడుదల చేశాం. దానిని అన్ని రాజకీయ పార్టీలకు అందజేశాం. అభ్యంతరాలు ఉంటే వ్యక్తం చేసే అవకాశం ఇచ్చాం. తుది జాబితాను సెప్టెంబర్ 30న ప్రకటించాం. ఇప్పటికీ అభ్యంతరాలు ఉంటే స్వీకరిస్తాం అని తెలిపారు. ఈ ఎన్నికలను ప్రజలు ఎలాంటి ఇబ్బంది లేకుండా పారదర్శకంగా నిర్వహిస్తామని జ్ఞానేశ్ చెప్పారు. 90 వేల పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తామన్నారు. 7.43 కోట్ల మంది ఓటు వేయనున్నారని, వారిలో 3.92 కోట్ల మంది పురుషులు, 3.50 కోట్ల మహిళా ఓటర్లు ఉన్నారని చెప్పారు. రద్దీ నిర్వహణ కోసం ఒక్కో బూత్‌లో 1200 మంది ఓటు వేసేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈవీఎంలపై తొలిసారి అభ్యర్థుల కలర్ ఫొటోలు వేసే ప్రక్రియను ఈ ఎన్నికలతోనే ప్రారంభిస్తున్నామని తెలిపారు. రెండు దశల్లో మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరుగనుంది. నవంబర్ 22లోపు ఎన్నికల ప్రక్రియ పూర్తి చేస్తామని సీఈసీ చెప్పింది.

## నేను దేవుడునని చెప్పినా అమ్మ నమ్మలేదు

ఒక్కడే కుమారుడు కావడంతో చిన్నప్పటి నుంచి గారాబంగా పెంచుకున్న దంపతులు యశ్వంత్ కుమార్ ను బీటెక్ వరకు చదివించారు. బీటెక్ పూర్తి చేసి నాలుగు సంవత్సరాలు పూర్తి అవుతున్న ఇంతవరకు యశ్వంత్ కుమార్ కు ఉద్యోగం రాలేదు. ఉద్యోగ ప్రయత్నంలో భాగంగా నాలుగు సంవత్సరాలుగా హైదరాబాద్‌లోనే ఒక్కడే రూమ్‌లో ఉంటూ ఉద్యోగ ప్రయత్నాలు చేస్తున్నాడు యశ్వంత్ కుమార్. యశ్వంత్ కుమార్ నెల ఖర్చులకు తల్లిదండ్రులు డబ్బు పంపించేవారు. అయితే, ఇటీవల యశ్వంత్ కుమార్ మానసిక స్థితిలో మార్పు గమనించిన తల్లిదండ్రులు యశ్వంత్ కుమార్ ను పలుమార్లు ఇంటికి రమ్మని పిలిచినా రాలేదు. కేవలం డబ్బులు పంపించమని మాత్రమే యశ్వంత్ కుమార్ తల్లిదండ్రులకు ఫోన్ చేసేవాడని పోలీస్ విచారణలో చెప్పినట్లు సమాచారం..తాజాగా ఆదివారం ఉదయం హైదరాబాద్ నుంచి ఇంటికి చేరుకున్న యశ్వంత్ వచ్చిన వెంటనే తాను అడిగిన డబ్బు ఎందుకు పంపించలేదని, తాను ఒక దేవుడునని తాను అడిగినప్పుడు డబ్బు పంపించాలంటూ తల్లితో గొడవపడినట్లు సమాచారం. ఇంట్లోనే పక్క గదిలో స్నానం చేస్తున్న తండ్రి భాస్కర్ ఎందుకు గొడవ పడుతున్నావు అంటూ పక్క గదిలో నుండి బయటకు వస్తున్న క్రమంలో తండ్రిని లోపలికి నెట్టి బయట గడియ పెట్టేశాడు.. ఆ తర్వాత తల్లి లక్ష్మీదేవిని కత్తితో గొంతు కోసి హత్య చేశాడు. అనంతరం మృతదేహాన్ని వంట రూమ్ నుంచి ఈడ్చుకుంటూ బయట వరండాలో పడేసి తన గదిలోకి వెళ్లి యశ్వంత్ తలుపులు వేసుకున్నాడు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో పోలీసులు ఇంటి వద్దకు వచ్చి తలుపులు పగలగొట్టి యశ్వంత్‌ను అదుపులోకి తీస్తున్నారు.అయితే, తాను ఒక దేవుడిని.. ఈ విషయం తన తల్లికి చెప్తే నమ్మడం లేదని, అందుకే దేవుడు వద్దకే పంపించాను అంటూ యశ్వంత్ కుమార్ పోలీసులకు చెప్పినట్లు తెలుస్తోంది. యశ్వంత్ మానసిక స్థితిపై పోలీసులు విచారణ చేపట్టారు. హైదరాబాద్‌లో యశ్వంత్ పెరిగిన పరిస్థితులు.. గతంలో ఇతని మానసిక స్థితులపై పోలీసులు ఆరా తీస్తున్నారు. లక్ష్మీదేవి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పజెప్పడంతో సోమవారం ఉదయం లక్ష్మీదేవి మృతదేహానికి బంధువులు అంత్యక్రియలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి హంతకుడైన కొడుకును తలకొరువి పెట్టడానికి పంపించాలంటూ పోలీసులను తండ్రి భాస్కర్ కోరారు.

### రేవంత్ చీఫ్ మినిస్టర్ కాదు ...

## కటింగ్ మాస్టర్

**హైదరాబాద్, (నినాదం):**రేవంత్ చీఫ్ మినిస్టర్ కాదు అని, కటింగ్ మాస్టర్ అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీష్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు సిఎం తీరుపై ఎద్దేవా చేశారు. రేవంత్ జేబులో కత్తెర పెట్టుకొని మాజీ సీఎం కేసీఆర్ చేసిన పనులకు రిబ్బన్ కట్ చేస్తున్నాడని విమర్శించారు. రిబ్బన్ కత్తిరించడం లేదంటే కేసీఆర్ ఇచ్చిన పథకాలు కట్ చేయడమే రేవంత్ పని అని పేర్కొన్నారు. కాళేశ్వరం కూలిందని చెబుతున్న సీఎం రేవంత్.. మల్లన్నసాగర్ నుంచి హైదరాబాద్ నగరంకి నీళ్లు ఎలా తీసుకువెళ్తున్నాడని ప్రశ్నించారు. కేసీఆర్ చెమటోడ్చి కట్టిన ప్రాజెక్టు కాళేశ్వరం అని, మల్లన్నసాగర్ ప్రాజెక్టు సీఎం రేవంత్ నాన్న కట్టారని నీళ్లు తీసుకువెళ్తున్నారా? అని మండిపడ్డారు. తలకిందులుగా తప్పస్సు చేసినా ఇక సీఎం రేవంత్ మాటలను ఇక ప్రజలు నమ్మరు అని హరీష్ రావు అన్నారు. తెలంగాణ బీజేపీ ఎంపీలకు హరీష్ రావు సవాల్ విసిరారు. వడ్లకో నీతి, గోధుమలకో నీతా అని అడిగే దమ్ముందా? బీజేపీ ఎంపీలకు అని అడిగారు. బీజేపీ అంటే తెలంగాణను మోసం చేసిన పార్టీ అని.. బీజేపీది సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ కాదు, పూరా బక్వాస్ అని ఎద్దేవా చేశారు. బీజేపీ అంటే తెలంగాణను మోసం చేసిన పార్టీ అని పేర్కొన్నారు. ప్రాంతీయ పార్టీ బలంగా ఉంటే కేంద్రం మెడలు వంచి పనులు చేసుకోవచ్చు. ఏపీలో టీడీపీ ఇప్పుడు అదే చేస్తుంది.

## జగన్ హయాంలో కల్తీమద్యంతో ప్రాణాలు హరీ

**విశాఖపట్నం:**జగన్ హయాంలో కల్తీ మద్యంతో ఎంతోమంది ప్రాణాలను తీశారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత సంచలన వ్యాఖ్యలు చేశారు. వైసీపీ హయాంలో జంగారెడ్డిగూడెంలో కల్తీ మద్యంతో పలువురు ప్రాణాలు కోల్పోయారని గుర్తుచేశారు. ప్రజల ఆరోగ్యం గురించి మాట్లాడే నైతిక హక్కు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి లేదని ధ్వజమెత్తారు. గత జగన్ ప్రభుత్వంలో ఇద్దరు గిరిజనులు డిప్యూటీ సీఎంలు అయ్యారని... కానీ కనీసం ఒక్కసారైనా ఆశ్రమ పాఠశాలలను సందర్శించారా..? అని ప్రశ్నించారు. కానీ ఎన్డీయే ప్రభుత్వంలో మంత్రులు నిరంతరం పర్యవేక్షిస్తున్నామని హోంమంత్రి అనిత స్పష్టం చేశారు. సోమవారం కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న మన్యం జిల్లా గిరిజన సంక్షేమ హాస్టల్ విద్యార్థులను అనిత పరామర్శించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు హోంమంత్రి. ఈ సందర్భంగా అనిత మీడియాతో మాట్లాడారు. వైద్యుల నిపుణులతో ఒక కమిటీ వేశామని.. సమగ్రమైన విచారణ జరుగుతోందని చెప్పుకొచ్చారు. పాఠశాలల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని వివరించారు. కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థులను మంత్రి సంధ్యారాణి ఆదివారం పరామర్శించారని తెలిపారు హోంమంత్రి అనిత.కూటమి ప్రభుత్వంలో గిరిజన విద్యార్థులకు మెరుగైన వైద్యసేవలు అందుతున్నాయని వ్యాఖ్యానించారు. గిరిజన విద్యార్థుల ఆరోగ్యంపై అధికారులు ప్రత్యేకమైన దృష్టి పెట్టారని చెప్పుకొచ్చారు. ఎప్పటికప్పుడూ అధికారులు కూడా అప్రమత్తంగా ఉంటూ నిరంతరం పరిశీలిస్తున్నారని వెల్లడించారు. కూటమి ప్రభుత్వంలో మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని హోంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు.

# కార్యరూపం దాల్చేలా పోలవరం పనుల నిర్వహణ

న్యూఢిల్లీ:పడకేసిన పోలవరం పనులను కార్యరూపం దాల్చేలా పనిచేస్తున్నా మని ఏపీ ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుఅన్నారు. 2026 మే నెల చివరి వరకు 28,946 మందికి రూ. 900 కోట్లతో పునరావాసం కల్పిస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. 2027 మార్చి వరకు పోలవరం నిర్వాసితులను పునరావాసం పూర్తి చేస్తామని తెలిపారు. తాజాగా ఢిల్లీలో కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్.పాటిల్‌తో భేటీ అయ్యారు. పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతి, ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన కొత్త డిజైన్ అనుమతులపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల మాట్లాడుతూ.. పోలవరం పనులు జరుగుతున్న తీరు పట్ల కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. కేంద్రం పోలవరం నిర్మాణానికి ఇచ్చే ప్రతి రూపాయను సద్వినియోగం చేస్తున్నామని తెలిపారు. 2027 డిసెంబర్ నాటికి ప్రధాని చేతుల మీదుగా పోలవరాన్ని జాతికి అంకితం చేసేందుకు ముందుకు వెళుతున్నామని స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులను పర్యవేక్షించడానికి కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ ను ఆహ్వానించినట్లు చెప్పారు. బీహార్ ఎన్నికల తర్వాత ఆయన వస్తానని చెప్పారన్నారు. 7.2లక్షల ఎకరాలకు కొత్తగా నీరు అందించే ప్రాజెక్టు పోలవరం అని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. 25.03 లక్షల ఎకరాలకు స్థిరీకరణ అందించే ప్రాజెక్టు పోలవరం అన్నారు. 960 మెగావాట్ల విద్యుత్ అందించే ప్రాజెక్టు పోలవరం అని గత ప్రభుత్వ హయాంలో అనిశ్చితిలోకి నెట్టివేసింది. కూటమి ప్రభుత్వం లో పోలవరానికి అమితమైన ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. ఏపి సీఎం చంద్రబాబు ప్రత్యేక చొరవ వల్ల పనులు తిరిగి వేగంగా ముందుకు సాగుతున్నాయి. ఏపి సీఎం నిర్దేశించిన 2027 లక్ష్యానికి అనుగుణంగా పనులు జరుగుతున్నాయి. వర్షాకాలంలో కూడా డయాఫ్రం వాల్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అనుకున్న లక్ష్యాన్ని చేరుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం. చిత్తశుద్ధి తో పనులు పూర్తి చేస్తున్నాం. చంద్రబాబు ప్రభుత్వం 2019లో కూడా కొనసాగినట్లయితే ఇప్పటికే పోలవరం పనులు పూర్తయ్యేవి. గత ప్రభుత్వ హయాంలో 17 నెలల పాటు పోలవరం పనులు జరగలేదు. డయాఫ్రం వాల్ దెబ్బ తినడానికి గత ప్రభుత్వ తప్పిదాలే కారణం. రివర్స్ టెండరింగ్ పేరుతో కాలయాపన చేశారు. కేంద్రం హెచ్చరికలను పట్టించుకోకుండా జగన్ సర్కార్ పోలవరం ప్రాజెక్టును రివర్స్ టెండరింగ్ పేరుతో అడ్డుకుంది. అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోపే మా ప్రభుత్వం చేసిన పనులను ప్రజలు గుర్తించాలి. 900 కోట్ల వ్యయంతో డయాఫ్రం వాల్ నిర్మాణం కొత్తగా చేపట్టాల్సిరావడానికి కారణం జగన్ సర్కార్ నిర్వాకం! గత ప్రభుత్వం, ఈ ప్రభుత్వానికి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గుర్తించాలని మంత్రి వ్యాఖ్యానించారు.

# మట్టి వాసనలు తెలిసిన రైతుబిడ్డ జస్టిస్ గోపాలగౌడ

**బెంగళూరు, (నినాదం):** ఇప్పుడు నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నాం. కోలార్, చిక్ బల్లాపూర్ ప్రాంతాల్లో ఇప్పుడు నీటిసమస్య ఉంది. ఈ సమస్యని పరిష్కరించడానికి ఏపీ నుంచి సహకారం అందిస్తాం. తన వృత్తి జీవితాన్ని కార్మికులు, కర్షకుల కోసం అంకితం చేశారని.. ఎన్నో కీలక కేసుల్లో ఆయన ఇచ్చిన తీర్పులు చరిత్రాత్మకమని గుర్తుచేశారు. భూ సేకరణ చట్టంతో ఇబ్బందులు పడేవారి పక్షాన నిలిచారని.. ఏ ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడినా అడ్డుకున్నారని తెలిపారు. జనసేన చేపట్టిన పోరాటాల్లో జస్టిస్ గోపాల గౌడ ఇచ్చిన సలహాలు ఎంతో ఉపయోగపడ్డాయని.. 2019లో తాను ఓడిపోయిన సమయంలో వెన్నుతట్టి ధైర్యం చెప్పారని గుర్తు చేసుకున్నారు. కర్ణాటకలోని మూడు జిల్లాల్లో నీటి సమస్య ఉందని చెప్పారు. ఏపీ సీఎం చంద్రబాబుతో మాట్లాడి పవన్ కల్యాణ్ ఈ సమస్య పరిష్కరించాలని కోరారు .న్యాయరంగంలో గోపాలగౌడ గొప్ప వ్యక్తి.. ఆయన పుట్టినరోజు వేడుకలకు రావటం సంతోషాన్ని ఇచ్చింది. కర్ణాటకలో చాలా తెలుగు కుటుంబాలు నివశిస్తున్నాయి. సంస్కృతి -సంప్రదాయాల విషయంలో రెండు రాష్ట్రాల మధ్య సంబంధం ఉంది. ఏనుగుల గుంపులని కట్టడి చేసేందుకు కుంకీ ఏనుగులని కర్ణాటక ఇచ్చింది. ఏపీలో పంటపొలాలు నాశనం కాకుండా కర్ణాటక ప్రభుత్వం సహకరించింది. శ్రీశైలం దేవస్థానానికి వచ్చే కర్ణాటక భక్తులకు సౌకర్యాల విషయంలో సానుకూలంగా ఉన్నాం' అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.తన జన్మదిన వేడుకలకు ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రావటం చాలా సంతోషంగా ఉందని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి వి.గోపాలగౌడ వ్యాఖ్యానించారు. రైతులు, యువత, మహిళల అభ్యున్నతి గురించి పవన్ కల్యాణ్ నిరంతరం ఆలోచిస్తారని ప్రశంసించారు. సినిమాల్లోనే కాకుండా నిజజీవితంలో కూడా పవన్ కథానాయకుడేనని కొనియాడారు. కర్ణాటకలోని మూడు జిల్లాల్లో నీటి సమస్య ఉందని తెలిపారు. ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడుతో మాట్లాడి పవన్ కల్యాణ్ నీటి సమస్యని పరిష్కరించాలని కోరుతున్నానని గోపాలగౌడ పేర్కొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులే నిజమైన దేశభక్తులు

**విజయవాడ:**స్వచ్ఛత కోరుకునే ప్రతిఒక్కరూ సేవకులని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. పరిశుభ్రతకు నిత్యం శ్రమించే పారిశుద్ధ్య కార్మికులే నిజమైన దేశభక్తులని ఆయన తెలిపారు. స్వచ్ఛతను గాంధీజీ దైవంతో పోల్చారని గుర్తు చేశారు. పారిశుద్ధ్య కార్మికుల్ని ఎప్పుడూ చిన్న చూపు చూడొద్దని విజ్ఞప్తి చేశారు. పారిశుద్ధ్య కార్మికులు లేకపోతే స్వచ్ఛ ఉద్యమం లేదు, స్వచ్ఛ ఆరోగ్యం లేదని చంద్రబాబు నొక్కిచెప్పారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో స్వచ్ఛతా అవార్డుల ప్రదానం కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాత్మగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. రాష్ట్రస్థాయి నుంచి గ్రామ స్థాయి వరకూ స్వచ్ఛతను పాటించడంలో అగ్రస్థానంలో ఉన్న మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలకు అవార్డులు ప్రదానం చేశారు చంద్రబాబు. 69 రాష్ట్రస్థాయి, 1,257 జిల్లాస్థాయి విజేతలకు అవార్డులు అందించారు. మున్సిపాల్టీలు, కార్పొరేషన్లు, పరిశ్రమలు, స్కూళ్లు, ఆస్పత్రులు, స్వచ్ఛాంధ్ర సంస్థలు, పారిశుద్ధ్య కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లకు అవార్డులు ఇచ్చారు. మొత్తంగా 21 కేటగిరిల్లో స్వచ్ఛతా అవార్డులను ప్రభుత్వం ప్రదానం చేసింది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు.. పరిశుభ్రంగా ఉంటే మనం ఆ పరిసర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి ఉండదని చంద్రబాబు పేర్కొన్నారు. కానీ కార్మికులు మాత్రం పూర్తిగా భిన్నంగా ఉంటారని చెప్పారు. అందుకే వారంటే తనకు చాలా గౌరవమని స్పష్టం చేశారు. అనంతరం చంద్రబాబు వారికి చేతులెత్తి నమస్కారం చేశారు. మొదటిసారి తాను ముఖ్యమంత్రి అయినప్పుడు పచ్చదనం పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చామని గుర్తు చేశారు. స్వచ్ఛభారత్ ఏ విధంగా ఉండాలనే దానిపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఒక కమిటీ ఏర్పాటు చేశారని చంద్రబాబు చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణపై సీఎం చంద్రబాబు ప్రశంసలు కురిపించారు. రాష్ట్రంలో పేరుకుపోయిన 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను ఏడాదిలోనే మొత్తం క్లీన్ చేసినందుకు మంత్రి నారాయణకు, మున్సిపల్ శాఖకు అభినందనలంటూ వ్యాఖ్యానించారు.

# వర్షాల వల్లనే టమోటా ధరలపై ప్రభావం

**అమరావతి:** టమోటా రైతులకు ఎటువంటి నష్టం కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. రాప్తాడు మార్కెట్ లో ఆదివారం టమోటా ధరలు గరిష్టంగా రూ. 18, కనిష్ఠంగా రూ. 9, మోడల్ ధర రూ. 12 గా ఉన్నాయి. టమోటా రేటు భారీగా పడిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. దీంతో వారిని ఆదుకుంటామని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. వర్షాల కారణంగా తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్రలకు టమోటా ఎగుమతి తగ్గిందని, ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో టమాటా అమ్మకాలు మందగించాయని అచ్చెన్న పేర్కొన్నారు. పత్తికొండ మార్కెట్‌కు 30 నుంచి 40 మెట్రిక్ టన్నులకు మించి టమోటా రాదని, దసరా సెలవులు కావడంతో మరొక 10 టన్నులు అదనంగా వచ్చిందని అన్నారు. ఇప్పటివరకు 10 మెట్రిక్ టన్నుల టమోటాలను వివిధ రైతు బజార్లకు పంపించామన్నారు. పత్తికొండ మార్కెట్‌లో టమోటాలు సేకరించి చిత్తూరు ప్రాసెసింగ్ యూనిట్‌కి 10 మెట్రిక్ టన్నులు, రైతు బజార్లకు 15 మెట్రిక్ టన్నులు పంపిస్తామన్నారు. టమోటాలకు ట్రెండింగ్ ధరను బట్టి ప్రస్తుతం మంచి ధర లభిస్తోందన్నారు. ఏమైనా ఇబ్బందులు తలెత్తితే అన్ని విధాలుగా రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. రాప్తాడు మార్కెట్‌లో నిన్న టమాటా ధరలు గరిష్ఠం రూ. 18 కాగా.. కనిష్ఠం రూ. 9గా ఉందన్నారు. 30 నుంచి 40 మెట్రిక్ టన్నులకు మించి కర్నూలు జిల్లాలోని పత్తికొండ మార్కెట్‌కు సరకు రాదన్నారు. దసరా సెలవుల దృష్ట్యా మరో 10 టన్నుల టమాటా అదనంగా చేరిందని తెలిపారు. రోడ్లపై రెండో గ్రేడ్ క్వాలిటీ టమాటాలు వేసి గందరగోళం సృష్టించారన్నారు. తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్రకు వర్షాల వల్ల ఎగుమతి తగ్గిందన్న ఆయన.. ఎడతెరిపిలేని వర్షాలతో టమాటా అమ్మకాలు మందగించాయని తెలిపారు.

# సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి ఊరట

అంశంపై రెండు పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాదులు సిద్దార్థ దవే, అభిషేక్ సింఘ్వీ, ఏడీఎన్ రావు సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఆర్టికల్ 32 కింద పిటిషన్ ఎందుకు ఫైల్ చేశారని పిటిషనర్ తరఫు న్యాయవాదిని జస్టిస్ విక్రమ్‌నాథ్ ధర్మాసనం ప్రశ్నించింది. హైకోర్టు స్టే ఇవ్వనందున సుప్రీంకోర్టుకు వచ్చామని పిటిషనర్ పేర్కొన్నారు. హైకోర్టు స్టే ఇవ్వకుంటే సుప్రీంకోర్టుకు వచ్చేస్తారా? అని ధర్మాసనం ప్రశ్నించింది. అనంతరం పిటిషన్‌ను జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం కొట్టివేసిందివసంది. దీంతో బీసీల రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి బిగ్ రిలీఫ్ లభించింది. అంతేగాకుండా బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌ని విచారించడానికి నిరాకరించింది సుప్రీంకోర్టు. తెలంగాణ హైకోర్టులో ఇదే అంశంపై రెండు పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాదులు తెలిపారు. హైకోర్టులో పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నందున... విచారణకు స్వీకరించలేమని ధర్మాసనం స్పష్టం చేసింది. ఆర్టికల్ 32 కింద దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఎలా జోక్యం చేసుకుంటుందని ప్రశ్నించింది ధర్మాసనం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు, జీవో నెంబర్- 9ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో వంగ గోపాల్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై న్యాయస్థానంలో సోమవారం విచారణ జరిగింది. ఈ విచారణకు స్వయంగా తెలంగాణ మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి హాజరయ్యారు. వీరు సీనియర్ న్యాయవాదులతో ఆదివారం నుంచి మంతనాలు జరిపారు. ప్రభుత్వ వాదనలను గట్టిగా వినిపించాలని కోరారు. దీంతో ఇక ప్రభుత్వం ఎన్నికలకు వెళ్లేందుకు దాదాపుగా మార్గం సుగమమయ్యిందని భావిస్తున్నారు.

**సుప్రీం కోర్టు తీర్పు శుభ పరిణామం**

సుప్రీం కోర్టు తీర్పు శుభ పరిణామం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఆపాలని సుప్రీంకోర్టులో వేసిన కేసును న్యాయస్థానం కొట్టి వేయడాన్ని స్వాగతిస్తున్నాం.. కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చే విషయంలో అన్ని రకాలుగా పోరాటాలు చేసి సాధిస్తాం.. ఇప్పటికే ప్రభుత్వం 3 చట్టాలు, ఒక ఆర్డినెన్స్ ఒక జీవో ఇచ్చి బీసీ రిజర్వేషన్లు అమలు చేసేందుకు కృషి చేసింది.. ఈ కేసులో తెలంగాణ ప్రభుత్వం తరఫున బలమైన వాదనలు వినిపించాం.. 42 శాతం రిజర్వేషన్లపై స్పష్టమైన వైఖరితో ఉన్నాం.. ఈ రిజర్వేషన్ల కోసం జీవో కూడా విడుదల చేశాం.. మా నిర్ణయానికి మేము కట్టుబడి ఉన్నామని తెలిపారు. సుప్రీం తీర్పుపై హర్షం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం తరపున బీసీ రిజర్వేషన్ల కల్పన కోసం అభిషేక్ మనుసింఘ్వి వాదనలు గట్టిగా వినిపించారన్నారు. అంతకు ముందు మాట్లాడుతూ...బీసీ రిజర్వేషన్ల కల్పనకు సుప్రీంకోర్టు అంగీకరిస్తుందని తమకు నమ్మకం ఉందని చెప్పారు. ఇందిరా సహానీ కేసు తీర్పు ఆధారంగా తెలంగాణలో రిజర్వేషన్లు కల్పించవచ్చన్నారు. సిపెక్ సర్వే ద్వారా సమగ్రమైన జన గణన వివరాల ఆధారంగా రిజర్వేషన్లు కల్పిస్తున్నామని వెల్లడించారు. రిజర్వేషన్ల కల్పన కోసం హైకోర్టు, సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వం వాదనలు వినిపిస్తుందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. కాగా.. బీసీ రిజర్వేషన్‌పై సుప్రీం కోర్టులో జరిగే వాదనలు సందర్భంగా తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకాటి శ్రీహరి కోర్టుకు హాజరయ్యారు. సుప్రీం తీర్పును మంత్రి పొన్నం ప్రభాకర్ స్వాగతించారు.

**42శాతం రిజర్వేషన్లకు ఢోకా లేదు**

బీసీ రిజర్వేషన్ల పిటిషన్‌కు కొట్టివేస్తూ సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడం పట్ల కాంగ్రెస్ నేతలు స్పందించారు. పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ స్పందిస్తూ.. సుప్రీం తీర్పు శుభ పరిణామమన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఆపాలని సుప్రీం కోర్టులో వేసిన కేసును కొట్టివేయడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చే విషయంలో అన్ని రకాలుగా పోరాటాలు చేసి సాధిస్తామని చెప్పారు. ఇప్పటికే ప్రభుత్వం 3 చట్టాలు, ఒక ఆర్డినెన్స్ ఒక జీవో ఇచ్చి బీసీ రిజర్వేషన్లు అమలు చేసేందుకు కృషి చేసిందని తెలిపారు. 8వ తేదీన హైకోర్టులో కూడా ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వస్తుందని ఆశిస్తున్నామన్నారు. బీసీలకు రాజకీయంగా 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం అన్ని వర్గాలు సహకరించాలని మహేష్ గౌడ్ కోరారు. సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని కాంగ్రెస్ అధికార ప్రతినిధి డాక్టర్ కొనగాల మహేష్ అన్నారు. బీసీ బిడ్డలకు కాంగ్రెస్ రిజర్వేషన్లు ఇస్తే కొందరు తట్టుకోలేకపోతున్నారని మండిపడ్డారు. బీసీలకు రిజర్వేషన్ల పెంపు కోసం కాంగ్రెస్ చిత్తశుద్ధిగా ఉందన్నారు. బీజేపీ బీఆర్ఎస్‌లు చేస్తున్న కుట్రలను బీసీలు అర్థం చేసుకోవాలని అన్నారు. బీసీ బిడ్డల నోటి దగ్గర ముద్దను లాక్కోవద్దని హితవు పలికారు. బీఆర్ఎస్ నేతలు కుల సంఘ నాయకుని ముద్ర వేసుకుని కోర్టుకు వెళ్తున్నారని తెలిపారు. బీసీల రిజర్వేషన్ల పెంపును అడ్డుకునే ఉత్సాహాన్ని బీసీలు గమనిస్తున్నారని మహేష్ పేర్కొన్నారు.

## తారా జువ్వలా దూసుకెళ్తున్న బంగారం ధరలు

**న్యూఢిల్లీ, (నినాదం) :** బంగారం ధర రోజురోజుకూ దూసుకెళ్తోంది. రోజుకో కొత్త రికార్డు సృష్టిస్తూ అందనంత ఎత్తుకు చేరుకుంటోంది. ట్రంప్ టారిఫ్‌లు, అంతర్జాతీయ భౌగోళిక పరిస్థితులు, కేంద్రీయ బ్యాంకుల కొనుగోళ్లు కలిసి పుత్తడికి ఇన్నాళ్లు డిమాండ్ పెంచగా.. తాజాగా అమెరికా ఫెడరల్ గవర్నమెంట్ షట్‌డౌన్ ఇంకా కొనసాగుతుండడంతో బంగారం ధరకు పట్టపగ్గాల్లేకుండా పోయింది. దీంతో అంతర్జాతీయ విపణిలో ఔన్సు ధర 4 వేల డాలర్ల దిశగా పయనిస్తోంది. అంతర్జాతీయ ధరలను అనుసరించి దేశీయంగా పసిడి ధర సరికొత్త రికార్డులను తిరగరాస్తోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్సు బంగారం ధర సోమవారానికి 3935 డాలర్లకు చేరింది. డాలర్ విలువ రూ. 88.79 కావడంతో దీని ధర ఎక్కువగా ఉంది. ఈ ధరలను అనుసరించి హైదరాబాద్‌లో 24 క్యారెట్ల నాణ్యమైన 10 గ్రాముల బంగారం ధర రూ. 1,23,420కి చేరుకుంది. 22 క్యారెట్ల నాణ్యమైన 10 గ్రాముల బంగారం ధర రూ. 1,10,700 పలుకుతోంది. ఫెడ్ వడ్డీ రేట్లు తగ్గిస్తుందదన్న అంచనాలు, డాలర్ ఇండెక్స్ క్షీణించడం, అమెరికా బాండ్ల రాబడి పడిపోవడం వంటివి ఇప్పటికే బంగారానికి డిమాండ్ పెంచాయి. మరోవైపు భౌగోళిక అనిశ్చిత పరిస్థితుల కారణంగా డాలర్‌కు బదులు కేంద్ర బ్యాంకులు పసిడి నిల్వలను పెంచుకుంటూ ఉండడం మరో కారణమని అనలిస్టులు చెబుతున్నారు. అటు కిలో వెండి ధర కూడా రూ.లక్షన్నర దాటింది. హైదరాబాద్ మార్కెట్‌లో ప్రస్తుతం కిలో వెండి సుమారు రూ. 1.54 లక్షలుగా ఉందని బులియన్ వర్గాలు పేర్కొన్నాయి. బంగారం ధర ఈ స్థాయిలో పెరుగుతుండడంతో సామాన్యులు బంగారం కొనేందుకు వెనకాడుతున్నారు. దీంతో క్రయవిక్రయాలు చాలా వరకు తగ్గాయని వ్యాపారులు పేర్కొంటున్నారు. ప్రత్యామ్నాయంగా ఇతర ఆభరణాల వైపు మగువలు మొగ్గుచూపు తున్నారని చెబుతున్నారు. పసిడి ధర తాజా దూకుడుకు అమెరికా షట్‌డౌన్ ఆజ్యం పోసింది. అమెరికన్ ఆర్థిక వ్యవస్థకు సంబంధించి డేటా ఏదీ అందుబాటులో లేకుండా పోయింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ తన మానిటరీ పాలసీ నిర్ణయాలకు కూడా ఈ డేటానే కీలకం. ఇంకా ఎన్నాళ్లీ అనిశ్చితి కొనసాగుతుందనే దానిపై స్పష్టత లేకపోవడంతో పుత్తడికి తాజాగా మరింత డిమాండ్ పెరుగుతోంది.

## కురుపాం ఘటన ప్రభుత్వం నిర్లక్ష్యమే

ముక్కు పచ్చలారని బిడ్డలను కోల్పోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. 128 మంది గిరిజన బిడ్డలు ఆస్పత్రుల పాలయ్యారంటే ఇది పూర్తిగా ప్రభుత్వ నిర్లక్ష్యమేనని విమర్శించారు. చనిపోయిన బిడ్డల కుటుంబాలకు రూ. 50 లక్షల చొప్పున పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. గిరిజన బిడ్డల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేయాలని కాంగ్రెస్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. ?గిరిజన బిడ్డలు ఏం తింటున్నారో చూసే పర్యవేక్షణ ఈ ప్రభుత్వానికి అసలే లేదని విమర్శించారు. సంక్షేమ బడుల్లో తాగేందుకు గుక్కెడు మంచినీళ్లు కూడా లభించడం లేదని చెప్పు కొచ్చారు. గిరిజన బిడ్డల కడుపునకు బుక్కెడు అన్నం పెట్టడం లేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వానికి గిరిజన బిడ్డల సంక్షేమం పట్టదా అని ప్రశ్నించారు వైఎస్ షర్మిల.అత్యవసర వార్డుల్లో చికిత్స పొందుతున్న బిడ్డలకు మెరుగైన వైద్యం అందేలా యంత్రాంగాన్ని అప్రమత్తం చేయాలని సూచించారు. ఈ ఘటన మరోచోట పునరావృతం కాకుండా ఉన్నత స్థాయి కమిటీ వేసి విచారణ జరుపాలని కోరారు. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని రోగాలపై నెట్టి తప్పుకుందామని చూస్తే ఊరుకునేది లేదని చెప్పుకొచ్చారు. గిరిజన బిడ్డలపై కూటమి ప్రభుత్వానికి అంత చిన్నచూపు ఎందుకని ప్రశ్నించారు. అవి వసతి గృహాలు కాదని.. సమస్యలకు లోగిళ్లని విమర్శించారు. ?గురుకులాల పేరు చెబితేనే బిడ్డలు వణుకుతున్నారంటే అక్కడ పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థమవుతోందని షర్మిల విమర్శించారు.

## కడప జిల్లాలో మరోమారు భారీ వర్షం

**కడప, (నినాదం):** మైదుకూరు నియోజకవర్గ వ్యాప్తంగా సోమవారం తెల్లవారుజాము నుండి పడినటువంటి అధిక వర్షానికి వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. పంటలు నీట మునగడంతో రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా ఉల్లి పంట సాగు చేసిన రైతులు ధరలు లేక ఒకవైపు అల్లాడుతున్నారు. ప్రస్తుతం తిరిగి వర్షానికి నీట మునగడంతో ఉల్లి గడ్డలు మాత్రం పనికిరావని దిగాలు చెందుతున్నారు. గత వారం రోజుల నుండి మినుము, వేరు శనగ, మొక్కజొన్న వంటి ఆరుతడి పంటలు సాగు చేసిన రైతుల పంటల పొలాల్లో నీరు అధికంగా వచ్చి చేరిందని విత్తనాలు దెబ్బతింటాయని ఆందోళన చెందుతున్నారు. సోమవారం తెల్లవారుజాము నుండి పడిన వర్షం వలన మైదుకూరు మండల పరిధిలోని తిప్పిరెడ్డిపల్లె, గంజికుంట, ఉత్సలవరం, వనిపెంట, చాపాడు మండల పరిధిలోని ద్వారకానగరం ,జడ్జీగారి కొట్టాలు గ్రామాల పరిధిలో గత వారం రోజులుగా సాగుచేసిన పంటలు నేలపాలయ్యాయి. సాగు ఖర్చులు పెరిగి వ్యవసాయం భారం అవుతుందని దానికి తోడు ప్రకృతి వైపరీత్యాల వలన విత్తనాలు, ఎరువులు దెబ్బతింటుండడంతో అధిక భారం అవుతుందని రైతులు పేర్కొంటున్నారు. ఈ ఏడాది ఉల్లి సాగు చేసిన రైతులు ధరలు లేక అల్లాడుతున్నారు. ప్రస్తుతం క్వింటా రూ. 500 కు నామమాత్రంగా కొనుగోలు చేపడుతున్నారు. ప్రస్తుతం వర్షం పడడంతో ఉల్లిగడ్డలను సేకరించేవారు కనిపించే పరిస్థితి లేదని రైతులు పేర్కొంటున్నారు. వర్షానికి దెబ్బతిన్న పంటలను గుర్తించి ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

## వైద్యశాస్త్రంలో విశేష కృషి

చెందినవారు కాగా సకగుచీ జపాన్‌కు చెందిన పరిశోధకుడు. వైద్య విభాగంతో మొదలైన నోబెల్ పురస్కారాల ప్రదానం ఈ నెల 13వ తేదీ వరకు కొనసాగనుంది. శరీరంలో శక్తిమంతమైన రోగనిరోధక వ్యవస్థకు నియంత్రణ తప్పనిసరి. లేకపోతే.. సొంత అవయవాలపై దాడి చేసే అవకాశం ఉంది. దీన్ని నిరోధించే 'పెరిఫెరల్ ఇమ్యూన్ టాలరెన్స్'కు సంబంధించిన ఆవిష్కరణలకుగానూ ఈ ముగ్గురికి నోబెల్ లభించింది. రోగనిరోధక కణాలు సొంత శరీరంపై దాడి చేయకుండా అడ్డుకునే 'రెగ్యులేటరీ టీ సెల్స్'ను వీరు గుర్తించారు. రోగనిరోధక వ్యవస్థ ఎలా పనిచేస్తుందో, అందరికీ ఆటోఇమ్యూన్ వ్యాధులు ఎందుకు రావో అర్థం చేసుకునేందుకు వారి ఆవిష్కరణలు దోహదపడతాయని నోబెల్ కమిటీ ఛైర్మన్ ఓలె కాంపే తెలిపారు.

## ముంబై పర్యటనలో మంత్రి లోకేశ్

**ముంబయి:** విశాఖ సిఐఐ సదస్సుకు పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించడంతో పాటు, పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో ఎపి ఐటి శాఖ మంత్రి లోకేశ్ ముంబైలో పర్యటించారు. ఈ క్రమంలో టాటా గ్రూపు ఛైర్మన్ చంద్రశేఖరన్‌తో నారా లోకేశ్ భేటీ అయ్యారు. విశాఖపట్నంలో త్వరలో నిర్వహించ నున్న టీసీఎస్ డెవలప్‌మెంట్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రావాలని టాటా గ్రూపు ప్రతినిధులను ఆహ్వానించారు. అలాగే, ఏపీలో జరుగుతోన్న అభివృద్ధిలో టాటా గ్రూపు భాగస్వామ్యం కావాలని, అన్ని రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈవీల ఛార్జింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని, రూఫ్‌టాప్ సోలార్ అభివృద్ధిలో కలిసి పనిచేయాలని, సెల్, మాడ్యూల్ తయారీ యూనిట్ ఏర్పాటును పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. విశాఖలో టాటా ఎలక్సీ సెంటర్ ఏర్పాటు చేయాలని, పలు రంగాల్లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లు ఏర్పాటు ఈ సందర్భంగా కోరారు. శ్రీసిటీలో ఈవీ భాగాలు తయారీ యూనిట్లు స్థాపించాలని కోరారు. భూమి, ప్లగ్ అండ్ ప్లే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని, ప్రత్యేక ప్రోత్సాహకాలను సైతం ఇస్తుందని భరోసా ఇచ్చారు. శ్రీసిటీలో ఇంజినీరింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని కూడా మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు. ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాల్లో ఉత్పత్తి యూనిట్లు ప్రారంభించాలని కోరిన ఆయన.. టాటా ఎలక్ట్రానిక్స్ ఆధ్వర్యంలో ఓఎస్ఏటీ ఏర్పాటు చేయాలని కూడా కోరారు. ముంబయిలో జరిగిన ఈ భేటీలో టాటా పవర్ రెన్యూవబుల్స్ సీఈవో సంజయ్ కుమార్ బంగా, ఇండియా హోటల్స్ ఎండీ పునీత్ ఛత్వాల్, టాటా ఎలక్సి సీఈవో మనోజ్ రాఘవన్, టాటా ఆటో కాంప్ సీఈవో మనోజ్ కోల్హాత్కర్, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ సీఈవో సుకరన్ సింగ్, టాటా ఎలక్ట్రానిక్స్ ఎండీ రణధీర్ ఠాకూర్, టాటా కెమికల్స్ ఎండీ ఆర్.ముకుందన్, టాటా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ సీఈవో వినాయక్ పాయ్, ఎస్‌టీ టెలిమీడియా గ్లోబల్ డేటా సెంటర్స్ సీఈవో బిమల్ ఖండేల్వాల్ పాల్గొన్నారు.

# సుప్రీం తీర్పుతో కాంగ్రెస్ తొలి విజయం

**● 42శాతం రిజర్వేషన్లను ఎవరూ ఆపలేరు ● బిజెపి, బిఆర్ఎస్‌లను ప్రజలు నమ్మడం లేదు ● జనగామ కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి**


**జనగామ, అక్టోబర్6:** బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టేయడాన్ని జనగామ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి స్వాగతించారు. ఇది స్థానిక ఎన్నికల్లో రేవంత్ సర్కార్ సాధించిన తొలి విజయమని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 9ను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో దాఖలు అయిన పిటీషన్లను సుప్రీంకోర్టు డిస్మిస్ చేసింది. సోమవారం విచారణలో భాగంగా పిటిషన్ ను కొట్టివేసింది న్యాయస్థానం. ఈ కేసు హైకోర్టులో విచారణ జరుగుతుందని.. అక్కడే తేల్చుకోవాలని స్పష్టం చేసింది సుప్రీంకోర్టు. ఈ క్రమంలో సుప్రీంకోర్టు నిర్ణయంపై స్పందించారు ఆయన స్పందించారు. కోటాపై సుప్రీంకోర్టు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని ప్రతాపరెడ్డి అన్నారు. 42శాతం బిసి కోటాపై ప్రభుత్వ కట్టుబడి ఉన్నదని అన్నారు. బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు తీసుకొచ్చి జీవో కూడా ఇచ్చిందని అన్నారు. బీసీ కోటాపై అన్ని ఆలోచించే ప్రభుత్వం సజావుగా నిర్ణయం తీసుకుందని అన్నారు. అయితే కొందరు కావాలనే కోర్టులకు వెళుతున్నారని అన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా ప్రజల భాగస్వామ్యంతోనే బీసీ కోటా సాధ్యమని సిఎం రేవంత్ ఎప్పుడో అన్నారని గుర్తు చేశారు. కోటాపై వ్యతిరేక పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టివేయడాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. బీసీలకు 42 శాతం కోటా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని స్పష్టం చేశారు. సుప్రీం కోర్ట్ తీర్పు శుభ పరిణామని.. 42 శాతం బిసి రిజర్వేషన్లు ఆపాలని సుప్రీంకోర్టు లో వేసిన కేసును కోర్టు కొట్టి వేయడాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు.కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బిసి లకు రిజర్వేషన్లు ఇచ్చే విశయంలో అన్ని రకాలుగా పోరాటాలు చేసి సాధిస్తుందని అన్నారు.ఇప్పటికే ప్రభుత్వం 3 చట్టాలు, ఒక ఆర్డినెన్స్ ఒక జీవో ఇచ్చి బిసి రిజర్వేషన్లు అమలు చేసేందుకు కృషి చేసిందని అన్నారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ లు బిసి రిజర్వేషన్లు అమలు కోసం నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. హైకోర్టులో కూడా ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వస్తుందని ఆశిస్తున్నామని..బిసిలకు రాజకీయంగా 42 శాతం రిజర్వేషన్లు అమలు అన్ని వర్గాలు ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ అతిపెద్ద విజయం సాధించబోతోందని అన్నారు. బిఆర్ఎస్, బిజెపిలను ప్రజలు నమ్మడం లేదన్నారు.



# మోగిన బీహార్ ఎన్నికల నగారా

**- రెండు విడుతల్లో ఎన్నికల నిర్వహణ - నవంబర్ 6, 11 తేదీల్లో ఎన్నికలు - నవంబర్ 14న కౌంటింగ్..అదేరోజు ఫలితాలు - 90 వేల పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు - ఈవీఎంలపై తొలిసారి అభ్యర్థుల కలర్ ఫొటోలు - ఓటు వేయనున్న 7.43 కోట్ల మంది ఓటర్లు - అందులో 3.92 కోట్ల పురుషులు, 3.50 కోట్ల మహిళా ఓటర్లు - షెడ్యూల్ విడుదల చేసిన కేంద్ర ఎన్నికల సంఘం**

**న్యూఢిల్లీ, అక్టోబర్ 6:** బిహార్ శాసనసభ ఎన్నికలకు నగారా మోగింది. రెండు విడతల్లో పోలింగ్ నిర్వహిస్తారు. నవంబర్ 6, నవంబర్ 11న పోలింగ్ జరగనుంది. నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్ట నున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం సోమవారం ఈ మేరకు షెడ్యూల్ ఖరారు చేసింది. పోలింగ్ తేదీలు, ఇతర వివరాలను కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్ సోమవారం మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. బిహార్ లో మొత్తం 243 శాసనసభ స్థానాలున్నాయి. ప్రస్తుత అసెంబ్లీ గడువు వచ్చే నెల చివరి వారంతో ముగియనుంది. బిహార్‌లో నిర్వహించిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్‌పై జ్ఞానేశ్ కుమార్ స్పందించారు ఎస్ఐఆర్ ముసాయిదాను ఆగస్టు ఒకటిన విడుదల చేశాం. దానిని అన్ని రాజకీయ పార్టీలకు అందజేశాం. అభ్యంతరాలు ఉంటే వ్యక్తం చేసే అవకాశం ఇచ్చాం. తుది జాబితాను సెప్టెంబర్ 30న ప్రకటించాం. ఇప్పటికీ అభ్యంతరాలు ఉంటే స్వీకరిస్తాం అని తెలిపారు. ఈ ఎన్నికలను ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పారదర్శకంగా నిర్వహిస్తామని జ్ఞానేశ్ చెప్పారు. 90 వేల పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తామన్నారు. 7.43 కోట్ల మంది ఓటు వేయనున్నారని, వారిలో 3.92 కోట్ల మంది పురుషులు, 3.50 కోట్ల మహిళా ఓటర్లు ఉన్నారని చెప్పారు. రద్దీ నిర్వహణ కోసం ఒక్కో బూత్‌లో 1200 మంది ఓటు వేసేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈవీఎంలపై తొలిసారి అభ్యర్థుల కలర్ ఫొటోలు వేసే పక్రియను ఈ ఎన్నికలతోనే ప్రారంభిస్తున్నామని తెలిపారు. రెండు దశల్లో మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరుగనుంది. నవంబర్ 22లోపు ఎన్నికల పక్రియ పూర్తి చేస్తామని సీఈసీ చెప్పింది. ఓటర్ల జాబితాపై అభ్యంతరాలను పరిగణలోకి తీసుకుని, ఆగస్టు 1న ఓటర్ల తుది జాబితా ప్రకటించామని సీఈసీ సభ్యులు తెలిపారు. బిహార్‌లో మొత్తం 7.42 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని, ఓటర్ల జాబితాలో సవరణలకు ఇంకా అవకాశం ఉందని కూడా సీఈసీ తెలిపింది. నామినేషన్లకు 10 రోజుల ముందు కూడా.. ఓటరు జాబితాలో మార్పులు చేసుకోవచ్చని సూచించింది. ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నామని,ఈసారి ఎన్నికల పక్రియ మరింత సులభతరం చేస్తున్నామని సీఈసీ వెల్లడించింది. బిహార్ ఎన్నికల కోసం 90,712 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి పోలింగ్ స్టేషన్‌లోనూ వెబ్‌క్యాస్టింగ్ ఉంటుందని సీఈసీ స్పష్టం చేసింది. బీహార్ మొదటి విడత ఎన్నికల గెజిట్ నోటిఫికేషన్ అక్టోబర్ 10న వస్తుంది. నామినేషన్ల దరఖాస్తుకు చివరి తేదీ అక్టోబర్ 17. నామినేషన్ ఉపసంహరణ గడువు అక్టోబర్ 20తో ముగుస్తుంది. నవంబర్ 6 తేదీన మొదటి విడత ఎన్నికలు జరుగుతాయి. ఇక, రెండో విడత ఎన్నికలకు గెజిట్ నోటిఫికేషన్ అక్టోబర్ 13న విడుదల చేస్తారు. నామినేషన్ల దరఖాస్తుకు అక్టోబర్ 20 చివరి తేదీ. నామినేషన్ల ఉపసంహరణకు అక్టోబర్ 23 వరకూ అవకాశం ఉంటుంది. తుది దశ ఎన్నికల పోలింగ్ నవంబర్ 11న జరుగుతుంది. నవంబర్14న కౌంటింగ్ చేపట్టి అదేరోజు ఎన్నికల ఫలితాలు విడుదల చేస్తారు. వృద్ధులు, దివ్యాంగ ఓటర్లకు ఇంటి దగ్గరే ఓటింగ్ అవకాశం కల్పిస్తున్నామని కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. ఎలాంటి ఫిర్యాదుకైనా 1950 నెంబర్‌కు ఫోన్ చేసే అవకాశం ఉంటుందని, సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని ఎన్నికల సంఘం హెచ్చరించింది. బిహార్ ఎన్నికల నుంచి కొత్తగా 17 సంస్కరణలు తీసుకొస్తున్నామని కూడా చెప్పింది. ఈ సంస్కరణలను భవిష్యత్‌లో దేశవ్యాప్తంగా అమలుచేస్తామంది. బిహార్‌లో మొత్తం 7.42 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని, వీరిలో 14 లక్షల మంది కొత్త ఓటర్లని సీఈసీ చెప్పింది. ఇక నుంచి ఇ÷ఎంలపై అభ్యర్థుల కలర్ ఫొటోలు ఉంటాయని ఎన్నికల సంథం తెలిపింది. ప్రస్తుతం బిహార్‌లో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలో ఉంది. 2020లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీకీ స్పష్టమైన ఆధిక్యం లభించలేదు. దీంతో జేడీయూ, భాజపా కలసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. నీతీశ్ కుమార్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. కానీ, రెండేళ్లకే నీతీశ్ ఎన్డీయేను వీడి.. ఆర్జేడీ, కాంగ్రెస్‌తో మహాగఠ్‌బంధన్‌లో చేరి మళ్లీ ముఖ్యమంత్రి అయ్యారు. అయితే, ఈ బంధమూ ఎంతోకాలం నిలవలేదు. 2024 జనవరిలో మహా కూటమిని వీడిన జేడీయూ మళ్లీ ఎన్డీయేతో కలసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. దీంతో మరోసారి నీతీశ్ సీఎంగా బాధ్యతలు చేపట్టారు.




# జూబ్లీహిల్ టిక్కెట్ బిసికే దక్కుతుంది: మంత్రి పొన్నం ప్రభాకర్ విశ్వాసం

**న్యూఢిల్లీ, అక్టోబర్ 6:** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో వందశాతం బీసీకే సీటు వస్తుందనే నమ్మకం తనకు ఉందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశాభావం వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ నాయకులు ఇప్పటికే పర్యటన చేస్తున్నట్లు పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ అభ్యర్థిని త్వరలో ప్రకటిస్తామని స్పష్టం చేశారు. తెలంగాణలో కంటోన్మెంట్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గణెళిష్ గెలిచారని గుర్తు చేశారు. జూబ్లీహిల్స్ ప్రజలు విజ్ఞతతో ఓటు వేస్తారన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తప్పకుండా గెలుస్తోందని పొన్నం ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ అభివృద్ధికి పదేళు _గా దూరమైందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు సానుభూతి పేరిట మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కుటుంబాన్ని రోడ్డు మీద పడేసి రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. షెడ్యూల్ కూడా రావడంతో అభ్యర్థిని ప్రకటించి ప్రచారంలోకి వెళతామన్నారు. ఇదిలావుంటే 42 శాతం రిజర్వేషన్లపై సుప్రీంలో సోమవారం విచారణ జరిగింది. తెలంగాణ తరఫున సింఘ్వీ , దవే వాదనలు వినిపించారు. ఈ క్రమంలో తెలంగాణ మంత్రులు భట్టి విక్రమార్క , పొన్నం ప్రభాకర్, వాకాటి శ్రీహరి ఆదివారం రాత్రి ఢిల్లీ చేరుకున్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. తెలంగాణలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతానికి మించి రిజర్వేషన్లు అమలు చేయబోతున్నారని సుప్రీంకోర్టులో వంగ గోపాల్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. ఈ మేరకు ఇవాళ విచారణ చేపట్టిన ధర్మాసనం పిటిషన్‌ను కొట్టివేసింది



## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై బిజెపి కసరత్తు
## నేడు అభ్యర్థిని ఖరారు చేసేందుకు నేతల భేటీ

**హైదరాబాద్, అక్టోబర్6:** భాజపా తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిటీ మంగళవారం సమావేశం కానుంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు అభ్యర్థిని ఈ సమావేశంలో ఖరారు చేయనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే నియోజవర్గం నుంచి సమాచారం సేకరించారు. ముగ్గురు పేర్లతో కూడిన జాబితాను అధిష్ఠానానికి పంపించనుంది. బుధవారం అభ్యర్థిని ప్రకటించే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రేసులో జూటూరు కీర్తిరెడ్డి, వీరపనేని పద్మ, లంకల దీపక్ రెడ్డి పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నుంచి లంకల దీపక్ రెడ్డి పోటీ చేసి మూడో స్థానానికే పరిమితమయ్యారు. ప్రస్తుతం భాజపా సెంట్రల్ జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్న ఆయనకు ఉప ఎన్నిక టికెట్ దక్కుతుందా? లేదా? అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఆయనకు టికెట్ ఇవ్వని పక్షంలో జూటూరు కీర్తి రెడ్డికి టికెట్ దక్కే అవకాశముందని సమాచారం. కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి సన్నిహితంగా ఉన్న లంకల దీపక్ రెడ్డి, జూటూరు కీర్తిరెడ్డిలో ఒకరు జూబ్లీహిల్స్ ఉపపోరులో నిలిచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు గత పార్లమెంట్ ఎన్నికల్లో ఓవైసీపై పోటీ చేసి ఓడిపోయిన మాధవి కూడా రేసులో ఉన్నట్లు వార్తలు వచ్చాయి. ఇకపోతే అభ్యర్థి ఎంపికతో పాటు, గెలిపించుకోవడం బిజెపికి ముఖ్యంగా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన రాంచంద్రరావుకు సవాల్‌గా మారనుంది. త్రీమెన్ కమిటీ తీసుకునే నిర్ణయం ఆధారంగా ఎంపిక జరుగనుంది.

## కంచరపాలెంలో దొంగల బీభత్సం
### బంగారం,నగదు దోచుకున్న దొంగలు

**విశాఖపట్నం, అక్టోబర్6 :** విశాఖపట్నంలో భారీ చోరీ జరిగింది. నగరంలోని రెడ్డి కంచరపాలెంలో దొంగలు బీభత్సం సృష్టించారు. జాతీయ రహదారి సమీపంలో ఉన్న ఇంట్లోకి దుండగులు చొరబడి 12 తులాల బంగారం, రూ.3లక్షల నగదు, కారుతో పరారయ్యారు. ఆదివారం అర్ధరాత్రి దాటాక ఒంటి గంట సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఇంట్లో ఉన్న వృద్ధురాలు, ఆమె మనవడి కాళ్లు, చేతులు కట్టేసి దోపిడీకి పాల్పడ్డారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. దొంగలు తీసుకెళ్లిన కారును మారికవలస వద్ద గుర్తించారు. దుండగల ఆచూకీ కోసం చోరీ జరిగిన ప్రాంతంలో సీసీ కెమెరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు.

## మొయినాబాద్ చెర్రీవోక్స్ ఫాంహౌస్ కేసు
### ట్రాప్‌హౌజ్ పార్టీపై పోలీసుల ముమ్మర దర్యాప్తు

**వికారాబాద్, అక్టోబర్6:** మొయినాబాద్ చెర్రీవోక్స్ ఫాంహౌస్ కేసులో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. ట్రాప్ హౌస్ పార్టీలో ఆర్గనైజర్లు, డీజే ప్లేయర్లు సహా 65 మంది పాల్గొన్నట్లు గుర్తించారు. ఇన్‌స్టాగ్రామ్ ద్వారా సమాచారంతో 59 మంది యువతి, యువకులు పార్టీకి వచ్చారు. 22 మంది మైనర్లు ఈ పార్టీలో పాల్గొన్నారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు ఆరుగురిపై కేసులు నమోదు చేశారు. ఇషాన్ అనే యువకుడు పార్టీ నిర్వహించినట్లుగా గుర్తించారు. ఇషాన్ ఇటీవలే కెనడా నుంచి హైదరాబాద్‌కు వచ్చాడు. ఇన్‌స్టాగ్రామ్‌లో ట్రాప్‌హౌస్ పేరిట పేజీ క్రియేట్ చేశాడు. అక్టోబర్ 4న చెర్రీవోక్స్ ఫాంహౌస్‌లో పార్టీ నిర్వహించాడు. ఒక్కరికైతే రూ.1,600, జంటగా వస్తే రూ.2,800గా ధర నిర్ణయించాడు. ఇన్‌స్టాలో ఇది చూసిన మైనర్లు పార్టీకి సిద్ధమయ్యారు. మత్తులో జోగుతున్న సమయంలో రాజేంద్రనగర్ ఎస్‌వోటీ పోలీసులు దాడులు నిర్వహించారు. పార్టీలో పాల్గొన్న వారికి నిర్వహించిన డ్రగ్ పరీక్షలో ఇద్దరు మైనర్లు గంజాయి తీసుకున్నట్టు నిర్ధరణ అయింది. ఆరుగురు నిర్వాహకులను, 6 విదేశీ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని మొయినాబాద్ ఠాణాలో అప్పగించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## పెట్రోల్ బంకు వద్ద కారులో మంటలు
### అప్రమత్తం అయి మంటలు ఆర్పిన సిబ్బంది

**హైదరాబాద్, అక్టోబర్6:** హైదరాబాద్ పంజాగుట్టలో పెద్ద ప్రమాదం తప్పింది. పెట్రోల్ బంకులో కారులు సడెన్ గా మంటలు చెలరేగటంతో ఒక్కసారిగా హైటెన్షన్ వాతావరణం నెలకొంది. వెంటనే అలర్ట్ అయిన సిబ్బంది మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. సోమవారం పెట్రోల్ కొట్టించడానికి వచ్చిన కార్ లో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. వెంటనే స్పందించిన పెట్రోల్ పంపు సిబ్బంది.. అగ్నిమాపక యంత్రాలతో మంటలను ఆర్పేశారు. దీంతో పెట్రోల్ బంకుకు ప్రమాదం తప్పటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటన సమయంలో కారులో ఇద్దరు వ్యక్తులు ఉన్నారు. పెట్రోల్ బంక్ లో ఉన్న కార్ లో మంటలు రావడంతో సిబ్బంది, వాహనదారులు భయాందోళనకు గురయ్యారు. మంటలను చూసి వాహనదారులు దూరంగా పరిగెత్తారు. మంటలను ఆర్పిన వెంటనే కార్ ను పెట్రోల్ బంక్ నుండి బయటికి తీసుకెళ్లారు. పంజాగుట్ట లోని ఎర్రమంజిల్ లో ఉన్న పెట్రోల్ బంకులో ఈ ప్రమాదం జరిగింది.

## హైదరాబాద్‌లో ఎండావాన పరిస్థితి
## పలు చోట్ల ఉదయం వర్షం



**హైదరాబాద్, అక్టోబర్6 :** హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో వింత పరిస్థితి నెలకొంది. ఒకే సారి ఎండ, వాన జనాల్ని ఆశ్చర్యపరిచాయి. ఓ ప్రాంతంలో ఎండ, మరో ప్రాంతంలో వర్షం కురిసింది. ఉదయం పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. సాధారణంగా వాన పడుతున్నపుడు ఎండ ఉండదు. ఒక వేళ ఎండ కొట్టినా కొన్ని నిమిషాల్లోనే మబ్బులు కమ్మేస్తాయి. కానీ, సోమవారం ముందెన్నడూ లేని విధంగా ఓ వైపు వాన పడుతుంటే మరో వైపు ఎండకాసింది. అది కూడా గంటకు పైగా ఈ వింత పరిస్థితి చోటు చేసుకుంది. దీంతో జనం ఆశ్చర్యపోయారు. ఆ దృశ్యాన్ని యువత తమ ఫోన్లలో ఫొటోలు, వీడియోలు తీసుకున్నారు. మరోమారు గ్రేటర్ హైదరాబాద్ వర్షంతో తడిసి ముద్దయింది. ఫిలింనగర్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, పంజాగుట్ట, మణికొండ, దిల్‌సుఖ్ నగర్, యూసఫ్ గూడ, అబిడ్స్, ఖైరతాబాద్, బోరబండ తదితర ప్రాంతాలలో వర్షం పడుతోంది. మరోవైపు.. యాదాద్రి భువనగిరి జిల్లాలో మూసీ ఉధృతంగా ప్రవహిస్తోంది. రుద్రవెల్లి వద్ద లో లెవెల్ బ్రిడ్జిపై నుంచి మూసీ వరద ప్రవహిస్తోంది. మూసీ వరద ప్రవాహంతో భూదాన్ పోచంపల్లి – బీబీనగర్ మధ్య రాకపోకలు బంద్ అయ్యాయి.

## నవంబర్ 11న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక
## 14న కౌంటింగ్..అదేరోజు ఫలితం ప్రకటన

**న్యూఢిల్లీ, అక్టోబర్ 6:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న జూబ్లీహిల్స్ ఉపఎన్నిక షెడ్యూల్ వచ్చింది. ఈ మేరకు జూబ్లీహిల్స్ ఎన్నికల షెడ్యూల్‌ను సోమవారం ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. నవంబర్ 11న పోలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపింది. అనంతరం నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేస్తున్నట్లు పేర్కొంది. బీహార్ ఎన్నికల షెడ్యూల్‌తో పాటు జూబ్లీహిల్స్ తదితర రాష్ట్రాల్లో పలు అసెంబ్లీ ఉప ఎన్నికలను నిర్వహించనున్నారు. ఈనెల 13న జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నోటిఫికేషన్ విడుదల కానుంది. నామినేషన్లకు ఈనెల 21 వరకు గడువు విధించనున్నట్లు సమాచారం. అలాగే స్వీకరించిన నామినేషన్లను 22వ తేదీన పరిశీలన చేయనున్నారు. ఈ నేపథ్యంలో నగరంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. బీహార్‌తో పాటే నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. జూబ్లీహిల్స్ పరిధిలో మొత్తం 3,92,669 మంది ఓటర్లు ఉన్నారు. మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో ఇక్కడ ఉప ఎన్నిక నిర్వహిస్తున్నారు. నోటిఫికేషన్ విడుదల: అక్టోబర్ 13, నామినేషన్లకు తుది గడువు: అక్టోబర్ 21, నామినేషన్ల పరిశీలన: అక్టోబర్ 22, నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు: అక్టోబర్ 24 పోలింగ్ తేదీ: నవంబర్ 11, ఓట్ల లెక్కింపు : నవంబర్ 14న ఉంటుంది.

# సంపాదకీయం

## రాష్ట్రాలను మింగేస్తున్న ఉచిత పథకాలు !

ఉచిత పథకాలు, నగదు బదిలీలు రాష్ట్రాలను దివాళా తీయిస్తున్నా..తమ చేతికి ఎముక లేదన్నట్లుగా పాలకులు వ్యవహరిస్తున్నారు. తాజాగా ఏపిలో ఆటోడ్రైవర్లకుచేయూత కింద ఒక్కొక్కరికి 15వేలు జమ చేస్తున్నారు. డ్రైవర్లకు 15వేల పథకం ప్రారంభంలో ఓ మహిళా డ్రైవర్ తమ ఇంట్లో ఎన్ని ఉచిత పథకాలు అందుతున్నాయో తెలిపారు. ఒక ఇంట్లో ఉన్న వారందరకీ ఇలా నగదు అందితే రాష్ట్రం దివాళా తీయకుండా ఉంటుందా? దీనన్ని ఎలా సమర్థించుకుంటారు. జనసేనాని, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ కూడా ఈ పథకాలను సమీక్షించాలని కోరుకోవడం లేదా? ఇప్పటికే ఉభయ తెలుగు రాష్ట్రాలు దివాళా దిశగా పయనిస్తున్నాయి. ఒకవైపు ఉచిత పథకాలు, మరోవైపు రాజకీయ నాయకుల ఖర్చులతో రాష్ట్రాలు కుదేలవుతున్నా..ఎవరు కూడా పట్టించు కోవడం లేదు. ఉమ్మడి ఎపి విడిపోయాక కెసిఆర్, జగన్‌ల కారణంగా ఇప్పుడు దాదాపు రెండు రాష్ట్రాలు సుమారు 15 లక్షల కోట్ల అప్పుల్లో మకూరుకుపోయాయి. వీటికి వడ్డీలకు డబ్బులు కట్టలేకపోతున్నారు. నెలనెలా వేలకోట్లు వడ్డీలకే చెల్లిస్తున్నారు. డ్రైవర్లుకు 15వేలు, మహిళలందికీ ఉచిత బస్సులు, దరఖాస్తు చేసుకున్న ప్రజలందరికీ రేషన్ కార్డులు, కిలో రూపాయికి సన్న బియ్యం పథకాలు, ఆరోగ్యశ్రీలు, ఉచిత విద్యుత్, రైతుభరోసాలు, ఇలా చెప్పుకుంటూ పోతే అనేకం ఉన్నాయి. ఇక ఎంపిలు, ఎమ్మెల్యేలకు లక్షల్లో జీతాలు, రెండు పెన్షన్లు, రకరకాల ఖర్చులు, హెలికాప్టర్లు, ప్రత్యేక విమానాల్లో నేతల పర్యటనలు.. ఇవన్నీకలసి తడిసి మోపెడు అవుతున్నాయి. దారిద్య్ర రేఖకు ఎగువన ఉన్నవారు కూడా తెల్ల రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నా చర్యలు లేవు. ఇందిరమ్మ ఇళ్లు ఎన్ని నిర్మించాలనే విషయంలో కూడా శాస్త్రీయత పాటించడం లేదు. ఇందిరమ్మ ఇళ్లకోసం నిజమైన అర్హులు అన్నది పక్కకు పోయి నేతలు ఎంపిక చేసిన వారి పేర్లు ముందుకు వచ్చాయి. రాష్ట్రమంతటా దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలంటే రాష్ట్ర బడ్జెట్ కూడా సరిపోదు. అలాగని కొందరికి మాత్రమే ఇళ్లు కేటాయిస్తే మిగిలిన వారిలో అసంతృప్తి నెలకొంటుంది. అన్ని పథకాలనూ ఒకేసారి ప్రారంభించాలనుకుంటే ఫలితాలు ఇలాగే ఉంటాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆచరణ సాధ్యం కాని నిర్ణయాలు తీసుకుంటున్నారు. చంద్రబాబు కూడా తొలినాళ్లలో ఉచిత పథకాలకు దూరంగా ఉండేవారు. కానీ అధికార యావతో ఆయన కూడా ఉచిత పథకాలనే ఆశ్రయిస్తున్నారు. అధికార మత్తులో పడ్డవారికి రాష్ట్ర బాగోగులు పట్టడం లేదు. అవినీతి విషయంలో కూడా ప్రభుత్వాలపై విమర్శలు మొదలయ్యాయి. కొంతమంది మంత్రులు అపరిమిత అధికారాలను అనుభవిస్తుండగా, ప్రభుత్వంలో తమకు ప్రాధాన్యం లేకుండా పోతోందని శాసనసభ్యులు వాపోతున్నారు. ఇరు తెలుగు రాష్ట్రాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. తెలంగాణలో ఇంకా నిరుద్యోగులకు ఉద్యోగాల జాతర అన్నది ఇచ్చిన హామీ మేరకు కార్య రూపం దాల్చడం లేదు. మొత్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా బాలారిష్టాలను అధిగమించలేదన్నది సుస్పష్టం. ఈ క్రమంలో ప్రజల్లో ప్రభుత్వం పట్ల అసంతృప్తి మెల్లగా వ్యాపిస్తోంది. కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో ఏంజరిగిందో చెప్పడానికి పెద్దగా ఏమీ లేదు. సమగ్రప్రణాళిక చేయకుండా కొన్ని కార్యక్రమాలను హడావిడిగా అమలు చేయడం వల్ల కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై విమర్శలు వస్తున్నాయి. పథకాలను విశ్లేషించడం లేదు. కేవలం కిలో రూపాయికే సన్నబియ్యం గురించి గొప్పలు చెబుతున్నారు. వడ్డీలు తగ్గించుకునే ప్రయత్నాలు అటు చంద్రబాబు, ఇటు రేవంత్ రెడ్డిలు చేయడం లేదు. ఉచిత పథకాలను గొప్పగా చెబుతున్నారు. పెన్షన్ల పంపిణీకి నెలనెలా చంద్రబాబు హెలికాప్టర్లు వేసుకని ఊరేగుతున్నారు. తెలంగాణలో దాదాపు రూ.25వేల కోట్ల మేర రుణమాఫీ చేసినా ఆశించిన రాజకీయ ప్రయోజనం నెరవేర లేదు. వరదలు వస్తే సకాలంలో ఆదుకోవడం లేదు. రోడ్లు గుంతలు పడిపోతే బాగు చేయడం లేదు. ఇటీవలి వరదల్లో రైతులు తీవ్రంగా నష్టపోయారు. కేంద్రంపై ఆధారపడడం తప్ప రాష్ట్రప్రభుత్వం పెద్దగా చేసిందేమీ లేదు. అందుకే రైతులు కూడా సంతృప్తిగా లేరు. రేషన్ కార్డుల పంపిణీ వ్యవహారంలో, ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు స్వీకరణలో కూడా సరైన కసరత్తు జరగలేదు. ఎపిలో పేదలకు ఇళ్ల విషయం లోనూ ఇదే జరుగుతోంది. అక్కడంతా అమరావతి, పోలవరం చుట్టూ చంద్రబాబు ప్రదక్షిణ చేస్తున్నారు. చీప్ లిక్కర్ కేసులో ఇప్పుడు సొంతపార్టీ నేతలే దొరకడంతో తెలుగుదేశం ఇరకాటంలో పడింది. గతంలో ఎపిలో జగన్, తెలంగాణలో కెసిఆర్ అధికారంలో ఉన్నప్పుడు వారు అపరిమిత అధికార దర్పాన్ని ప్రదర్శించారు. అవినీతిని ప్రోత్సహించారు. అప్పులు చేసి రాష్ట్రాలను ఆర్థికంగా దివాళా తీయించారు. డబ్బులను పందేరం చేసి ఓట్లను కొనాలని చూశారు. అయినా ప్రజలు గెలిపించలేదు. ఇప్పుడు చంద్రబాబు, రేవంత్ అదే పనిచేస్తున్నారు. ఇలాంటి పథకాలను సమీక్షించాలి. ఆర్థికంగా దెబ్బతీస్తున్న పథకాలను అదుపులోకి తేవాలి. ఉచిత పథకాలను రద్దుచేయాలి. లేదా క్రమబద్ధీకరించాలి. ముఖ్యమంత్రులు ఇప్పటికైనా పరిస్థితులను మదింపు చేసుకొని తగు దిదిద్దుబాటు చర్యలు చేపట్టని పక్షంలో పరిస్థితి చేయి దాటిపోయినా ఆశ్చర్యపోవాల్సింది ఉండదు. తెలంగాణలో అధికారంలోకి రావాలని భారతీయ జనతా పార్టీ కలలు కంటోంది. కానీ ఉచిత పథకాలు, ఆర్థిక దుబారాపై మాట్లాడడం లేదు. గతంలో సుప్రీం కోర్టు పలు సందర్భాల్లో ఉచిత పథకాలపై అనేక హెచ్చరికలు చేసింది. ఇది అనుసరించి సమీక్షించుకునే సమయంగా చూడాలి. లేకుంటే తెలుగు రాష్ట్రాలు మరింత దివాళా తీసి జీతాలు కాదుకదా దేనికీ డబ్బులు లేకుండా వడ్డలు కట్టుకుంటూ కూర్చునే దుస్థితి రాగలదు.

## కురుపాం ఘటన ప్రభుత్వం నిర్లక్ష్యమే

### కూటమి ప్రభుత్వమే ఇందుకు బాధ్యత వహించాలి

### ఒక్కో కుటుంబాలకు 50 లక్షల పరిహారం చెల్లించాలి

### పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్

**విజయవాడ, అక్టోబర్6:** కురుపాం గిరిజన గురుకులంలో కలుషిత నీరు తాగి ఇద్దరు విద్యార్థినులు మరణించిన ఘటనపై ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. ఈ మేరకు షర్మిల ఓ ప్రకటన విడుదల చేశారు. పాలనా వైఫల్యంతో ముక్కు పచ్చలారని బిడ్డలను కోల్పోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. 128 మంది గిరిజన బిడ్డలు ఆస్పత్రుల పాలయ్యారంటే ఇది పూర్తిగా ప్రభుత్వ నిర్లక్ష్యమేనని విమర్శించారు. చనిపోయిన బిడ్డల కుటుంబాలకు రూ.50 లక్షల చొప్పున పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. గిరిజన బిడ్డల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేయాలని కాంగ్రెస్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. ?గిరిజన బిడ్డలు ఏం తింటున్నారో చూసే పర్యవేక్షణ ఈ ప్రభుత్వానికి అసలే లేదని విమర్శించారు. సంక్షేమ బడుల్లో తాగేందుకు గుక్కెడు మంచినీళ్లు కూడా లభించడం లేదని చెప్పు కొచ్చారు. గిరిజన బిడ్డల కడుపునకు బుక్కెడు అన్నం పెట్టడం లేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వానికి గిరిజన బిడ్డల సంక్షేమం పట్టదా అని ప్రశ్నించారు వైఎస్ షర్మిల.అత్యవసర వార్డుల్లో చికిత్స పొందుతున్న బిడ్డలకు మెరుగైన వైద్యం అందేలా యంత్రాంగాన్ని అప్రమత్తం చేయాలని సూచించారు. ఈ ఘటన మరోచోట పునరావృతం కాకుండా ఉన్నత స్థాయి కమిటీ వేసి విచారణ జరుపాలని కోరారు. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని రోగాలపై నెట్టి తప్పుకుందామని చూస్తే ఊరుకునేది లేదని చెప్పుకొచ్చారు. గిరిజన బిడ్డలపై కూటమి ప్రభుత్వానికి అంత చిన్నచూపు ఎందుకని ప్రశ్నించారు. అవి వసతి గృహాలు కాదని.. సమస్యలకు లోగిళ్లని విమర్శించారు. ?గురుకులాల పేరు చెబితేనే బిడ్డలు వణుకుతున్నారంటే అక్కడ పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థమవుతోందని షర్మిల విమర్శించారు.

# వరుసగా రెండోరోజూ ట్రాఫిక్ జామ్

◆ హైదరాబాద్-విజయవాడ రహదారిపై ఇక్కట్లు ◆ ఎల్‌బి నగర్ మెట్రో వద్ద కిలోమీటర్ వరకు ప్రయాణికుల క్యూ



**హైదరాబాద్, అక్టోబర్6:** దసరా సెలవులకు వెళ్లిన వారు తిరిగి రావడంతో వరుసగా రెండోరోజూ విజయవాడ – హైదరాబాద్ జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్‌జామ్ ఏర్పడింది. నల్గొండ జిల్లా చిట్యాల నుంచి పెద్దకాపర్తి వరకు సుమారు 4 కిలోమీటర్ల మేర రాకపోకలు స్తంభించిపోయాయి. దీంతో వాహనాలు నెమ్మదిగా కదిలాయి. పెద్దకాపర్తి, చిట్యాల వద్ద వంతెన నిర్మాణ పనుల వల్ల ఈ సమస్య ఏర్పడింది. దసరా సెలవుల తర్వాత ప్రయాణికులు నగర బాట పట్టడంతో వాహనాల రద్దీ నెలకొంది. మరోవైపు పంతంగి టోల్ ప్లాజాతో పాటు చౌటుప్పల్, దండు మల్కాపురం వద్ద వాహనాలు నెమ్మదిగా కదిలాయి. పోలీసులు వాహనాల రద్దీని క్రమబద్ధీకరించే ప్రయత్నం చేసారు. హైదరాబాద్‌లోని ఎల్బీనగర్ చింతలకుంట నుంచి కొత్తపేట వరకు భారీగా ట్రాఫిక్‌జామ్ ఏర్పడింది. చింతలకుంట పైవంతెనపై ట్రావెల్స్ బస్సులు నిలిచిపోయాయి. ట్రాఫిక్‌జామ్ కారణంగా కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగులు ఇబ్బందులు పడ్డారు. దసరా పండుగ సెలవులు ముగియడంతో ప్రజలు హైదరాబాద్ తిరిగి చేరుకుంటున్నారు. దీంతో ఎల్బీనగర్ పరిసర ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ఎంతకూ వాహనాలు కదలక పోవడంతో జనం మెట్రో రైలును ఆశ్రయించారు. దీంతో ఎల్బీనగర్ మెట్రో స్టేషన్ వద్ద ప్రయాణికులు కిక్కిరిసిపోయారు. ఈ నేపథ్యంలో మెట్రో సిబ్బంది ప్రయాణికులను క్యూ పద్ధతిలో పంపిస్తున్నారు. జిల్లాల నుంచి వచ్చిన వారితోపాటు ఆఫీసులు, వివిధ పనుల నిమిత్తం వెళ్లేవారు పెద్ద సంఖ్యలో ఉండటంతో కిలోమీటర్ మేర క్యూలైన్‌లో నిల్చున్నారు. దీంతో ప్రయాణికులు తీవ్ర అసహనం వ్యక్తం చేసారు. క్యూలైన్ నుంచి ప్లాట్‌ఫారం వద్దకు చేరేందుకు సుమారు రెండు గంటల సమయం పడుతున్నది. మరోవైపు చౌటుప్పల్ హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. నల్లగొండ జిల్లా చిట్యాల నుంచి పెద్దకాపర్తి వరకు వాహనాలు నిలిచిపోయాయి. దసరా సెలవుల తర్వాత ప్రయాణికులు నగరబాట పట్టడంతో వాహనాల రద్దీ నెలకొంది. మరోవైపు పంతంగి టోల్ ఎ÷-లాజాతో పాటు చౌటుప్పల్, దండు మల్కాపురం వద్ద వాహనాలు నెమ్మదిగా కదిలాయి. పోలీసులు వాహనాల రద్దీని క్రమబద్ధీకరించే ప్రయత్నం చేస్తున్నారు.

## కడప జిల్లాలో మరోమారు భారీ వర్షం

### మైదుకూరు ప్రాంతంలో నీట మునిగిన పంటలు

### పంట నీట మునగడంతో ఉల్లి రైతుల ఆందోళన



**కడప, అక్టోబర్6:** మైదుకూరు నియోజకవర్గ వ్యాప్తంగా సోమవారం తెల్లవారుజాము నుండి పడినటువంటి అధిక వర్షానికి వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. పంటలు నీట మునగడంతో రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా ఉల్లి పంట సాగు చేసిన రైతులు ధరలు లేక ఒకవైపు అల్లాడుతున్నారు. ప్రస్తుతం తిరిగి వర్షానికి నీట మునగడంతో ఉల్లి గడ్డలు మాత్రం పనికిరావని దిగాలు చెందుతున్నారు. గత వారం రోజుల నుండి మినుము, వేరు శనగ, మొక్కజొన్న వంటి ఆరుతడి పంటలు సాగు చేసిన రైతుల పంటల పొలాల్లో నీరు అధికంగా వచ్చి చేరిందని విత్తనాలు దెబ్బతింటాయని ఆందోళన చెందుతున్నారు. సోమవారం తెల్లవారుజాము నుండి పడిన వర్షం వలన మైదుకూరు మండల పరిధిలోని తిప్పిరెడ్డిప్లలె, గంజికుంట, ఉత్సలవరం, వనిపెంట, చాపాడు మండల పరిధిలోని ద్వారకానగరం ,జడ్జీగారి కొట్టాలు గ్రామాల పరిధిలో గత వారం రోజులుగా సాగుచేసిన పంటలు నేలపాలయ్యాయి. సాగు ఖర్చులు పెరిగి వ్యవసాయం భారం అవుతుందని దానికి తోడు ప్రకృతి వైపరీత్యాల వలన విత్తనాలు, ఎరువులు దెబ్బతింటుండడంతో అధిక భారం అవుతుందని రైతులు పేర్కొంటున్నారు. ఈ ఏడాది ఉల్లి సాగు చేసిన రైతులు ధరలు లేక అల్లాడుతున్నారు. ప్రస్తుతం క్వింటా రూ.500 కు నామమాత్రంగా కొనుగోలు చేపడుతున్నారు. ప్రస్తుతం వర్షం పడడంతో ఉల్లిగడ్డలను సేకరించేవారు కనిపించే పరిస్థితి లేదని రైతులు పేర్కొంటున్నారు. వర్షానికి దెబ్బతిన్న పంటలను గుర్తించి ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

## అమెరికాలో రోడ్డు ప్రమాదం


### హైదరాబాద్ పాతబస్తీ విద్యార్థి దుర్మరణం



**హైదరాబాద్, అక్టోబర్6:** అమెరికాలో హైదరాబాద్‌కు చెందిన మరో వ్యక్తి మృతిచెందారు. మూడు రోజుల క్రితం డల్లాస్‌లో దుండగుడి కాల్పుల్లో మీర్‌పేట వాసి పోలే చంద్రశేఖర్ మరణించిన విషయం తెలిసిందే. తాజాగా చికాగోలో జరిగిన రోడ్డు ప్రమాదంలో చంచల్‌గూడకు చెందిన షెరాజ్ మెహతాబ్ మొహమ్మద్ (25) చనిపోయారు. ఆదివారం ఇల్లినాయిస్ ఈవెన్‌స్టన్ వద్ద జరిగిన ప్రమాదంలో అక్కడికక్కడే మరణించినట్లు తెలుస్తున్నది. విషయం తెలసుకున్న అతని కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. ఉన్నత అవకాశాల కోసం తమ కుమారుడు అమెరికాకు వెళ్లి చనిపోయాడంటూ షెరాజ్ తండ్రి అల్తాఫ్ మొహమ్మద్ కన్నీటిపర్యంతమయ్యారు. మృతదేహాన్ని ఇక్కడికి రప్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని వెల్లడించారు. చంద్రశేఖర్ చనిపోయాడన్న వార్త తెలిసి 48 గంటలు గడువకముందే అమెరికాలో మరో హైదరాబాదీ మృతిచెందడం గమనార్హం. కోటి ఆశలతో ఉన్నత చదువులు చదివేందుకు అమెరికా వెళ్లిన హైదరాబాద్ విద్యార్థి విగతజీవిగా మారాడు. తమ కుటుంబంలో వెలుగు నింపుతాడనుకున్న కుమారుడి మృతితో ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. హైదరాబాద్‌లో బీడీఎస్ చదివి ఎండీఎస్ చదివేందుకు అమెరికా వెళ్లిన మీర్‌పేట వాసి పోలే చంద్రశేఖర్(27) డాలస్‌లో దుండగుడి కాల్పుల్లో మరణించాడు. ఫుల్‌టైమ్ జాబ్ కోసం వెతుక్కుంటూనే డాలస్‌లోని గ్యాస్ ఫిలింగ్ స్టేషన్‌లో పార్ట్‌టైమ్ జాబ్ చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో గురువారం రాత్రి విధుల్లో ఉన్న సమయంలో ఓ గుర్తుతెలియని వ్యక్తి(నల్లజాతీయుడు) అకస్మాత్తుగా వచ్చి, కాల్పులు జరిపినట్టు తెలిసిందని చంద్రశేఖర్ తల్లిదండ్రులు చెప్తున్నారు. దీంతో తమ కుమారుడు అక్కడికక్కడే మృతి చెందాడని యూఎస్ అధికారులు సమాచారం ఇచ్చారని తెలిపారు. ఘటనపై అమెరికాలోని తెలుగు అసోసియేషన్ ప్రతినిధులు అక్కడి పోలీసులకు ఫిర్యాదు చేసి, దర్యాప్తు వేగవంతం చేయాలని కోరినట్టు చెప్పారు. పెద్ద చదువులు చదువుకొని గొప్పగా తిరిగి వస్తారనుకున్న తమ కుమారులు విగతజీవులుగా మారడంతో ఇరు కుటుంబాలు కన్నీరుమున్నీరయ్యాయి.

## విజయనగర రాజుల ఆధ్యాత్మిక వైభవం...

### పైడితల్లి సిరిమానోత్సవం: నేడు విజయనగరంలో పైడితల్లి ఉత్సవాలు



విజయనగరం సిరిమానోత్సవం అతిపెద్ద వేడుక. సిరిమానోత్సవం రాష్ట్ర పండుగ. విజయనగర రాజుల ఆధ్యాత్మిక వైభవం... పైడితల్లి ఉత్సవాలకు తలమానికం. రెండున్నర శతాబ్దాలకు పైబడి నిరంతరాయంగా సిరిమానోత్సవం జరుగుతోంది. ఏటికేడాది పైడితల్లిని దర్శంచువచ్చే భక్తుల సంఖ్య పెరుగుతోంది. ఉత్తరాంధ్రుల కల్పవల్లి, విజయనగరం ప్రజల ఇలవేలుపు శ్రీ పైడితల్లి అమ్మవారి ఉత్సవాలకు తలమానికం సిరిమానోత్సవం. ప్రధానంగా ఈ ఏడు అక్టోబర్ 7న మంగళ వారం సిరిమానోత్సవం జరుపుకుంటారు. 268 ఏళ్ల క్రితం విజయనగరం సంస్థానానికి నాటి రాజు పెద విజయరామరాజు చెల్లెల్నే పైడిమాంబగా చెబుతారు. తాను దేవతగా అవతరించానని, తన ప్రతిమ పెద్ద చెరువులో వెలసి ఉందని, ఆ విగ్రహాన్ని బయటకు తీసి ప్రతిష్టించి పూజలు చేయాలని చెప్పి అదృశ్యమయినట్టు, ఆ విగ్రహాన్ని బయటకు తీసి ఆ పెద్ద చెరువు ఒడ్డునే వనం గుడిగా ఆలయం నిర్మించి ప్రతిష్టించి పూజలు చేసినట్లు చరిత్ర చెపుతోంది. ప్రస్తుతం ఉన్న మూడు లాంతర్ల సెంటర్ దగ్గర మరో ఆలయం కట్టారు. దీనినే చదురుగుడి అంటారు. ఇలా పైడిమాంబ నిత్య పూజలు అందుకునే పైడితల్లిగా అవతరించారు. రెండు ఆలయాలైన వనం గుడి, చదురు గుడిలో ధ్వజ స్థంభాలుండవు. పైడితల్లి అమ్మవారు ధ్వజ స్థంభాన్నే సిరిమాను రూపంలో ప్రజల దగ్గరికి తీసుకుని వెళ్తారు. పైడి తల్లి పూజరిని అవహించి ప్రజలకు, రాజ కుటుంబీకులకు ఆశీర్వాదం అందిస్తారు. పైడితల్లి ఉత్తరాంధ్రుల కల్పవల్లిగా పూసపాటి రాజుల ఇలవేల్పుగా భాసిల్లుతోంది. పైడితల్లి అమ్మవారి దేవాలయం విజయనగరం మూడు లాంతర్లు కూడలి వద్ద 1757లో నిర్మించారు. 1758లో ప్రారంభమైన అమ్మవారి ఉత్సవాలు నేటివరకూ సుమారు శతాబ్దాలుగా నిరాటంకంగా కొనసాగుతున్నాయి. క్రీ.శ. 1757 ధాత నామ సంవత్సరం విజయదశమి వెళ్ళిన మంగళవారం నాడు విజయనగరం పెద్ద చెరువులోంచి అమ్మవారి విగ్రహాన్ని పతివాడ అప్పలస్వామి నాయుడు అనే వ్యక్తి పైకి తీశారు. ఆయనే అమ్మవారికి తొలి పూజారి అయ్యాడు. అప్పటినుండి ఇప్పటివరకు ఆ కుటుంబానికి చెందినవారే వంశపారం పర్యంగా పూజారులుగా ఉంటున్నారు. ప్రస్తుత పూజారి ఏడో తరంవాడు. ఈ పూజారే సిరిమానోత్సవంలో సిరిమాను అధిరోహించి భక్తుల్ని ఆశీర్వదిస్తారు. అమ్మవారుగా కొలవబడుతున్న పైడితల్లి విజయనగరం పూసపాటి రాజవంశీయులు పెద విజయరామరాజు చెల్లెలు. పసి ప్రాయం నుండి అధ్యాత్మిక భావాలతో దేవీ ఉపాసన చేసేది. అన్న పొరుగు రాజ్యమైన బొబ్బిలిపై యుద్ధ సన్నాహాలు చేయడం ఆమెను కలతపెట్టింది. బుస్సీ కుట్రకు లొంగిపోయిన విజయరామరాజు చెల్లెలి యుద్ధ నివారణ ప్రయత్నాల్ని లెక్క చేయలేదు. 1757 వరకు బొబ్బిలి, విజయనగరం రాజుల మధ్య స్నేహం కొనసాగింది. ఆ సమయంలో బొబ్బిలి రాజుగా రాజా గోపాలకృష్ణ రంగారావు, విజయనగరం రాజుగా పూసపాటి పెద విజయరామరాజు ఉండేవారు. ఈ రెండు రాజ్యాల సరిహద్దు వాగుల్లోని నీటి వాడకం విషయంలో వివాదం తలెత్తింది. అది యుద్ధానికి దారి తీసింది. అదే బొబ్బిలి యుద్ధం. ఆ యుద్ధంలో వెలమ వీరులు తమ పౌరుష ప్రతాపాల్ని పణంగా పెట్టి విజయమో వీర స్వర్గమో అన్నట్లు పోరాడారు. విజయం విజయ రామరాజునే వరించింది. పెద విజయరామరాజు చెల్లెలు పైడిమాంబ మరణమే సిరిమానోత్సవానికి నాంది పలికినట్లుగా చెపుతారు. పైడిమాంబ చిన్నతనం నుంచి అమ్మవారి భక్తురాలు. యుద్ధం ఇరు వంశాలకు మంచిది కాదని అపాలని ఆమె చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. తన అన్న పెద విజయ రామరాజును హతమార్చేందుకు జరుగుతున్న కుట్రను తెలియ చేసేందుకు బయలుదేరిన పైడిమాంబకు తాంద్ర పాపారాయుని చేతిలో పెద విజయరామరాజు మరణించారనే వార్త తెలుస్తుంది. యుద్ధం ఆపేందుకు తాను చేసిన ప్రయత్నాలు వృధా కావడం, ఆ యుద్ధంలోనే తన సోదరుడు మరణించడం ఆమె తట్టుకోలేక పోతుంది. తన మరణంతో నైనా యుద్ధానికి ముగింపు పలికి సామరస్యంగా ఉండాలని కోరుకుంటూ%ౌ%తాను విగ్రహంగా మారి%ౌ%దేవిలో ఐక్యమై పోతున్నానని చెప్పి ఆమె పెద్ద చెరువులో దూకి మరణిస్తుంది. ఇదే సిరిమానోత్సవం జరగడానికి కారణమైన తొలి సంఘటనగా భావిస్తారు. అప్పటినుండి ఆమెను అమ్మవారిగా కొలుస్తూ ప్రతి ఏటా ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాన్ని తిలకిస్తే కోరిన కోర్కెలు ఈడేరు తాయని భక్తుల నమ్మకం. అందువల్లనే దూర ప్రాంతాల భక్తులు సైతం ఆ రోజున పట్టణానికి చేరుకుంటారు. సిరిమానోత్సవం రోజున ఆలయ పూజారిలోకి అమ్మవారు ప్రవేశించి ఊరేగుతారని భక్తుల నమ్మకం. సిరిమాను ఉత్సవంలో అమ్మవారిని దర్శించిన వారికి కోరిన కోర్కెలు తప్పక నెరవేరుతాయని భక్తుల విశ్వాసం. సిరిమానోత్సవం ప్రధానంగా రైతుల పండుగ. రైతులు పాడిపంటలు బాగా ఉండాలని కోరుకుంటూ భూమి పూజ చేస్తుంటారు. ఉత్సవం ముగిసిన తర్వాత సిరిమానును చిన్నచిన్న ముక్కలుగా చేస్తారు. దానిని రైతులు తీసుకుని వాటిని ఇంట్లో ఉంచుకుని పూజలు చేస్తారు. కొందరు తమ పొలంలో పూజించే చోట ఉంచుతారు. అలాగే విత్తనాలతో పాటు పొలంలో వీటిని విసురుతారు. అలా చేస్తే మంచి పంటలు పండుతాయని నమ్మకం. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి ఉత్సవాన్ని చూసేందుకు, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలతో పాటు చత్తీస్ ఘడ్, ఒడిషా, పశ్చిమ బెంగాల్ నుంచి కూడా భక్తులు తరలి వస్తారు. ప్రధానంగా, మంగళ, బుధవారం నాడు ప్రధాన ఘట్టాలైన తొలేళ్లు, సిరిమాను ఉత్సవాలు జరగనున్నాయి. లక్షల మంది భక్తులు వచ్చే ఈ ఉత్సవాల కోసం అధికారులు సర్వం సిద్ధం చేశారు. పైడితల్లి అమ్మవారి జాతర ప్రశాంతంగా నిర్వహించడమే లక్ష్యంగా పోలీసు శాఖ సమాయత్తమైంది. సిరిమానోత్సవ నిర్వహణకు వేలాది పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు నిర్వహించ నున్నారు. విజయనగరంలో కొలువైన ఉన్న శ్రీపైడితల్లి అమ్మవారి జాతర మహోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. సెప్టెంబరు 12 , చదురు, వనంగుడి వద్ద పందిరిరాటతో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అక్టోబరు 22 వరకు మండల దీక్షలు ఉంటాయి. అక్టోబర్ 6 తోలేళ్ల ఉత్సవం, అక్టోబర్ 7 మంగళవారం అమ్మవారి సిరిమానోత్సవం జరుగుతుంది. అక్టోబరు 14 మంగళవారం తెప్పోత్సవం, ఉయ్యాల కంబోత్సవం నిర్వహిస్తారు. చివరి రోజు వనంగుడిలో చండీహోమం, పూర్ణాహుతితో దీక్షలు ముగుస్తాయి. 6న అమ్మవారి తొలేళ్ల ఉత్సవం జరగగా, మంగళవారం (7న) నాడు ప్రధాన ఘట్టమైన సిరిమాను సంబరం జరగనుంది. సిరిమాను ఉత్సవం కోసం అవసరమైన చింతచెట్టును గుర్తించారు. ఈ చెట్టుకు శాస్త్రోక్తంగా పూజలు చేసి, విజయనగరం తీసుకొచ్చారు. ఇప్పటికే గుర్తించిన చెట్టును విజయనగరం హుకుం పేటలో సంప్రదాయబద్ధ రీతిలో సిరిమానుగా మలిచారు. అమ్మవారి ఉత్సవాలలో ప్రధాన ఘట్టాలైన తొలెళ్లోత్సవం, సిరిమాను ఉత్సవం తర్వాత తెప్పోత్సవం జరగనుంది. చివరిగా అమ్మవారి ఉయ్యాల కంబాల ఉత్సవంలో ఈ ఏడాది అమ్మవారి ఉత్సవాలు ముగియనున్నాయి. పూసపాటి రాజుల ఆడపడచు అయిన పైడితల్లి అమ్మవారి జాతరను ప్రతీ ఏడాది అంగరంగవైభవంగా నిర్వహిస్తుంటారు. ఆలయానికి వంశపారంపర్య ధర్మకర్తలైన పూసపాటి రాజవంశీయులు అమ్మవారికి సంప్రదాయబద్ధంగా పట్టువస్త్రాలు సమర్పిస్తారు. **రామ కిష్టయ్య సంగన భట్ల...9440595494**

## న్యూ ఇండియా పార్టీకి షోకాజ్ నోటీస్ జారీ

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** న్యూఇండియా పార్టీకి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి షోకాజ్ నోటీసు జారీ చేసినట్టు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు.భారత రాజ్యాంగం ప్రకారం 324, ప్రజా ప్రతినిధి చట్టం 1951, సెక్షన్ 29-ఎ ప్రకారం రిజిస్టర్డ్ పార్టీ విధిగా నియామక ఆడిట్ అకౌంట్స్ సమర్పించాలని, అయితే న్యూఇండియా పార్టీ 2021-22, 2022-23, 2023-24 సంవత్సరాల ఆడిట్ అకౌంట్స్ వివరాలను సమర్పించకపోవడం వల్ల షోకాజ్ నోటీసు జారీ చేయడం జరిగిందన్నారు.ప్రతి పార్టీ వార్షిక ఆడిట్ అకౌంట్స్ రిపోర్ట్, ఎన్నికల ఖర్చులకు సంబంధించిన వివరాలను ప్రతియేటా సమర్పించడం తప్పనిసరి అని, సమర్పించకపోయిన పార్టీకి కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా షోకాజ్ నోటీసును ఇచ్చామని, పార్టీ అధికారి లేదా ప్రతినిధి నిర్దిష్ట సమయం లోపు సమాధానం ఇవ్వాలని పేర్కొన్నారు. తమ సమాధానం ఆధారంగా తదుపరి చర్యలు ఉంటాయని, స్పందించకపోతే గుర్తింపు రద్దు చేసే అవకాశముందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇప్పటి వరకు వివరణ ఇవ్వకుండా వున్న ప్రకటనలను దృష్టిలో పెట్టుకుని న్యూఇండియా పార్టీకి ఈ షోకాజ్ నోటీసు జారీ చేయబడిందన్నారు.పార్టీ గుర్తింపునకు సంబంధించిన వివరణకు తదుపరి దశల్లో తగిన చర్యలు తీసుకోబడతాయని కలెక్టర్ ప్రకటనలో తెలిపారు.

## టాస్క్ కేంద్రం వద్ద జాబ్ మేళా నిర్వహణ

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జిల్లాలోని నిరుద్యోగ యువకులకు టెలి పెర్ఫార్మెన్స్ ప్రైవేట్ కంపెనీ లిమిటెడ్ లో ఉద్యోగాలు కల్పించుటకు అక్టోబర్ 8న బుధవారం రోజున ఎంపీడీవో ఆవరణలోని టాస్క్ కేంద్రం వద్ద జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.టెలి పెర్ఫార్మెన్స్ ప్రైవేట్ కంపెనీ లిమిటెడ్ లో కస్టమర్ సర్వీస్ అసోసియేట్ కాంటెంట్ మోడరెటర్ ,అనలిస్ట్ పోస్ట్ లు ఖాళీలు ఉన్నాయని, ఈ పోస్టులకు ఏదైనా డిగ్రీ, బీటెక్ లేదా పిజీ ఉత్తీర్ణత సాధించి ఉండాలని, స్త్రీ పురుషులు దరఖాస్తు తీసుకువచ్చని, అభ్యర్థుల వయస్సు 18 నుండి 35 సంవత్సరాల లోపు ఉండాలని తెలిపారు. ఆసక్తి ఉన్న వారు అక్టోబర్ 8న సంబంధిత సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో పాటు రేస్ యుమ్ తీసుకొని పాత ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో గల టాస్క్ సెంటర్ నందు నిర్వహించే జాబ్ మేళాలో హాజరు కావాలని మరిన్ని వివరాలకు 9059506807 నందు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రకటనలో తెలిపారు.

## ప్రపంచ జూనియర్ బ్యాడ్మింటన్ పోటీల లైన్ జడ్జిగా నాగ నరేంద్ర



**రామగిరి,అక్టోబర్ 06(ది క్రైమ్ న్యూస్):-** అసోం రాష్ట్రం గౌహతిలో ఈ నెల 6వ తేదీ నుండి 19వ తేదీ వరకు జరగనున్న ప్రపంచ జూనియర్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ క్రీడా పోటీలకు తెలంగాణ రాష్ట్రం పెద్దపెల్లి జిల్లా మంథని పట్టణానికి చెందిన అచ్చి నాగ నరేంద్ర న్యాయనిర్ణేతగా (లైన్ జడ్జ్ గా) ఎంపికయ్యారు.ఈ మేరకు బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (న్యూ ఢిల్లీ) నుంచి అధికారిక ఉత్తర్వులు అందినట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో అంపైర్ గా సేవలందించిన ఆయనకు ఇది ప్రపంచ స్థాయి పోటీల్లో తొలి నియామకం కావడం విశేషం. ప్రపంచ స్థాయి టోర్నమెంట్‌లో భారతదేశాన్ని ప్రాతినిధ్యం వహించే అవకాశం రావడం ఎంతో గర్వకారణమని నాగ నరేంద్ర తెలిపారు. తాను ఈ గుర్తింపును మరింత బాధ్యతగా తీసుకుని, క్రీడా రంగంలో ఉన్నతస్థాయికి చేరుకోవడమే లక్ష్యమని చెప్పారు.

## మంత్రి ఆశీస్సులతో సర్పంచ్‌గా బరిలో ఉంటా


**- మాజీ విఆర్వో ప్రస్తుత కాంగ్రెస్ నాయకులు నడిపెల్లి రాజేశ్వరరావు**



**రామగిరి,అక్టోబర్ 06(ది క్రైమ్ న్యూస్):-** మంత్రి శ్రీధర్ బాబు ఆశీస్సులతో సర్పంచ్ గా బరిలో ఉంటా అని మాజీ విఆర్వో ప్రస్తుత కాంగ్రెస్ నాయకులు నడిపెల్లి రాజేశ్వరరావు అన్నారు. రామగిరి మండలం ముస్త్యాల గ్రామానికి చెందిన నడిపెల్లి రాజేశ్వరరావు అందరికీ సుపరిచితుడే. గత రెండు రోజుల క్రితం హైదరాబాదులో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుదెల శ్రీధర్ బాబును కలిసి తాను ఈ ఎన్నికల్లో సర్పంచ్ గా బరిలో ఉంటానని తెలిపారు. దీంతో మంత్రి శ్రీధర్ బాబు సైతం సానుకూలంగా స్పందించినట్లు రాజేశ్వరరావు తెలిపారు. కాగా ఇప్పటికే గ్రామంలో రాజేశ్వరరావు ప్రజలతో మమేకమై తిరుగుతూ ప్రచారం నిర్వహించుకోవడం జరుగుతుంది. అలాగైనా గెలిచి ప్రజలకు సేవలు చేయాలని ఉద్దేశంతోనే సర్పంచ్ బరిలో ఉంటున్నానని రాజేశ్వరరావు పేర్కొన్నారు.

## ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఉప వైద్యాధికారి

**మానకొండూర్, అక్టోబర్ 6(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఉప వైద్యాధికారి వైద్యులు రాజగోపాల్ సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. రిజిస్టర్లను, ఫార్మసీ, లేబర్ గది, ల్యాబ్‌ను పరిశీలించి ఆరోగ్య కేంద్రంలో నిర్వహించే ప్రసవాలపై తగు సూచనలు చేశారు.మండల వైద్యాధికారి వైద్యులుమహ్మద్ సల్మాన్ ఖాన్, సిహెచ్ఓ.బదావత్ రాజు నాయక్, సూపర్వైజర్లు జుబీర్, సరోజ, స్నేహలత, ల్యాబ్ టెక్నీషియన్ మునీందర్ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# మనిషికి మాటే తరగని ఆభరణం

◆ మాట 'దక్కించు'కోవడమే మహనీయత ◆ మాట ఇస్తే మడమ తిప్పని నాయకుడు మంత్రి శ్రీధర్ బాబు ◆ దళిత సంఘం నిర్మాణానికి కోటి నిధులు మంజూరు పట్ల హర్షం ◆ మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన నాయకులు



**రామగిరి, అక్టోబర్ 06(ది క్రైమ్ న్యూస్):-** మాట ఇస్తే అభివృద్ధికి కట్టుబడి ఉంటూ, మడమ తిప్పని నాయకుడు మంత్రి శ్రీధర్ బాబు అని దళిత సంఘం నాయకులు కొనియాడారు. సోమవారం అంబేద్కర్ భవనం కోసం ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు కోటి రూపాయలు మంజూరు చేయించడంతో మంథని పట్టణం ప్రధాన చౌరస్తాలో దళిత సంఘం నాయకులు ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మంథని ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యం, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మంథని రాకేష్, మాజీ ఎంపిటీసీ సభ్యులు సింగారపు కిష్టయ్య, సీనియర్ నాయకులు నూకల బానయ్య లు మాట్లాడుతూ....మంథనిలో అంబేద్కర్ భవనం నిర్మించుకొని విద్యార్థులకు ఉపయోగపడేటట్టు లైబ్రరీ నిర్మించుకొని, అలాగే కమ్యూనిటీ ఫంక్షన్ హాల్, అన్ని రకాలుగా దళిత సంఘాలకు ఉపయోగపడేటట్టుగా చేసుకుంటామని ఈ సందర్భంగా తెలియజేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, దివంగనేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ శ్రీపాదరావు వాళ్ళ యొక్క ఆలోచన విధానాన్ని, వాళ్ల యొక్క ఆశయాలను రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబులు ముందుకు తీసుకెళ్తారని అని అన్నారు. కొందరు ఏం అభివృద్ధి చేయకుండానే వాళ్ల ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని, అభివృద్ధి అంటేనే "దుద్దిల్ల కుటుంబం దుదిల్ల కుటుంబం అంటేనే అభివృద్ధి" అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్, మంథని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాదుల శ్రీకాంత్, పట్టణ అధ్యక్షుడు పెంటరి రాజేందర్, పెద్దపెల్లి జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జ్ ఆరెల్లి కిరణ్ గౌడ్, మాజీ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్, రొడ్డ రాజేశ్వర్ రావు, అక్కపాక సంపత్, ఆర్ల నారాయణ, నాగెల్లి జానీ, తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీ పథకాల బాకీ తీర్చమనాలే...

◆ బాకీ తీర్చాకే ఓట్లు అడగమనండి ◆ మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్





**రామగిరి, అక్టోబర్ 06(ది క్రైమ్ న్యూస్):-** అధికారం కోసం ఆరు గ్యారెంటీలు, 420హమీల పేరుతో మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజలకు 22నెలల బాకీ పడిందని, గ్యారెంటీ పథకాల బాకీ తీర్చాలని కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు సోమవారం రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బాకీకార్డును గడపగడపకు అందిస్తూ అవగాహన కల్పించారు. వంద రోజుల్లో ఇచ్చిన హమీలన్నీ నెరవేర్చుతా మంటూ 22 నెలలైనా ఒక్క హమీ నెరవేర్చకుండా మోసం చేశారన్నారు. వృద్దులకు వికలాంగులకు పింఛన్‌లు, మహిళలకు రూ.2500లతో పాటు తులం బంగారం ఇలా అనేకం బాకీ పడ్డారని గుర్తు చేశారు. ఆనాడు ఎన్నికల సమయంలో ఇంటింటికి గ్యారెంటీ కార్డులు ఇస్తూ ఇవి ఉంటేనే పథకాలు వర్తిస్తామని నాయకులు ప్రచారం చేశారని, మళ్లీ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను బాకీపై ప్రశ్నించాలని అన్నారు. గ్యారెంటీ కార్డులో ఉన్న పథకాలను అమలు చేయడంతో పాటు 22నెలల బాకీని తీర్చిన తర్వాతనే ఓట్ల కోసం రావాలని నిలదీయాలని ఆయన సూచించారు. కాంగ్రెస్ మాయమాటలు వింటే మరోసారి మోసం పోయి గోసపడుతామని ఆయన ఈ సందర్భంగా ప్రజలకు వివరించారు.

# సుందరం ఫౌండేషన్ ద్వారా పలువురికి సహకారం



**రామగిరి, అక్టోబర్ 06 (ది క్రైమ్ న్యూస్):-** కమాన్ పూర్ మండలంలో పలువురికి సుందరం ఫౌండేషన్ ద్వారా నగదు తో పాటు బియ్యాన్ని మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి ఆధ్వర్యంలో అందజేశారు. కమాన్ పూర్ మండలం పేరపల్లి గ్రామంలోని పేద కుటుంబానికి చెందిన దూలం సంపత్ గౌడ్, గీతా కార్మికుడు ఇటీవల ఈత చెట్టు పై నుంచి పడిపోవడం వల్ల కుడికాలు విరిగిన విషయం తెల్సుకున్న సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి ఆదేశాల మేరకు హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న సంపత్ ను పరామర్శించి మూడు వేల రూపాయల ఆర్థిక సహాయం ఫౌండేషన్ సభ్యులు అందజేశారు. ఇటీవలే నాగారం గ్రామానికి చెందిన అగ్గిమల్ల శ్రీనివాస్ దశదిన ఖర్మ ఈరోజు జరుగనున్న కారణంగా వాళ్ళ కుటుంబ సభ్యులకు ఇరువై ఐదు కిలోలబియ్యం సుందరం ఫౌండేషన్ సహకారంతో అందజేశారు. గతంలో అంత్యక్రియల నిమిత్తం రెండు వేల రూపాయలు ఫౌండేషన్ సభ్యులు అందజేయడం జరిగింది. బాపూజీ నగర్లో నివసిస్తున్న కోటగిరి లక్ష్మయ్య ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించడంతో బాధిత కుటుంబానికి 25 కిలోల బియ్యం మరియు నిత్యవసర సరుకులు సుందరం ఫౌండేషన్ సహకారంతో ఈరోజు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుందరం ఫౌండేషన్ ప్రెసిడెంట్ బోనాల మల్లయ్య, వైస్ ప్రెసిడెంట్ కన్నూరి నగేష్, సెక్రటరీ చిప్పకుర్తి అరవింద్ సభ్యులు చెన్నోజు చంద్రశేఖర్, దండె తిరుపతి, కుక్క ప్రసాద్, పొన్నం శ్రీరాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సహకారం అందించిన సుందరం ఫౌండేషన్ ఫౌండర్, మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామికి అలాగే సాయం అందిస్తున్న ఫౌండేషన్ సభ్యులకు బాధితుల కుటుంబ సభ్యులు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేసారు.

## ధర్మపురిలో ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచన కర్త చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాలు





**ధర్మపురి, అక్టోబర్ 6, (ది క్రైమ్ న్యూస్):** ధర్మపురిలో ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచన కర్త చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాలు ఉంటాయని ఆలయ ఇఓ శ్రీనివాస్ తెలిపారు. జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి దేవాలయం నందు ఈనెల 11 మరియు 12 తేదీలలో రెండు రోజుల పాటు సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచన కర్త శ్రీ చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాల కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంను నిర్వహించుటకై స్థానికంగా బ్రాహ్మణ సంఘం ప్రక్కనగల శ్రీ మఠం బ్రహ్మోత్సవాలలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణం జరిపించిన స్థలంలో సుమారు 20వేల మంది వీక్షించే విధంగా మంత్రి అడ్లూరి ఆదేశాల మేరకు దేవస్థానం ఈవో శ్రీనివాస్, మునిసిపల్ కమిషనర్ శ్రీనివాస్, దేవస్థానం చైర్మన్ జక్కు రవీందర్, ధర్మకర్తల మండలి, ఆలయ సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ మరియు మునిసిపల్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ గంగాధర్ లతో కలిసి శ్రీ మఠం స్థలమంతా చదును చేయించుట గూర్చి పరిశీలన చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ ప్రవచనములు వీక్షించేందుకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# హాస్పిటల్ కార్మికుల పెండింగ్ వేతనాలు ఇతర సమస్యలు పరిష్కరించాలి

## ◆ హాస్పటల్ కార్మికులతో చర్చలు సఫలం



**రామగిరి, అక్టోబర్ 06(ది క్రైమ్ న్యూస్):-** మంథని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి పిఏ ఆకుల చంద్రశేఖర్, పెద్దపల్లి డిసిహెచ్ఎస్ డాక్టర్ శ్రీధర్, మంథని ప్రభుత్వ హాస్పటల్ సూపర్డెంట్ డాక్టర్ రాజశేఖర్, కాంట్రాక్టర్ అఖిల్ లతో సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గణేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్ లు హాస్పిటల్ కార్మికుల సమక్షంలో చర్చలు జరిపారు. హాస్పిటల్ కార్మికుల పెండింగ్ వేతనాలు ఇతర సమస్యలు పరిష్కరించాలని అక్టోబర్ ఒక్కటీ తారీఖున మంత్రి కార్యాలయంలో సిఐటియు ఆధ్వర్యంలో హాస్పటల్ కార్మికులు నిరసన తెలియజేశారు. అదేరోజు వెంటనే మంత్రి స్పందించి సాయంత్రంలోగా నాలుగు నెలల జీతాలను కార్మికులకు అకౌంట్లో జమ చేయడం జరిగింది ఇంకా కార్మికుల యొక్క సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేయడంతో ఈరోజు ఈ చర్చలు జరపడం జరిగింది. రెండు నెలల బకాయి వేతనాలు ప్రభుత్వం నుండి రాగానే అకౌంట్లో జమ చేస్తామని నెల నెల వేతనాలు అందిస్తామని ప్రతి కార్మికుడికి పిఎఫ్ సక్రమంగా అమలు చేస్తామని ఈఎస్ఐ సౌకర్యాలు కార్మికుల సెలవులు ఇతర సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ చర్చలలో హాస్పటల్ కార్మికులు శ్రావణ్, భరత్, అనిల్, శ్రీకాంత్, పూర్ణిమ, రమదేవి ,లక్ష్మి, రజిత, కార్మికుల పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చూపించాలి

## ◆ మాజీ వైస్ ఎంపీపీ సుధాటి రవీందర్ రావు



**ముత్తారం. అక్టోబర్.06. (ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండల కేంద్రంలోని మాజీ వైస్ ఎంపీపీ సుదాటి రవీందర్ రావు నివాసంలో సోమవారం బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మాజీ వైస్ ఎంపీపీ మాట్లాడుతూ ప్రస్తుతం జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయడంకా మోగించి పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని, ప్రభుత్వం ప్రతిపక్ష నాయకులపై అబద్ధపు ప్రచారాలు చేస్తూ పబ్బం గడుపుతున్నారని ప్రభుత్వం ఏర్పడి సుమారుగా రెండు సంవత్సరాలు గడుస్తున్న అభివృద్ధి మాత్రం శూన్యమని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో ముత్తారం గ్రామంలో సర్పంచ్, ఎంపీటీసీ, వార్డ్ మెంబర్లు, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ పార్టీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆరు గ్యారంటీలు,420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి తెలంగాణ ప్రజానీకాన్ని మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని"కాంగ్రెస్ బాకీ కార్డు"తో ప్రతి ఇంటింటికి ప్రచారం చేసి ప్రజలకు గుర్తు చేసి రాబోయే స్థానిక ఎన్నికల సత్తా చాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీసీ సెల్ అధ్యక్షులు చల్ల సమ్మయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు రావుల సతీష్, గ్రామ శాఖ అధ్యక్షుడు అలువోజు రవీందర్, మాజీ ఉప సర్పంచ్ సతీష్, మాజీ వార్డు సభ్యులు కుమార్, మల్లేష్, రవి, రాజేశం, మాజీ ఎంపీటీసీ మల్యాల రాజయ్య, రవి, రాజయ్య, వినోద్ కుమార్, బాలమల్లు, లచ్చులు, చందు, రవి, శ్రీనివాస్, ప్రభాకర్, తిరుపతి, కుమార్, అంజి, పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో గులాబీ సత్తా చాటాలి

**- ఆరు గ్యారంటీలు అమలుపై స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులను నిలదీయాలి - మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు - గడపగడపకు"కాంగ్రెస్ బాకీ కార్డు"అందజేస్తున్న బిఆర్ఎస్ నాయకులు - ప్రజలు కేసీఆర్ కావాలనే కోరుకుంటున్నారు - కమాన్ పూర్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు**





**రామగిరి, అక్టోబర్ 06(ది క్రైమ్ న్యూస్):-** కమాన్ పూర్ మండలం గొల్లపల్లి, పెరపల్లి, రొంపికుంట, నాగారం గ్రామాల్లో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు సోమవారం కాంగ్రెస్ బాకీ కార్డులు కమాన్ పూర్ మండల బిఆర్ఎస్ పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో గడపగడపకు పంపిణీ చేసారు.అనంతరం బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు వస్తే అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీ ఇచ్చి గద్దెనెక్కిన తరువాత అమలు చెయ్యలేదో కాంగ్రెస్ నాయకులను నిలదీయ్యాలని అన్నారు. ఎన్నికలకు ముందు ఆరు గ్యారంటీలు, 420 హామీలని ఇచ్చి అధికారంలోకి వచ్చి తెలంగాణ ప్రజానీకాన్ని మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని "కాంగ్రెస్ బాకీ కార్డు"తో ఇంటింటికీ ప్రచారం చేసి ప్రజలకు గుర్తు చేసి రాబోయే స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతామని అన్నారు. ప్రజలు కేసీఆర్ రావాలని కోరుకుం టున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

## ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుపై ఏసీపీ విచారణ



**ముత్తారం.అక్టోబర్.06.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలం దర్యాపూర్ గ్రామానికి చెందిన పలువురిపై ఇటీవల ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు అయ్యింది.కాగా సంబంధిత కేసుపై సోమవారం రామగుండం ఏసీపీ మడత రమేష్ విచారణ చేపట్టారు.ఈ విషయంపై ఏసీపీ దర్యాపూర్ గ్రామానికి వెళ్లి కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో అందరూ కలసి మెలసి ఉండాలని, ఎవరైనా కూలం పేరుతో దూషించినట్లయితే వారి పైన చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు.ఈ విచారణలో వారి వెంట ముత్తారం ఎస్సై రవి కుమార్,పోలీస్ సిబ్బంది, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రణవ్‌ను కలిసిన గౌడ సంఘం నాయకులు..



**ఇల్లంతకుంట అక్టోబర్ 6 (ది క్రైమ్ న్యూస్):** ఇల్లందకుంట గ్రామ గౌడ సంఘ నాయకులు ప్రణవ్ నివాసంలో ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిశారు.గ్రామంలోని ఎల్లమ్మతల్లి దేవాలయ అభివృద్ధికి ఎస్డిఎఫ్ నిధుల ద్వారా 10లక్షల రూపాయలను మంజూరు చేపించారు.ఈ విషయమై పార్టీ ఇంచార్జికి వివరించి కృత్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇల్లందుకుంట గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడి నియామకం

**- పెద్దపల్లి జిల్లా అధ్యక్షునిగా కందుల సదాశివ**

**- రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్ వెల్లడి**




**(ది క్రైమ్ న్యూస్) బ్యూరో:** పెద్దపల్లి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా ఓదెల మండలం కనగర్తి గ్రామానికి చెందిన కందుల సదాశివను నియమించినట్టు రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ వెల్లడించారు. సోమవారం హైదరాబాదు హిమాయత్ నగర్‌లో గల రాష్ట్ర కార్యలయంలో ఈ మేరకు నియామక పత్రాన్ని రాష్ట్ర అధ్యక్షుని చేతులమీదుగా సదాశివ అందుకున్నారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన కందుల సదాశివ ది క్రైమ్ న్యూస్‌తో మాట్లాడుతూ.... బీసీల హక్కుల కోసం విద్య ఉద్యోగ రాజకీయ రంగాల్లో న్యాయంగా దక్కాల్సిన వాటా కోసం అలుపెరుగని పోరాటం చేస్తానని చెప్పారు. బీసీ వర్గాలను చైతన్యవంతం చేయడానికి శాయ శక్తుల పోరాడుతానని.. లక్ష్యం చేరేంతవరకు ఎన్ని ఆటంకాలు ఎదురైనా వెనకడుగు వేసేది లేదని తెలియజేశారు. రానున్న స్థానిక ఎన్నికల్లో బీసీలు సత్తా చాటే విధంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో జిల్లా వ్యాప్తంగా బీసీ వాదాన్ని బలోపేతం చేస్తానని... తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీహరి గౌడ్, రాష్ట్ర జనరల్ సెక్రటరీ చర్లపల్లి సురేష్ గౌడ్, బిక్షపతి మరియు తదితర రాష్ట్ర కార్యవర్గనాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గామాత శోభాయాత్ర





**రామగిరి, అక్టోబర్ 06(ది క్రైమ్ న్యూస్):-** కమాన్ పూర్ మండల కేంద్రంలోని సుభాష్ నగర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత శోభయాత్ర ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. గత తొమ్మిది రోజులుగా నవ రాత్రి ఉత్సవాల నిర్వహించి శోభయాత్ర పెద్ద ఎత్తున నిర్వహించారు. కోలాటాలు మరియు వివిధ నృత్యాలు నడుమ నిమజ్జనాన్ని నిర్వహించారు. పెద్ద ఎత్తున బాగా భజంత్రీలు డిజె సౌండ్ ల మధ్య వేలాది మంది భక్తుల రాకతో కమాన్ పూర్ సందడి నెలకొంది. వివిధ రంగురంగుల విద్యుత్ దీపాలతో పాటు ఐమాక్షైట్లను ఏర్పాటు చేయడం జరిగింది. దుర్గామాత శోభాయానం కన్నుల పండుగ జరిగింది. దుర్గామాత వద్ద ముందుగా పూజలు నిర్వహించి అనంతరం ప్రత్యేక వాహనాన్ని ఏర్పాటు చేసి వాహనంలో కమాన్ పూర్ మండల కేంద్రంలోని వాడవాడలో ఊరేగింపు నిర్వహించారు. హద్దులు ఎదురుగా వచ్చే అమ్మవారికి టెంకాయ సమర్పించారు. అర్ధరాత్రి వరకు కొనసాగింది. ఊరేగింపు అనంతరం మంథని గోదావరి నదికి తీసుకువెళ్లి అమ్మవారిని నిమజ్జనం చేశారు. అలాగే సుభాష్ యూత్ ఆధ్వర్యంలో పలువురు ప్రముఖులను సన్మానించారు. దుమ్మురేపిన ఉప్పల్ బాలు.... కమాన్ పూర్ మండల కేంద్రంలోని దుర్గ మాత నిమజ్జహానికి ప్రముఖ యూట్యూబర్ ఉప్పల్ బాలు తో పాటు ఆయుష్ హాజరయ్యారు. వారు బోనంకొండ నెత్తిపై పెట్టుకొని డ్యాన్స్ నిర్వహించారు. మహిళలు ఉప్పల్ బాలు తోపాటు ఆయుష్ తో కలిసి వృత్యాలు నిర్వహించారు. వీరిద్దరి నృత్యాలు దుమ్ము రేపాయి. కాగా యువత ఉప్పల్ బాలుతో సెల్ఫీ దిగేందుకు పోటీపడ్డారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



**ధర్మపురి, అక్టోబర్ 6, (ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం నక్కల పేట గ్రామానికి చెందిన బగ్గి లక్ష్మి అనే మహిళ రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు ఎస్సై ఉదయ్ కుమార్ తెలిపారు. సోమవారం సాయంత్రం సమయంలో నక్కల పేట గ్రామంలో రోడ్డు మీద నడుచుకుంటూ వెళుతుండగా బుగ్గారం గ్రామానికి చెందిన భారత రాజశేఖర్ అనే వ్యక్తి ధర్మపురి నుండి దోనుర్ వైపు తన యొక్క కారును అతివేగంగా అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి వెనుక నుండి ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో లక్ష్మీ తల చేతులు కాళ్లకు తీవ్ర గాయాలు కాగా హుటాహుటిన జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు. సాయంత్రం వేల చికిత్స పొందుతూ లక్ష్మీ మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతురాలి కోడలైన బగ్గి లక్ష్మి ఫిర్యాదు మేరకు ధర్మపురి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఉదయ్ కుమార్ తెలిపారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బియ్యం అందజేత

**- లైన్స్ క్లబ్ చైర్మన్ సాన రామకృష్ణారెడ్డి**




**రామగిరి,అక్టోబర్ 06(ది క్రైమ్ న్యూస్):** కమాన్ పూర్ లైన్స్ క్లబ్ చైర్మన్ సాన రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా బియ్యం సోమవారం అందజేశారు. ఇటీవలే నాగారం గ్రామానికి చెందిన అగ్గిమల్ల శ్రీనివాస్ మృతి చెందగా దశదిన రోజు అనగా సోమవారం ఇరువై ఐదు కిలోల బియ్యంతో పాటు వెయ్యి రూపాయల నగదును వారి కుటుంబ సభ్యులకు రామకృష్ణారెడ్డి అందజేశారు. పీఎం అందజేసిన సాన రామకృష్ణారెడ్డికి శ్రీనివాస్ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుక్క చంద్రమౌళి, అగ్గిమల్లసది, చొప్పదండి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష



**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరికిన పదకొండు మందినీ సెకండ్ అడిషనల్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా ఇరువై వేల రూపాయల జరిమానా ఆటో డ్రైవర్ గా పని చేస్తున్న వ్యక్తి రెండోసారి పట్టుబడగా రెండు రోజుల జైలు శిక్ష విధించారు కరీంనగర్ జైలుకు తరలించడం జరిగింది.

## పూసల సంఘానికి రూ.20 లక్షలు

**- మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన పూసల సంఘం నాయకులు**



**రామగిరి, అక్టోబర్ 06(ది క్రైమ్ న్యూస్):-** మంథని పూసల సంఘం భవనానికి సుమారు ఇరువై లక్షలు నిధులు కేటాయించినందుకు తెలంగాణ ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు మంథని పూసల సంఘం నాయకులు సోమవారం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పూసల సంఘం రాష్ట్ర నాయకులు గుంటుపల్లి సమ్మయ్య ఆధ్వర్యంలో నాయకులు మంత్రి శ్రీధర్ బాబును హైదరాబాద్ మంత్రి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వక కలిసి, కృతజ్ఞతలు తెలిపి, ఘనంగా శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పట్టెం నరసయ్య, చేను రవి, కావేటి సమ్మయ్య, కావేటి శ్రీనివాస్, కావేటి రవి, గుడ్ల గురువేష్, తదితరులు పాల్గొన్నారు.

## సూచిక బోర్డులు లేకుండా రోడ్ పనులు

**- ప్రాణాలతో చెలగాటం కాంట్రాక్టర్ అధికారులు**



**ధర్మారం, అక్టోబర్,6 (ది క్రైమ్ న్యూస్):** రోడ్డు విస్తరణలో భాగంగా సూచిక బోర్డు మరియు నిబంధనలు పాటించకుండా పనులు చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న కాంట్రాక్టర్ మరియు ఆర్ అండ్ బి అధికారులు పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని ఆదివారం రాత్రి మల్లాపూర్ ఎక్స్ రోడ్ నుండి పత్తిపాక వెళ్ళే మార్గంలో విద్యుత్ సబ్స్టేషన్ సమీపంలో కంకర రోడ్ ఉండటం వలన ప్రమాదంలో నర్సింగాపూర్ గ్రామానికి చెందిన చిప్ప మొండయ్య తలకు తీవ్ర గాయాలై ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడు, ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్తగా హెచ్చరిక బోర్డులు నిబంధనలు పాటించి ఉంటే ప్రమాదం జరిగేది కాదు అని, రోడ్ కాంట్రాక్టర్, ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యమే ఈ ప్రమాదానికి కారణమయ్యరని , రోడ్ పై రక్తం చిందిస్తున్న కూడా ఒకపక్క ప్రజల ప్రాణాలు పోయేలా ప్రమాదాలు జరుగుతున్న మరోపక్క హెచ్చరిక బోర్డులు లేకుండానే పనులు చేస్తున్నారు. ప్రాణాలు పోతే కానీ పట్టించుకోరా అంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ది మినీ వ్యాన్ ఓనర్స్ అసోసియేషన్ ఏకగ్రీవ ఎన్నిక

**- అసోసియేషన్ అధ్యక్షుడిగా రవి**



**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణ కేంద్రంలోని స్థానిక అన్నారం రోడ్డుకు వెళ్లే మార్గంలో ఉన్నటువంటి ది మినీ వ్యాన్ ఓవర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ముత్యం రవినీ, ఉపాధ్యక్షుడిగా సారం పెల్లి యాకుబ్ రెడ్డిని, ప్రధాన కార్యదర్శిగా జాటోతు శ్రీనివాసును, కోశాధికారిగా కుర్ర సోమనారాయణను, కార్యదర్శిగా దికొండ రవిని, గౌరవ అధ్యక్షుడిగా భూపతి ఎల్లగౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నికోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్షుడు రవి మాట్లాడుతూ నన్ను ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు డీసీఎం ఓనర్స్ కు, డ్రైవర్లకు పేరుపేరునా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నారని పేర్కొంటూ సంఘం బలోపేతానికి నా వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు కల్లూరి హరిబాబు, బొమ్మెర సుమన్, గుర్రం లింగయ్య, పెరుమాండ్ల యాదగిరి, దుగ్గల్ రాకేష్, బి సంపత్, ఎండి ఇమామ్, మద్దెల అంజయ్య, ఎం రాజు, బండారి జగ్గయ్య, జాటోత్ బికు,డీసీఎం అసోసియేషన్ ఓనర్స్, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం కొనుక్కుంటున్న వ్యక్తులు అరెస్ట్

**శామీర్ పేట, అక్టోబర్ 06 (ది క్రైమ్ న్యూస్):** ప్రభుత్వం నిరుపేదలకు రూపాయి సన్న బియ్యం పంపిణీ చేస్తుంది. కానీ వాటిని కొనుగోలుదారులు అతి తక్కువకు ధరకు తీసుకుంటూ పోలీసులకు పట్టుపడ్డారు. సోమవారం మూడు చింతలపల్లి మండలం, మూడు చింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలో అక్రమంగా కొనుక్కుంటున్న వారు ధనవంతు రవి నాయక్, తండ్రి రెడీ నాయక్, వయసు 48 వృత్తి రైతు క్యాస్ట్ ఎస్టి లంబడ, వీరు లింగాపూర్ తాండ కు చెందిన వాళ్లని పోలీసులు తెలిపారు. రేషన్ బియ్యం కొని అక్రమంగా నిల్వచేసి వాటిని అధిక ధరకు విక్రయిస్తున్న సం విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. నమ్మదగిన సమాచారం మేరకు శామీర్పేట పోలీసులు అతని పట్టుకుని సుమారు 10, ప్రభుత్వ రేషన్ సరఫరా చేసే రూపాయికి బియ్యం స్వాధీనం చేసుకున్నాం సాధనం చేసుకుందా మని పౌరసరకర అధికారులకు అప్పగించడం జరిగిందని శామీర్పేట్ పోలీసులు వివరించారు.

# టీడబ్ల్యూజేఎఫ్ లో టీఏజేఎఫ్ సంఘం విలీనం

**◆ జర్నలిస్టుల సమస్యలపై పోరుకు ఏకమవుదాం ◆ ఐక్య కార్యాచరణతో ముందుకు సాగుదాం ◆ టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**



**జమ్మికుంట అక్టోబర్ 06 (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల హక్కుల సాధన, జర్నలిజం విలువల పరిరక్షణే ధ్యేయంగా పని చేస్తున్న ఏకైక జర్నలిస్టు యూనియన్ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్‌లో తమ సంఘాన్ని విలీనం చేస్తున్నట్లు తెలంగాణ ఆల్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీఏజేఎఫ్) రాష్ట్ర కమిటీ ప్రకటించింది. సోమవారం హైదరాబాద్ లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీఏజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వి.రఘురాం, ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ రాజేందర్, జాతీయ కన్వీనర్ కూసం సారంగపాణి తదితరులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో 2020 లో ఏర్పడిన తమ సంఘం రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో కమిటీలు ఏర్పడి జర్నలిస్టుల సమస్యలపై అధ్యయనం చేయడం జరిగిందని చెప్పారు. అయితే ఇటీవల కాలంలో జర్నలిస్టు సంఘాలు అనేకం పుట్టుకురావడం, కొన్ని యూనియన్ లు పాలకుల పక్షాన చేరి జర్నలిస్టులను విస్మరించడం వల్ల ప్రభుత్వాలు కూడా జర్నలిస్టులను చిన్న చూపు చూస్తున్నాయని, అందుకే రాష్ట్రంలో ప్రత్యామ్నాయ జర్నలిస్టుల యూనియన్ గా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఒక్కటే జర్నలిస్టుల సమస్యలపై చిత్తశుద్ధితో పని చేస్తుదని గ్రహించి తాము తమ టీఏజేఎఫ్ సంఘాన్ని ఆ యూనియన్ లో విలీనం చేసి బలం చేకూర్చాలని నిర్ణయించామని అన్నారు. టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య నేతృత్వంలో ఈ రోజు తమ సంఘాన్ని టీడబ్ల్యూజేఎఫ్ లో విలీనం చేస్తూ తాము ఆ యూనియన్ లో చేరుతున్నామని ప్రకటించారు. అదే విధంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఉన్న తమ సంఘం సభ్యులంతా టీడబ్ల్యూజేఎఫ్ లో చేరుతారని వారు తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందని వారు ధ్వజమెత్తారు. తామంతా ఇక నుంచి టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిజం విలువల పరిరక్షణ, వృత్తి ప్రమాణాల పెంపుదలతో పాటు జర్నలిస్టుల సమస్యలపై కలిసి పోరాడతామని వారన్నారు. ఇదిలా ఉండగా అనంతరం జరిగిన ఫెడరేషన్ సమావేశంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ, టీఏజేఎఫ్ సంఘం తమ టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ లో విలీనం కావడం మంచి పరిణామమని అన్నారు. ఈ నిర్ణయం తీసుకున్న టీఏజేఎఫ్ రాష్ట్ర నాయకులను ఆయన అభినందిస్తూ...వారికి టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ సభ్యత్వం ఇచ్చి యూనియన్ లోకి ఆహ్వానించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జర్నలిస్టులు తీరని అన్యాయానికి, అవమానాలకు గురయ్యారని, గత ప్రభుత్వాలు తీరని అన్యాయం చేశాయని మామిడి సోమయ్య ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేండ్లు కావస్తున్నా, జర్నలిస్టుల సమస్యలను ఇంత వరకు పరిష్కరించలేదని అన్నారు. జర్నలిస్టుల పట్ల పాలకుల వివక్ష, సమస్యల పరిష్కారం పట్ల నిర్లక్ష్య వైఖరిపై రాష్ట్రవ్యాప్తంగా త్వరలో ఐక్య కార్యాచరణతో ఆందోళన జరుగుతుందని,దీనికి జర్నలిస్టులంతా ఏకమై కలిసిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా టీడబ్ల్యూజేఎఫ్ చేరిన టీఏజేఎఫ్ నాయకులు శ్రీనాథరావు, షేక్ అహ్మద్, క్రాంతికుమార్ తదితరులకు మామిడి సోమయ్య సభ్యత్వం ఇచ్చి యూనియన్ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం,వల్లాల జగన్, బండి విజయ్ కుమార్,రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్,మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు మిట్టపల్లి మధు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వెంకటస్వామి, మహబూబ్ నగర్ జిల్లా కార్యదర్శి ఎం. గోపాల్, సీనియర్ జర్నలిస్టు నాంపల్లి శ్రీనివాస్,సంజీవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఐసి ఏజెంట్ల సంక్షేమానికి కృషి

**◆ లియాఫీ హుజురాబాద్ అధ్యక్షుడు మోకిరాల సంపత్ రావు**





**హుజురాబాద్ అక్టోబర్ 6 (ది క్రైమ్ న్యూస్):** ఎల్ఐసి ఏజెంట్ల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని లియాఫీ హుజురాబాద్ అధ్యక్షుడు మోకిరాల సంపత్ రావు అన్నారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలోని దర్శిని ఫంక్షన్ హాల్ లో లియాఫీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం జరిగింది. ఇటీవల జరిగిన ఎల్ఐసి ఏజెంట్ల ఎన్నికల్లో గెలుపొందిన నాయకులందరూ సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా సంపత్ రావు మాట్లాడుతూ... ఎల్ఐసి ఏజెంట్ల సంక్షేమానికి లియాఫీ ఎంతగానో కృషి చేస్తుందన్నారు. అదేవిధంగా లియాఫీ పోరాట ఫలితంగానే ఇటీవల కేంద్ర ప్రభుత్వం పాలసీలపై జీఎస్టీ రద్దు చేసిందని గుర్తు చేశారు. ఎల్ఐసి ఏజెంట్లు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎప్పటికప్పుడు లియాఫీ పోరాటం చేస్తున్నదన్నారు. ఏజెంట్లు ప్రతి ఒక్కరు ఐక్యంగా ఉండి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం ఏజెంట్ల సమస్యల పై పోరాటం చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మునగాల సమ్మారావు, కోశాధికారి గంట సంపత్, మీడియా ఆర్గనైజర్లుగా కుడుతాడి బాపురావు, పంజాల తిరుపతి, సత్యరాజ్, బత్తుల రాజలింగం, ఉపాధ్యక్షులుగా, జాయింట్ సెక్రెటరీలుగా, ఆర్గనైజింగ్ సెక్రటరీగా, అడ్వైజర్లుగా, మహిళా విభాగం ఆర్గనైజర్ లుగా మాటికె స్వప్న, ఆకుల లలిత, ఇంద్రాదేవి, మల్లీశ్వరి, స్వరూప, మంజుల, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# మాదిగలకు మంత్రి పొన్నం బహిరంగ క్షమాపణ చెప్పాలి

**◆ మాదిగల ఆత్మగౌరవాన్ని, దెబ్బతీసిన పొన్నం ప్రభాకర్.. ◆ మంత్రి వ్యాఖ్యలను ఖండించిన ఎమ్మార్పీఎస్ నేతలు**







**జగిత్యాల, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** మాదిగల ఆత్మగౌరాయాన్ని దెబ్బతీసే విధంగా మంత్రి పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై చేసిన వాక్యాలు సరికాదని యావత్ మాదిగ జాతిని కించ పరిచల మాట్లాడిన పొన్నం ప్రభాకర్ బహిరంగ క్షమాపన చెప్పాలని ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు దూమల గంగారం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్ లు డిమాండ్ చేశారు. ఈ మేరకు జగిత్యాల జిల్లా కేంద్రంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... హైదరాబాద్ లోని "జూబ్లీహిల్స్" లో జరిగిన పాత్రికేయుల సమావేశం లో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మాదిగల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా సహచర మంత్రి అయినా అడ్లూరి లక్ష్మణ్ ని కించపరిచే విధంగా మాట్లాడడాన్ని ఖండించారు. 24, గంటల్లో బహిరంగ క్షమాపణ చెప్పకుంటే "పద్మ శ్రీ" మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో పొన్నం దిష్టిబొమ్మను దహనం చేసి తన కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. మాదిగలకు, డబ్బులు,పదవుల కన్నా ఆత్మగౌరవమే ముఖ్యమని ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే పొన్నం ప్రభాకర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, చెట్టుపల్లి లక్ష్మణ్, జిల్లా నాయకులు నక్క సతీష్ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లే అనిల్, నియోజకవర్గ ఇన్చార్జ్ బొల్లారం దివాకర్, కో ఇంచార్జి పోడేటి సునీల్, దయ్యాల హనుమంతు, కోల్లూరు సురేందర్, న్యాతరి రమేష్, రమేష్, గంగాధర మధుకర్, చలిగంటి శ్రీధర్, గంగాధర సునీల్, న్యాతరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భారత్ -పాకిస్థాన్ మ్యాచ్‌లో వింతైన సంఘటనలు




2025 మహిళల ప్రపంచ కప్‌లో ఆదివారం పాకిస్థాన్?తో జరిగిన మ్యాచ్?లో భారత్? ఘన విజయం సాధించింది. సాధారణంగా ఇండో- పాక్ మ్యాచ్ అంటేనే కాంట్రవర్సీలు ఉంటాయి. తాజాగా మహిళల మ్యాచ్?లోనూ ఇలాంటి సంఘటనలే జరిగాయి. ఈసారి భారత్- పాక్ మ్యాచ్?లో ఒకటి,రెండు కాదు నాలుగు వింత సంఘటనలు జరిగాయి. 2025 ఆసియా కప్‌లో పాక్? ఆటగాళ్లతో భారత పురుషుల జట్టు కరచాలనం చేయలేదు. అదే విధానాన్ని భారత మహిళా జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ ఫాలో అయ్యింది. టాస్ సమయంలో పాక్? కెప్టెన్ ఫాతిమా సనాతో కరచాలనం చేయలేదు. కనీసం ఒకరినొకరు చూసుకోలేదు. టాస్ సమయంలో ఇంకో అనూహ్యమైన సంఘటన జరిగింది. భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ కాయిన్?ను గాల్లోకి విసిరినప్పుడు, పాక్? కెప్టెన్ ఫాతిమా టెయిల్స్ అని కాల్ ఇచ్చింది. అయితే, మ్యాచ్ రిఫరీ షాంద్రే ఫ్రిట్జ్ మాత్రం ఆమె హెడ్స్ అన్నట్లుగా చెప్పింది. టాస్ కూడా అనుకూలంగా రావడంతో ఫాతిమా అక్కడ జరిగిన పొరపాటును చెప్పే ప్రయత్నం చేయలేదు. ఈ మ్యాచ్‌లో మైదానం పురుగులతో నిండిపోయింది. దీని వల్ల ఆటకు అంతరాయం ఏర్పడింది. దాదాపు పావుగంట మ్యాచ్? ఆగిపోయింది. సిబ్బంది వచ్చి పిచికారి కొట్టి పురుగులను వెళ్లగొట్టారు. ఆ తర్వాత మ్యాచ్ ప్రారంభం అయ్యింది. మ్యాచ్‌లో పాక్? బ్యాటర్ మునిబా అలీ రనౌట్ వివాదాస్పదం అయ్యింది. పాక్ ఇన్నింగ్స్‌లో నాలుగో ఓవర్ చివరి బంతికి మునీబ్ అలీని థర్డ్ అంపైర్ రనౌట్‌గా ప్రకటించాడు. నిజానికి, క్రాంతి గౌర్ వేసిన బంతి మునీబా ప్యాడ్‌ను తాకి గల్లీలోకి ఎగిరింది. అక్కడే ఫీల్డింగ్ చేస్తున్న దీప్తి శర్మ బంతిని తీసుకొని స్టంప్స్‌పైకి విసిరింది. మునీబా క్రీజు లోపల తన బ్యాట్‌ను పైకెత్తి చూస్తుండగా అది ఆమెకు తగిలింది. ఆ తర్వాత థర్డ్ అంపైర్ ఆమెను ఔట్‌గా ప్రకటించాడు. ఇది కాస్త కాంట్రవర్సీ అయ్యింది. పాక్?పై టీమ్‌ఇండియా 88 పరుగుల తేడాతో గ్రాండ్ విక్టరీ కొట్టింది. 248 పరుగుల ఛేదనలో దిగిన పాకిస్థాన్ 43 ఓవర్లలో 159 పరుగులకు ఆలౌట్ అయ్యింది. పాక్ బ్యాటర్లలో సిద్రా అమిన్ (81 పరుగులు) రాణించింది. ఆమెనే పాక్?లో టాప్ స్కోరర్. సిద్రా పోరాటంతో పాక్ గేమ్?లోకి వచ్చినట్లు కనిపించింది. కానీ ఆమెను స్నేహ్ రానా అద్భుత బంతిలో బోల్తా కొట్టించింది. భారత్ బౌలర్లలో క్రాంతి గౌడ్, దీప్తి శర్మ తలో 3, స్నేహ్ రానా 2 వికెట్లు దక్కించుకున్నారు. ఈ విజయంతో భారత్ పాయింట్స్ టేబుల్?లో టాప్?లోకి దూసుకెళ్లింది. ఇప్పటికి రెండు మ్యాచ్?లు ఆడిన టీమ్‌ఇండియా రెండింట్లోనూ నెగ్గింది. దీంతో ప్రస్తుతం 4 పాయింట్లు (ం1.515 రన్?రేట్)తో టాప్?లో ఉంది. ఇక భారత్ తమ తదుపరి మ్యాచ్ అక్టోబర్ 09న సౌతాఫ్రికాతో ఆడాల్సి ఉంది.

# టీ20లో విధ్వంసం సృష్టించిన ఉర్విల్ పటేల్



కేవలం 28 బంతుల్లోనే సెంచరీ సాధించి టీ20 క్రికెట్‌లో ఒక ఉత్కంఠభరితమైన భారత బ్యాట్స్‌మన్ సంచలనం సృష్టించాడు. భూకంపం వచ్చినట్లుగా ఈ భారత బ్యాట్స్‌మన్ క్రికెట్ మైదానంలో విధ్వంసం సృష్టించాడు. ఈ ప్రమాదకరమైన బ్యాట్స్‌మన్ బ్యాటింగ్ తో ప్రత్యర్థి జట్టు బౌలర్లు చేతులు ఎత్తేశారు. ఈ భారత బ్యాట్స్‌మన్ తన చారిత్రాత్మక ఇన్నింగ్స్‌లో సిక్సర్ల వర్షం కురిపించి సత్తా చాటాడు. భారత 26 ఏళ్ల తుఫాన్ బ్యాట్స్‌మన్ ఉర్విల్ పటేల్ టీ20 క్రికెట్‌లో ఈ మైలురాయిని సాధించాడు. సయ్యద్ ముష్తాక్ అలీ ట్రోఫీ (%ూహీవు%) 2024-25 సీజన్‌లో గుజరాత్ తరపున ఆడిన ఉర్విల్ పటేల్, నవంబర్ 27, 2024న త్రిపురతో జరిగిన టీ20 మ్యాచ్‌లో 28 బంతుల్లో సెంచరీ సాధించాడు. మొత్తం టీ20 క్రికెట్‌లో ఇది ఒక భారతీయ బ్యాట్స్‌మన్ చేసిన వేగవంతమైన సెంచరీ ఇదే కావడం గనమార్హం. ఉర్విల్ పటేల్ 28 బంతుల్లో సెంచరీ సాధించి 35 బంతుల్లో 113 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఉర్విల్ పటేల్ 322.85 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేస్తూ 12 సిక్సర్లు, 7 ఫోర్లు కొట్టాడు. ఈ రికార్డుతో, ఐపీఎల్‌లో 30 బంతుల్లో సెంచరీ చేసిన క్రిస్ గేల్ రికార్డును ఉర్విల్ పటేల్ అధిగమించాడు. ఇండోర్‌లో జరిగిన ఈ టీ20 మ్యాచ్‌లో, త్రిపుర ముందుగా బ్యాటింగ్ చేసి 20 ఓవర్లలో 155/8 పరుగులు చేసింది. త్రిపుర గుజరాత్‌కు విజయానికి 156 పరుగుల లక్ష్యాన్ని ఇచ్చింది. దీనికి సమాధానంగా, గుజరాత్ 10.2 ఓవర్లలో 2 వికెట్లు మాత్రమే కోల్పోయి 156 పరుగులు చేసి 58 బంతులు మిగిలి ఉండగానే 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. కొన్ని రోజుల తర్వాత, భారత బ్యాట్స్‌మన్ అభిషేక్ శర్మ ఉర్విల్ పటేల్ ఘనతను పునరావృతం చేశాడు. ఉర్విల్ పటేల్ ఘనత తర్వాత, శర్మ డిసెంబర్ 5, 2024న సయ్యద్ ముష్తాక్ అలీ టీ20 ట్రోఫీ 2024 టోర్నమెంట్‌లో మేఘాలయపై 28 బంతుల్లో సెంచరీ సాధించాడు.
మేఘాలయతో జరిగిన మ్యాచ్‌లో శర్మ 29 బంతుల్లో 106 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. అతని ఇన్నింగ్స్‌లో 11 సిక్సర్లు, 8 ఫోర్లు ఉన్నాయి. ఈ కాలంలో అతని స్ట్రైక్ రేట్ 365.51గా నిలిచింది. సాహిల్ చౌహాన్ ప్రస్తుతం టీ20 క్రికెట్, టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యంత వేగవంతమైన సెంచరీ సాధించిన ప్రపంచ రికార్డును కలిగి ఉన్నాడు. జూన్ 17, 2024న, ఎస్టోనియాకు చెందిన సాహిల్ చౌహాన్ సైప్రస్‌తో జరిగిన టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లో 27 బంతుల్లోనే సెంచరీ సాధించాడు. చౌహాన్ 41 బంతుల్లో 144 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఈ ఇన్నింగ్స్‌లో చౌహాన్ స్ట్రైక్ రేట్ 351.21గా నిలిచింది. చౌహాన్ భారత సంతతికి చెందిన ఎస్టోనియన్ క్రికెటర్. చౌహాన్ ఇన్నింగ్స్‌లో 18 సిక్సర్లు, 6 ఫోర్లు ఉన్నాయి. ఉర్విల్ పటేల్ ఒక భారతీయ క్రికెటర్. కుడిచేతి వాటం బ్యాట్స్‌మన్, అలాగే నైపుణ్యం కలిగిన వికెట్ కీపర్. అతను గుజరాత్ తరపున దేశీయ క్రికెట్ ఆడుతున్నాడు. %ఖూూ% 2025 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ (తరపున అతను మూడు మ్యాచ్‌లు ఆడాడు. ఉర్విల్ పటేల్ అక్టోబర్ 17, 1998న గుజరాత్‌లోని మెహ్సానాలో జన్మించాడు. 2024%-%25 సయ్యద్ ముష్తాక్ అలీ టీ20 ట్రోఫీలో ఉర్విల్ పటేల్ ఆరు ఇన్నింగ్స్‌లలో 78.75 సగటు, సుమారు 229.92 స్ట్రైక్ రేట్‌తో 315 పరుగులు సాధించి వార్తల్లో నిలిచాడు.
ఉర్విల్ పటేల్ 50 టీ20 మ్యాచ్‌లలో 1,230 పరుగులు చేశాడు. ఇందులో రెండు సెంచరీలు, నాలుగు హాఎ సెంచరీలు ఉన్నాయి. వికెట్ కీపింగ్‌లో, అతను 37 క్యాచ్‌లు తీసుకున్నాడు. ఆరు స్టంపింగ్‌లు చేశాడు.

# భారత జట్టు ఎక్కువగా వన్డేలు ఆడే అవకాశం లేదు

### ద్వైపాక్షిక పర్యటనల్లో టెస్ట్‌లు, టీ20లు ఎక్కువ

### వన్డే ప్రపంచకప్ 2027 ఆడే విషయంపై క్లారిటీ లేదు

### అందుకే కెప్టెన్సీ నుంచి రోహిత్ శర్మను తప్పించారు

### దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ కీలక వ్యాఖ్యలు

వన్డే ప్రపంచకప్ 2027 ఆడే విషయంపై క్లారిటీ లేకపోవడంతోనే టీమిండియా వన్డే కెప్టెన్సీ బాధ్యతల నుంచి రోహిత్ శర్మను తప్పించారని దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ అన్నాడు. ఇది సరైన నిర్ణయమేనని చెప్పిన గవాస్కర్.. భవిష్యత్తులో బ్యాడ్ న్యూస్ వినేందుకు అభిమానులు సిద్ధంగా ఉండాలని హెచ్చరించాడు. అంతర్జాతీయ వన్డేల షెడ్యూల్ నేపథ్యంలో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలు వన్డే ప్రపంచకప్ 2027 ఆడటం సందేహంగా మారిందని చెప్పాడు. తాజాగా ఓ జాతీయ స్పోర్ట్స్ ఛానెల్‌తో మాట్లాడిన గవాస్కర్.. కోహ్లీ, రోహిత్ వన్డే ప్రపంచకప్ 2025 ఆడాలంటే దేశవాళీ క్రికెట్ ఆడాలని చెప్పాడు. 'వన్డే ప్రపంచకప్ 2025 టోర్నీలో రోహిత్ శర్మ ఆడుతాడో లేదో తెలియదు. ప్రస్తుతం అతను వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతున్నాడు. అంతర్జాతీయ క్యాలెండర్‌ను చూస్తే.. భారత జట్టు ఎక్కువగా వన్డేలు ఆడే అవకాశం లేదు. ద్వైపాక్షిక పర్యటనల్లో ఎక్కువగా టెస్ట్‌లు, టీ20లు ఉన్నాయి. ఏడాదికి 5-7 వన్డేలు మాత్రమే ఆడితే.. ప్రపంచకప్ వంటి పెద్ద టోర్నీకి కావాల్సిన ప్రాక్టీస్ లభించదు. జట్టులో అతని స్థానంపై స్పష్టత లేకపోవడంతోనే శుభ్‌మన్ గిల్‌ను సారథిగా సిద్ధం చేయాలని ఈ నిర్ణయం తీసుకున్నారు. జట్టు ఆలోచనే ఇది. వ్యక్తిగతంగా రోహిత్ చాలా సాధించాడు. ఛాంపియన్స్ ట్రోఫీ, టీ20 ప్రపంచకప్‌ను గెలిపించాడు. అతని కెప్టెన్సీ గురించి మరో ఆలోచన లేదు. కానీ అతను కూడా ఈ నిర్ణయాన్ని అంగీకరిస్తున్నాడు. ఎందుకంటే మెగా టోర్నీకి ఓ యువ సారథిని సిద్ధం చేయడం కీలకం. సెలెక్షన్ కమిటీ ఇదే ఆలోచనతో ఈ నిర్ణయం తీసుకుంది. కోహ్లీ, రోహిత్ నిబద్ధత చూపకపోతే.. వచ్చే రెండేళ్లలో మరిన్ని బ్యాడ్ న్యూస్ వినేందుకు సిద్ధంగా ఉండాలి. కేవలం వన్డే ఫార్మాట్‌లోనే కొనసాగాలంటే కోహ్లీ, రోహిత్ విజయ్ హజారే ట్రోఫీని ఆడాల్సి ఉంటుంది. ఈ క్రమంలోనే వారు వన్డే ప్రపంచకప్ 2027 ఆడే విషయంపై క్లారిటీ ఇవ్వలేకపోతున్నారు.'అని గవాస్కర్ చెప్పుకొచ్చాడు.

# 221 పరుగులతో వైభవ్ సూర్యవంశీ శివతాండవం

వైభవ్ సూర్యవంశీ అండర్-19 క్రికెట్ కెరీర్ జోరుమీదుంది. అతను గత సంవత్సరం భారత అండర్-19 జట్టుతో అరంగేట్రం చేశాడు. కానీ, ఇప్పటివరకు ఆస్ట్రేలియన్ అండర్-19 జట్టుతో అతను ఆడిన క్రికెట్ చూస్తే.. అతను సచిన్ టెండూల్కర్, వీవీఎస్ లక్ష్మణ్ వంటి ఆటగాళ్ల మాదిరిగానే కంగారూలతో ఆడటం ఆనందిస్తున్నాడని సూచిస్తుంది. ప్రత్యేకంగా రెడ్-బాల్ క్రికెట్ గురించి మాట్లాడితే, అంటే, మల్టీ-డే మ్యాచ్‌ల్లో చెలరేగిపోతున్నాడు. భారత అండర్-19 జట్టు ప్రస్తుతం ఆస్ట్రేలియాలో పర్యటిస్తోంది. అక్కడ అక్టోబర్ 7 నుంచి ప్రారంభమయ్యే రెండవ మల్టీ-డే మ్యాచ్ ప్రారంభం కానుంది. ఈ పర్యటనలో ఇది చివరి మ్యాచ్ కూడా అవుతుంది. వైభవ్ సూర్యవంశీ మ్యాచ్ గణాంకాలను పరిశీలిస్తే, అతను ఆస్ట్రేలియన్ అండర్-19 జట్టుపై తన ఎక్కువ పరుగులు ఎలా సాధించాడో మీకు అర్థమవుతుంది. అంతే కాదు, అతని అత్యధిక సెంచరీలు, అత్యధిక సిక్సర్లు, బహుళ-రోజుల మ్యాచ్‌లలో ఉత్తమ సగటు కూడా ఆస్ట్రేలియన్ అండర్-19 జట్టుపైనే ఉన్నాయి. వైభవ్ సూర్యవంశీ తన అండర్-19 కెరీర్‌లో ఐదు మల్టీ-డే మ్యాచ్‌లు ఆడాడు. వీటిలో మూడు ఆస్ట్రేలియా అండర్-19తో, రెండు ఇంగ్లాండ్‌తో జరిగాయి. ఆస్ట్రేలియా అండర్-19తో జరిగిన మ్యాచ్‌లలో, అతను 55.25 సగటుతో 221 పరుగులు చేశాడు. ఇంగ్లాండ్‌పై అతని సగటు 22.50 మాత్రమే. వైభవ్ సూర్యవంశీ తన అండర్-19 మల్టీ-డే మ్యాచ్ కెరీర్‌లో మొత్తం 15 సిక్సర్లు కొట్టాడు. వాటిలో 12 ఆస్ట్రేలియాపైనే వచ్చాయి. అంటే, అతను ఇంగ్లాండ్‌పై కేవలం మూడు సిక్సర్లు మాత్రమే కొట్టాడు. ఈ 12 సిక్సర్లతో పాటు, వైభవ్ ఆస్ట్రేలియాతో జరిగిన మూడు మ్యాచ్‌ల్లో 23 ఫోర్లు కూడా కొట్టాడు. వైభవ్ సూర్యవంశీ ఇప్పటివరకు మల్టీ-డే మ్యాచ్‌లలో రెండు సెంచరీలు సాధించాడు. రెండూ ఆస్ట్రేలియా అండర్-19 జట్టుతో జరిగినవే. అతను ఆ సెంచరీలలో ఒకదాన్ని భారత గడ్డపై తన తొలి ఇన్నింగ్స్‌లోనే సాధించగా, రెండవది ప్రస్తుత ఆస్ట్రేలియా పర్యటనలో వచ్చింది. వైభవ్ సూర్యవంశీ రికార్డును చూస్తుంటే, సచిన్ టెండూల్కర్, వీవీఎస్ లక్ష్మణ్ లాగానే అతను ఆస్ట్రేలియాను ప్రేమిస్తున్నట్లు అనిపిస్తుంది . టెస్ట్ క్రికెట్‌లో ఆస్ట్రేలియాపై సచిన్ టెండూల్కర్ అత్యధిక సెంచరీలు సాధించాడు. వీవీఎస్ లక్ష్మణ్ గురించి మాట్లాడితే, అండర్-19 స్థాయిలో ఆస్ట్రేలియాతో జరిగిన మల్టీ-డే మ్యాచ్‌లలో 110.50 సగటుతో 441 ??పరుగులు చేశాడు. ఇప్పుడు, వైభవ్ సూర్యవంశీని చూస్తే, అతను కూడా ఈ ఇద్దరు దిగ్గజ బ్యాట్స్‌మెన్ అడుగుజాడల్లో నడుస్తున్నట్లు అనిపిస్తుంది. ప్రస్తుతం కారవాన్ అండర్-19 క్రికెట్‌కే పరిమితం అయినప్పటికీ, భవిష్యత్తులో టీమిండియా కోసం వైభవ్ సూర్యవంశీ కూడా అదే చేస్తున్నట్లు కనిపించవచ్చు.

# ఐసీసీ టోర్నీల్లో ప్రతిసారి భారత్, పాకిస్థాన్ మ్యాచ్ నిర్వహించొద్దు

### ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైక్ అథర్టెన్ సంచలన వ్యాఖ్యలు

భారత్- పాకిస్థాన్ క్రికెట్ మ్యాచ్‌పై ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైక్ అథర్టెన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రతీ ఐసీసీ టోర్నీలో భారత్ - పాక్ మ్యాచ్ పెట్టడం అవసరమా? అంటూ ప్రశ్నించారు. ఒకప్పుడు క్రికెట్ దౌత్యానికి మార్గంగా ఉండేదని, ఇప్పుడు అందుకు విరుద్ధంగా మారిందన్నారు. ఇరు జట్ల మధ్య పోరు ఉద్రిక్తతలకు దారి తీస్తోందని వ్యాఖ్యానించారు. "ప్రతిసారి ఐసీసీ టోర్నీల్లో భారత్- పాకిస్థాన్ మ్యాచ్ అవసరం లేదు. ఈ మ్యాచ్ జరుగుతుంది కాబట్టే ఐసీసీకి భారీగా ఆదాయం వస్తోంది. ప్రస్తుతం 2023-27 బ్రాడ్‌కాస్ట్ హక్కుల విలువ సుమారుగా 3 బిలియన్ డాలర్లుగా ఉంది. ఐసీసీ బ్యాలెన్స్? షీట్?కు భారత్ - పాక్ మ్యాచ్‌లే కీలకం. కానీ ఇప్పుడైనా ఈ ట్రెండ్‌కి ఫుల్‌స్టాప్ పెట్టాలి. వచ్చే టోర్నీలోనైనా ప్రతిసారీ ఇరుజట్లను తలపడే ప్రయత్నం చేయొద్దు. ఇలా చేస్తే ప్రేక్షకుల్లోనూ ఆసక్తి తగ్గిపోతుంది" అని అన్నారు. ఇక పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్?తో ఎలాంటి సంబంధాలు పెట్టుకోకూడదని కేంద్రం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అయినా ఆసియా కప్‌లో ఏసీసీ నిబంధనల ప్రకారం టీమ్‌ఇండియా పోటీలో పాల్గొనాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో ఐసీసీ షెడ్యూల్‌పై అథర్టెన్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. ఇటీవల ఆసియా కప్?లో భాగంగా వరుసగా భారత్ - పాకిస్తాన్ జట్ల మధ్య మ్యాచ్‌లు జరిగాయి. మొదటి రెండు మ్యాచ్‌ల్లో వివాదాలు తలెత్తగా ఫైనల్లో పాక్‌ను చిత్తుగా ఓడించిన భారత్ ఛాంపియన్‌గా నిలిచింది. ఇక మహిళల వన్డే ప్రపంచకప్‌లోనూ భారత మహిళల జట్టు పాకిస్థాన్?తో తలపడింది. ఆదివారం జరిగిన మ్యాచ్?లో 88 పరుగుల తేడాతో పాకిస్థాన్?ను మట్టికరిపించింది. రిచా ఘోష్, హర్లీన్‌లు రాణించడంతో మెరుగైన లక్ష్యాన్ని నిర్దేశించిన భారత్ క్రాంతి గౌడ్ అద్భుత బౌలింగ్‌తో ప్రత్యర్థిని చుట్టేసింది. టోర్నీలో హర్మన్‌ప్రీత్ జట్టుకు ఇది వరుసగా రెండో విజయం కావడం విశేషం. ఇదిలా ఉండగా భారత మహిళల వన్డేకప్?లో? సంచలనం సృష్టించిన క్రాంతి గౌడ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. భారత్?, పాక్? మధ్య జరుగుతున్న చర్చలన్నింటినీ తాను పట్టించుకోనని స్పష్టం చేసింది. 'నా విధి బౌలింగ్? చేయడం, నేను నా పని మీద మాత్రమే దృష్టి పెడతాను.' అని మ్యాచ్? తర్వాత జరిగిన విలేకరులు సమావేశంలో మాట్లాడారు. కాగా మహిళల వన్డే ప్రపంచకప్?లో క్రాంతి గౌడ్? అద్భుత బౌలింగ్?తో ప్రత్యర్థిని చిత్తుచేసింది. మొదట భారత్ 50 ఓవర్లలో 247 పరుగులకు ఆలౌటైంది. హర్లీన్ డియోల్ టాప్ స్కోరర్. రిచా ఘోష్ కీలక ఇన్నింగ్స్ అందించింది. జెమీమా, ప్రతీక రావల్ చక్కగా రాణించారు. క్రాంతి గౌడ్, దీప్తి శర్మ విజృంభించడంతో ఛేదనలో పాక్ 43 ఓవర్లలో 159 పరుగులకే ఆలౌటైంది. ఈ పోరులో సిద్రా అమిన్ పోరాటం ఏమాత్రం సరిపోలేదు. ? ?

# విరాట్-రోహిత్‌కు బీసీసీఐ అల్టిమేటం!

### వరల్డ్ కప్ 2027లో చోటు కోసం షరతులు!


భారత క్రికెట్‌లో పెద్ద మార్పులు చోటు చేసుకుంటున్నాయి. మొదట కెప్టెన్సీ బాధ్యతను శుభ్‌మన్ గిల్‌కు అప్పగించారు, ఇప్పుడు %దీజజ×% జట్టులోని ఇద్దరు అత్యంత అనుభవజ్ఞులైన ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ విషయంలో కఠినంగా వ్యవహరించింది. ఈ ఇద్దరు దిగ్గజ ఆటగాళ్లు దేశవాళీ క్రికెట్ ఆడకపోతే, 2027 ప్రపంచ కప్ ఎంపికలో వారిని చేర్చుకోబోమని బోర్డు స్పష్టం చేసింది. ప్రధాన సెలెక్టర్ అజిత్ అగార్కర్ అక్టోబర్ 5న విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ఎంపిక ప్రక్రియ ఇప్పుడు పూర్తిగా ప్రదర్శన ఆధారంగా ఉంటుందని అన్నారు. "అంతర్జాతీయ మ్యాచ్‌లు లేనప్పుడు దేశవాళీ క్రికెట్ ఆడాలని మేము ఆటగాళ్లకు స్పష్టంగా చెప్పాము. ఈ నియమం అందరికీ వర్తిస్తుంది" అని ఆయన అన్నారు. విజయ్ హజారే ట్రోఫీ వంటి టోర్నమెంట్లు ఇప్పుడు ఎంపికకు ముఖ్యమైన ఆధారాలుగా మారతాయని అగార్కర్ తెలిపారు. అంటే పేరు లేదా అనుభవం మాత్రమే కాదు, మైదానంలో ఇటీవలి ప్రదర్శన కూడా ఆటగాళ్ల స్థానాన్ని నిర్ణయిస్తుంది. గత కొన్ని సంవత్సరాలుగా విరాట్, రోహిత్ తరచుగా విశ్రాంతి లేదా విరామం తీసుకుంటూ కనిపించారు. ఈ సమయంలో వారు దేశవాళీ టోర్నమెంట్ల నుంచి దూరంగా ఉన్నారు, అయితే యువ ఆటగాళ్ళు అక్కడ తమ స్థానాన్ని సంపాదించడానికి కష్టపడ్డారు, కానీ ఇప్పుడు %దీజజ×% ఏ ఆటగాడైనా, ఎంత పెద్ద పేరున్న ఆటగాడైనా దేశవాళీ క్రికెట్‌కు దూరంగా ఉండకూడదని స్పష్టం చేసింది. ప్రపంచ కప్ 2027లో ఆడాలంటే ఇప్పుడు విరాట్, రోహిత్ మళ్లీ తమ ఆటతో తాము నిరూపించుకోవాలి. ఇద్దరు ఆటగాళ్లు ఇప్పుడు వన్డే ఫార్మాట్‌లో మాత్రమే చురుకుగా ఉన్నారు, ఎందుకంటే వారు ఇప్పటికే టెస్ట్, టీ20 క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్నారు. కాబట్టి వారి పూర్తి దృష్టి పరిమిత ఓవర్లపై ఉంటుంది, అయితే సెలెక్టర్ల సందేశం స్పష్టంగా ఉంది, సీనియారిటీ కాదు, పనితీరు మాత్రమే జట్టులో చేరేందుకు పాస్‌పోర్ట్ అవుతుంది. కెప్టెన్సీని శుభ్‌మన్ గిల్‌కు అప్పగించి కఠినమైన ఎంపిక విధానాన్ని అవలంబించడం ద్వారా, భారత క్రికెట్ భవిష్యత్తు యువ, ఫిట్‌గా ఉండే ఆటగాళ్ల చేతుల్లో ఉంటుందని బోర్డు సందేశం ఇవ్వాలనుకుంటోంది. ఈ నిర్ణయం అభిమానులకు ఆశ్చర్యం కలిగించవచ్చు, కానీ ఇది భారత జట్టులో పోటీని, పారదర్శకతను పెంచుతుంది. మరోవైపు చాలా రోజుల తర్వాత వన్డే ఆడబోతున్న విరాట్, రోహిత్ కోసం అభిమానులు ఎంతో ఆతృతగా ఎదురు చూస్తున్నారు. అందుకే ఆస్ట్రేలియాలో జరిగే వన్డే సిరీస్ టికెట్ల కోసం ఎగబడుతున్నారు. భారత్ %జం% ఆస్ట్రేలియా మధ్య మ్యాచ్ ఎప్పుడూ ఆసక్తిని కలిగిస్తుంది. ఇప్పుడు వన్డే జట్టులోకి విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ తిరిగి రాకతో ఈ పోటీపై మరింత ఆసక్తి ఏర్పడింది. అక్టోబర్ 25, 2025న ఐకానిక్ సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగే మూడో వన్డే కోసం టికెట్లు ఆన్‌లైన్‌లో పెట్టారు. గంటల వ్యవధిలోనే టికెట్లు అమ్ముడైపోయాయి. అక్టోబర్ 29, 2025న చారిత్రాత్మక మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో జరగనున్న తొలి ఇండియా %జం% ఆస్ట్రేలియా %ు20×% టిక్కెట్లకు కూడా భారీ డిమాండ్ ఉంది.

# రోహిత్ శర్మపై మాజీ క్రికెటర్ దినేశ్ కార్తీక్ ప్రశంసల జల్లు



టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మపై మాజీ క్రికెటర్ దినేశ్ కార్తీక్ ప్రశంసల జల్లు కురిపించాడు. పెద్ద మ్యాచ్‌లు ఎలా గెలవాలో టీమిండియాకు రోహిత్ శర్మ నేర్పించాడని కొనియాడాడు. వన్డే సారథ్య బాధ్యతల నుంచి రోహిత్ శర్మను తప్పించిన నేపథ్యంలో తన ఫేస్‌బుక్ వేదికగా మాట్లాడిన దినేశ్ కార్తీక్.. రోహిత్ సేవలను కొనియాడాడు. రోహిత్ శర్మ గొప్ప సారథి అని చెప్పుకొచ్చాడు.'రోహిత్ శర్మకు థ్యాంక్స్. మీరు వ్యూహాత్మకంగా చతురత కలిగిన అద్భుతమైన కెప్టెన్. ఎంతో స్నేహపూర్వకంగా ఉన్నారు. అందరిని కలుపుకుపోయారు. ఆటగాళ్లు ఎలాంటి ఒత్తిడి లేకుండా సౌకర్యంగా ఉండేలా చేశారు. పెద్ద టోర్నీల్లో అతి ముఖ్యమైన మ్యాచ్‌ల్లో గెలవడానికి ఏమి అవసరమో ప్రస్తుత జట్టుకు నేర్పించావు. కొన్నిసార్లు మేము వెనక్కి తగ్గేవాళ్లం. కానీ నువ్వు మాత్రం మమ్మల్ని ప్రోత్సహించేవాడివి. మరింత ముందుకు సాగి, ప్రత్యర్థిపై ఒత్తిడి తేవాలని, టైటిల్ వదిలేయకూడదని చెప్పేవాడివి. పెద్ద మ్యాచ్‌ల్లో కెప్టెన్‌గా మరింత బాధ్యత తీసుకొని బ్యాటింగ్ చేశావు. మనం ఆడిన చివరి 3 పెద్ద టోర్నీల్లో భారత ఒక మ్యాచ్ మాత్రమే ఓడింది. 2024 టీ20 ప్రపంచకప్, ఛాంపియన్స్ ట్రోఫీలో అజేయంగా ముందుకు సాగాం. 2023 వన్డే ప్రపంచకప్ ఫైనల్లో మాత్రమే ఓడాం. అదే జోరు ఇప్పుడూ కూడా చూస్తున్నాం. ఇటీవల యువ జట్టు ఆసియా కప్ గెలిచింది. ఆ స్ఫూర్తి మీరు అందించినదే. కెప్టెన్‌గా మీరు బాధ్యతలు చేపట్టినప్పటి కంటే జట్టును మెరుగైన స్థానంలో ఉంచారు. అది గొప్ప నాయకుడి లక్షణం.'అని దినేశ్ కార్తీక్ చెప్పుకొచ్చాడు. అక్టోబర్ 19 నుంచి టీమిండియా ఆస్ట్రేలియా పర్యటన ప్రారంభం కానుంది. మూడు వన్డేలు, ఐదు టీ20ల సిరీస్‌ల కోసం భారత్ అక్కడికి వెళ్లనుంది. నవంబర్ 8 వరకు కొనసాగే ఈ పర్యటనలో ముందుగా వన్డేలు.. ఆ తర్వాత టీ20 సిరీస్ జరగనుంది. ఇప్పటికే ఈ పర్యటనకు సంబంధించిన జట్లను భారత సెలెక్టర్లు ప్రకటించారు. టీమిండియా వన్డే సారథ్య బాధ్యతల నుంచి రోహిత్ శర్మను తప్పించి శుభ్‌మన్ గిల్‌ను కెప్టెన్‌గా, శ్రేయస్ అయ్యర్‌ను వైస్ కెప్టెన్‌గా నియమించారు. వన్డే ప్రపంచకప్ 2027 నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. కెప్టెన్సీ కోల్పోయినా ఆటగాడిగా రోహిత్ శర్మ జట్టులో చోటు దక్కించుకున్నాడు. విరాట్ కోహ్లీ కూడా రీఎంట్రీ ఇచ్చాడు. రవీంద్ర జడేజాపై వేటు వేసిన సెలెక్టర్లు నితీష్ కుమార్ రెడ్డికి అవకాశం కల్పించారు. సిరాజ్ వన్డే టీమ్‌లోకి రీఎంట్రీ ఇవ్వగా.. బుమ్రాకు రెస్ట్ ఇచ్చారు. ఆసియా కప్ 2025లో అసాధారణ ప్రదర్శన కనబర్చిన తిలక్ వర్మ.. టీ20లకే పరిమితమయ్యాడు.

# ఎండు కొబ్బరి ముక్క తింటే ఎన్ని లాభాలో తెలుసా..?




## నరాల సమస్యతో బాధపడే వారికి వరంలాంటిది..!

మన దేశంలో ఎండు కొబ్బరిని అందరి ఇళ్లలో వాడుతుంటారు. పూజ నుండి వంట వరకు అన్నింటిలో కొబ్బరిని ఉపయోగిస్తుంటారు. ఎండు కొబ్బరిని అనేక వంటకాల తయారీలో కూడా వాడుతుంటారు. ఇది తినడానికి చాలా రుచిగా కూడా ఉంటాయి. ఎండు కొబ్బరిని ఉపయోగించడం వల్ల ఆహారం రుచి పెరగడమే కాకుండా, దాని వినియోగం ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరం అంటున్నారు నిపుణులు. ఎండుకొబ్బరిలో ప్రొటీన్లు, విటమిన్లు, ఐరన్, కాల్షియం, మాంగనీస్, సెలీనియం, కాపర్, ఫాస్పరస్, పొటాషియం, మెగ్నీషియం వంటి మూలకాలు ఉంటాయి. అంతే కాకుండా ఎండు కొబ్బరిలో యాంటీ ఆక్సిడెంట్ గుణాలు కూడా ఉన్నాయి. అయితే ఎండు కొబ్బరి తినడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నప్పటికీ, కొన్ని నష్టాలు కూడా ఉన్నాయి. కాబట్టి ఎండు కొబ్బరి వల్ల కలిగే లాభనష్టాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.. రుచి కోసం ఎండు కొబ్బరి తినడం వల్ల మనకు అనేక ప్రయోజనాలు లభిస్తుండగా, ఏదైనా తీపి లేదా కూరగాయలలో ఎండు కొబ్బరిని కలుపుకుంటే, దాని రుచి మరింత పెరుగుతుంది. ఎండు కొబ్బరిని తీసుకోవడం వల్ల రోగనిరోధక వ్యవస్థ బలపడుతుంది. అనేక ఇతర వ్యాధులు కూడా నయమవుతాయి. ఇందులో ఉండే గుణాలు దీర్ఘకాలిక వ్యాధుల నుంచి ఉపశమనం కలిగించడమే కాకుండా శరీరంలోని కొలెస్ట్రాల్ ను కూడా సులభంగా తగ్గిస్తాయి. కాబట్టి తరచుగా అనారోగ్య సమస్యలతో బాధపడేవారు తప్పకుండా ఎండుకొబ్బరిని ఆహారంలో తీసుకోవాలి. ఎండు కొబ్బరి తినడం వల్ల మన మెదడుకు పదును పెట్టడంతోపాటు జ్ఞాపకశక్తి పెరుగుతుంది. అదే సమయంలో మన హృదయాన్ని బలపరుస్తుంది. కొబ్బరిని పొడి లేదా తడి రూపంలో తినడం వల్ల మన జుట్టుకు చాలా మేలు జరుగుతుంది. ఎండు కొబ్బరిని తినడం వల్ల మన జుట్టు రాలడం ఆగిపోతుంది. క్రమంగా కొత్త జుట్టు పెరిగేలా చేస్తుంది. పైగా మీ కేశాలు నల్లటి రంగులో నిగనిగలాడుతుంది. అంతేకాదు.. ఎముకలకు కూడా మేలు చేస్తుంది. ఎండు కొబ్బరి తినడం వల్ల మన ఎముకలకు బలం చేకూరడంతో పాటు వాటిలోని పగుళ్ల శబ్దం కూడా ఆగుతుంది. ఎండు కొబ్బరి తినడం తలనొప్పితో బాధపడేవారికి చాలా మేలు చేస్తుంది. ఎండు కొబ్బరి తింటే మన శరీరానికి బలం చేకూరుతుంది. ఎండు కొబ్బరిని తీసుకోవడం వల్ల రక్తహీనత సమస్య నుండి ఉపశమనం లభిస్తుంది. ఎందుకంటే ఎండు కొబ్బరిలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. అందువల్ల, మీరు ఎండు కొబ్బరిని తీసుకుంటే, అది శరీరంలో హిమోగ్లోబిన్ స్థాయిని పెంచుతుంది. దీని వల్ల రక్తం లేకపోవడం పోతుంది. ఎండు కొబ్బరిని తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఎందుకంటే ఎండు కొబ్బరిలో యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఉంటాయి. అందువల్ల, మీరు ఎండు కొబ్బరిని తీసుకుంటే, అది మీ రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. దీని వల్ల మీరు ఎలాంటి వైరల్ ఇన్ఫెక్షన్‌ను చాలా వరకు నివారించవచ్చు. ఎండిన కొబ్బరిని తీసుకోవడం గుండెకు చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. ఎండు కొబ్బరిని రోజూ తీసుకుంటే గుండె ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే, ఎండు కొబ్బరి శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలను మెరుగ్గా ఉంచడంలో సహాయపడుతుంది. ఎందుకంటే ఇందులో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఎండు కొబ్బరిని ఎక్కువ పరిమాణంలో తీసుకోవడం వల్ల బరువు పెరుగుతారు. కాబట్టి బరువు తగ్గాలనుకునే వారు కొబ్బరిని ఎక్కువ మోతాదులో తినకూడదు. ఎండు కొబ్బరిని తీసుకోవడం వల్ల క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఎందుకంటే ఎండు కొబ్బరిలో చాలా పోషకాలు ఉంటాయి. అందువల్ల, మీరు దీనిని తీసుకుంటే, ఇది రొమ్ము క్యాన్సర్ మరియు ప్రోస్టేట్ క్యాన్సర్ కణాలు ఏర్పడకుండా నిరోధించవచ్చు. ఎండు కొబ్బరిని ఎక్కువ పరిమాణంలో తీసుకోవడం వల్ల కడుపు సంబంధిత సమస్యలు వస్తాయి. మీరు దానిని ఎక్కువగా తీసుకుంటే, వాంతులు, కడుపు నొప్పికి కారణం కావచ్చు. ఎండిన కొబ్బరిని అధికంగా తీసుకోవడం మధుమేహ రోగులకు మంచికాదంటున్నారు. ఎందుకంటే కొబ్బరిలో చాలా చక్కెర ఉంటుంది. కాబట్టి దీన్ని తీసుకోవడం వల్ల షుగర్ లెవల్స్ పెరుగుతాయి.



## కొవ్వే కదా అని లైట్ తీసుకోకండి.. తేడా కొడితే మీ పని అంతేనట.. బీకేర్‌ఫుల్..



కొలెస్ట్రాల్ సమస్య ఇప్పుడు ప్రతీ ఇంట్లో కూడా పట్టిపీడిస్తోంది. అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు ఈ సమస్యకు ప్రధాన కారణం.. బయటి ఆహారం ఎంత ఎక్కువగా తీసుకుంటే అంత చెడ్డ కొలెస్ట్రాల్ ఉంటుంది. ప్రతీరోజూ వ్యాయామం చేయకపోతే ప్రమాదం ఎక్కువ అవుతుంది. అయితే, మీ జీవక్రియ బాగా ఉంటే, కొలెస్ట్రాల్ స్థాయిల గురించి పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. కానీ చెడు కొలెస్ట్రాల్ లెవెల్స్ ఒక్కసారిగా పెరిగితే ప్రమాదం కొనితెచ్చుకున్నట్లే.. చెడు కొలెస్ట్రాల్ స్థాయి పెరిగినప్పుడు, అది రక్తనాళాల్లో పేరుకుపోతుంది. దీని వల్ల రక్తనాళాలు ఇరుకుగా మారి రక్తప్రసరణకు ఆటంకం ఏర్పడుతుంది. ఇది రక్తపోటు, గుండె జబ్బులు ప్రమాదాన్ని పెంచుతుంది. అధిక కొలెస్ట్రాల్ గుండె జబ్బుల ప్రమాదాన్ని రెట్టింపు చేస్తుంది. చెడు కొలెస్ట్రాల్ అధిక స్థాయిలు ఏ సమయంలోనైనా గుండె సమస్యలకు దారితీస్తుంది. కానీ చాలా తక్కువ మందికి అధిక కొలెస్ట్రాల్, దాని ప్రభావాల గురించి తెలుసు.. అందుకే గుండెపోటు, పక్షవాతం లాంటి ప్రమాదకర వ్యాధులకు దూరంగా ఉండాలంటే.. కొలెస్ట్రాల్ స్థాయులను తగ్గించుకోవాలి. అధిక కొలెస్ట్రాల్ లక్షణాలు: కొలెస్ట్రాల్ స్థాయి పెరిగినప్పుడు, హృదయ స్పందన రేటు పెరుగుతుంది. కొంచెం గట్టిగా నడిచినా, మెట్లు ఎక్కినా ఊపిరి పీల్చుకునేందుకు ఆయాసంతో ఇబ్బంది పడాల్సి వస్తుంది. ఇలాంటి సమయంలో చాలా మందికి శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉంటుంది. కళ్ల కింద ఉబ్బడం కొలెస్ట్రాల్ లక్షణం. కొన్నిసార్లు పసుపు రంగు మచ్చల్లాంటివి కళ్ళపై కనిపిస్తాయి. ఇది హై కొలెస్ట్రాల్ లక్షణం కూడా కొలెస్ట్రాల్ స్థాయి పెరిగితే శరీరంలో రక్త ప్రసరణకు ఆటంకం ఏర్పడుతుంది. ఒక్కసారిగా నరాలు మొద్దుబారిపోతాయి. ఆ సమయంలో కాళ్లకు చలనం కూడా అనిపించదు.. ఛాతీ నొప్పి, ఛాతీలో ఒత్తిడి, అసౌకర్యం కొలెస్ట్రాల్ పెరిగిన లక్షణాలు. ధమనులలో కొలెస్ట్రాల్ పేరుకుపోవడం వల్ల అడ్డంకులు ఏర్పడతాయి. దీనివల్ల గుండె జబ్బులు పెరుగుతాయి. కొలెస్ట్రాల్ వల్ల కూడా అధిక రక్తపోటు రావచ్చు. అధిక రక్త కొలెస్ట్రాల్ స్థాయిలు ధమనులపై ఒత్తిడిని కలిగిస్తాయి. దీని కారణంగా, రక్త ప్రసరణ చెదిరిపోతుంది.. రక్తపోటు పెరుగుతుంది. కొలెస్ట్రాల్ వల్ల దృష్టి మసకబారుతుంది. కళ్లు దెబ్బతింటాయి. అందుకే.. ఇలాంటి పరిస్థితిని తెచ్చుకోవద్దంటున్నారు ఆరోగ్య నిపుణులు.. కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచుకునే మార్గాలు.. కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి తినడం, మద్యం త్రాగటం నియంత్రించాలి. వీధి ఆహారాన్ని తరచుగా తినవద్దు. నూనె, కొవ్వు రహిత ఆహారానికి దూరంగా ఉండాలి. కూరగాయలు, ధాన్యాలు, గింజలు, పండ్లు, చేపలు మొదలైన వాటిని ఎక్కువగా తినండి. తినడం, త్రాగడంతో పాటు, క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి. తగినంత నిద్ర పొందండి, ఒత్తిడిని తగ్గించుకోండి. ప్రతి 3 నెలలకు రక్త పరీక్ష చేయడం ద్వారా కొలెస్ట్రాల్ స్థాయిలను తనిఖీ చేయండి. ఇవన్నీ కొలెస్ట్రాల్ స్థాయిలను అదుపులో ఉంచుతాయి..

## ఇంత చిన్న వెల్లుల్లి ఏం చేస్తుందనుకుంటే పొరపాటే..! ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఇలా తింటే..

## ఎన్నో రోగాలకు దివ్యౌషధం..!!

అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలిగించే ఆహార పదార్థాలలో వెల్లుల్లి ఒకటి. వెల్లుల్లిలో విటమిన్లు సి, కె, ఫోలేట్, మాంగనీస్, సెలీనియం, ఫైబర్, ఐరన్, కాల్షియం, ఫాస్పరస్, కాపర్, పొటాషియం వంటి యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. విటమిన్ సి, ఇతర యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే వెల్లుల్లి రసాన్ని ఉదయాన్నే పరగడుపున తాగితే రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో వెల్లుల్లి రసం తాగితే ఎన్నో అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చునని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. జీర్ణ సమస్యలు రాకుండా ఉండాలంటే వెల్లుల్లిని ఆహారంలో చేర్చుకోవడం మంచిది. వెల్లుల్లి రసం తాగడం వల్ల పొట్టలోని ఇన్ఫెక్షన్లు, గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలు రాకుండా కాపాడుతుంది. జీర్ణ సంబంధిత సమస్యలను దూరం చేస్తుంది. ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలకు చెక్ పెడుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో వెల్లుల్లి రసం తాగడం వల్ల శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ కూడా అదుపులో ఉంటుంది. వెల్లుల్లిలోని అల్లిసిన్ దీనికి సహాయపడుతుంది. అధిక కొలెస్ట్రాల్ తో బాధపడేవారు ఉదయాన్నే బ్రేక్ ఫాస్ట్ సమయంలో వెల్లుల్లి రసం తాగాలి. ఇది చెడు కొలెస్ట్రాల్‌తో పోరాడి టాక్సిన్స్ ను బయటకు పంపిస్తుంది. వెల్లుల్లి రసం తాగడం వల్ల గుండె ఆరోగ్యానికి మంచిది. రోజూ వెల్లుల్లి రసం తీసుకుంటే గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె సంబంధిత వ్యాధులు దూరం అవుతాయి. ఇవి రక్తపోటును తగ్గించడానికి, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. వెల్లుల్లి శ్వాసకోశసమస్యలనుండికూడాఉపశమనంకలిగిస్తుంది.వెల్లుల్లిలోఉండే యాంటీబ్యాక్టీరియల్ భాగాలు దీనికి సహాయపడతాయి. ఉదయాన్నే వెల్లుల్లి రసాన్ని తాగడం వల్ల ఇన్ఫెక్షన్లు, వ్యాధులు దూరం అవుతాయి. ఇమ్యూనిటీ పెరుగుతుంది. వెల్లుల్లి కాలేయ ఆరోగ్యానికి కూడా మంచిది. కాలేయం, మూత్రపిండాలు, రక్తప్రవాహానికి అద్భుతమై డిటాక్స్ ఫైయర్ గా పనిచేస్తుంది. మెదడు పనితీరును రక్షిస్తుంది. జ్ఞాపకశక్తి, దృష్టి మెరుగుపరుస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే వెల్లుల్లిని తినడం వల్ల కొన్ని రకాల క్యాన్సర్‌ల రిస్క్ తగ్గుతుంది. బరువు తగ్గడానికి వెల్లుల్లి రసాన్ని కూడా ఆహారంలో చేర్చుకోవచ్చు. శరీరంలోని అనవసరమైన క్యాలరీలను కరిగించడంలో ఇవి మేలు చేస్తాయి. వెల్లుల్లి రసం బరువును తగ్గించడంలో సహాయపడుతుంది. యాంటీ ఆక్సిడెంట్లు ఉండే వెల్లుల్లి రసం తాగడం వల్ల మెదడు ఆరోగ్యానికి కూడా మంచిది. విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే వెల్లుల్లి రసం తాగడం వల్ల చర్మ ఆరోగ్యానికి కూడా మంచిది. చర్మ ఆరోగ్యానికి కూడా వెల్లుల్లి తోడ్పడుతుంది. మొటిమలను, మంటను తగ్గిస్తుంది.



## ఫ్రిజ్‌లో ఉంచిన ఆహారాన్ని ఎన్ని గంటల తర్వాత తినకూడదు?



బిజీగా ఉన్న నగర జీవితంలో ఆకలితో ఉన్నప్పుడు తాజా ఆహారాన్ని తయారు చేయడం సాధ్యం కాదు. అయితే ఆహారం త్వరగా చెడిపోకుండా ఉండేందుకు, ఎక్కువ సేపు పాడైపోకుండా ఉండేందుకు ఆహారాన్ని తయారు చేసి ఫ్రిజ్‌లో పెట్టే వారు చాలా మందే ఉన్నారు. సమయాన్ని ఆదా చేయడానికి రిఫ్రిజిరేటర్‌లో నిల్వ చేస్తారు. రిఫ్రిజిరేటర్‌లో మిగిలిపోయిన వాటిని నిల్వ చేయడం ఉద్దేశ్యం ఆహారం వృధా కాకుండా నిరోధించడం లేదా సమయాన్ని ఆదా చేయడం. ఫ్రిజ్‌లో ఉంచిన ఆహారం పాడైపోకుండా కాపాడుతుంది. గడ్డకట్టడం ఉద్దేశ్యం ఏమిటంటే, కూరగాయలు, పండ్లు పాడవకుండా నిరోధించడం ద్వారా ఎక్కువ కాలం తాజాగా ఉంచడం. కానీ అన్ని ఆహారాలు ఎక్కువ కాలం ఉండవు. అందుకే రిఫ్రిజిరేటర్‌లో ఉంచిన ఆహారం, పండ్లు, కూరగాయలు ఎంత సమయం తర్వాత తినకూడదో తెలుసుకుందాం. రిఫ్రిజిరేటర్‌లో ఉంచిన వండిన అన్నం 1 రోజులోపు తినాలి. మీరు వండిన ఆహారాన్ని రిఫ్రిజిరేటర్‌లో ఉంచినట్లయితే అది తక్కువ సమయంలో దాని పోషక విలువలను కోల్పోతుంది. అయితే ఆయుర్వేదం ప్రకారం, అన్ని వండిన ఆహారం కేవలం 6 గంటల పాటు పోషకాహారాన్ని అందిస్తుంది. ఆ తర్వాత దానిలోని పోషకాలు కోల్పోతాయి. మీరు గోధుమ రోటీని రిఫ్రిజిరేటర్‌లో ఉంచినట్లయితే, అది రోటీని తయారు చేసిన 12 నుండి 14 గంటలలోపు తినాలి. అలా చేయకపోతే, అందులో ఉన్న పోషకాలు పోతాయి. ఎక్కువసేపు ఫ్రిజ్‌లో ఉంచిన బ్రెడ్‌ను తిన్నట్లయితే మీకు కడుపు నొప్పిని కూడా వస్తుంది మీరు మీ భోజనంలో మిగిలిపోయిన పప్పును చెడిపోకుండా ఉండటానికి మీరు ఫ్రిజ్‌లో ఉంచినట్లయితే, దానిని 2 రోజులలోపు తినండి. రిఫ్రిజిరేటర్‌లో నిల్వ ఉంచిన పప్పును 2 రోజుల తర్వాత తింటే, కడుపులో గ్యాస్ ఉత్పత్తి ప్రారంభమవుతుంది. చాలా సార్లు మనం ఫ్రిజ్‌లో ఒక వారం పాటు పండ్లు, కూరగాయలను నిల్వ చేస్తాము. అయితే ఎక్కువ కాలం పాటు ఫ్రిజ్‌లో ఉంచిన కూరగాయలు, పండ్లు వాటి పోషక విలువలను కోల్పోతాయి. వాటిని తినడం వల్ల మీకు మంచి కంటే హాని ఎక్కువ. కూరగాయలు, పండ్లు కోయకుండా 3 నుండి 4 రోజులు ఉంచవచ్చు. అంతకంటే ఎక్కువ రోజులు ఉంచకూడదని నిపుణులు సూచిస్తున్నారు. మీరు తరిగిన పండ్లను శీతలీకరించినట్లయితే, అది 6 గంటలలోపు తినాలి. లేకుంటే అది మీ అనారోగ్యానికి కారణమవుతుంది. బియ్యం, పప్పు, రోటీ లేదా రోటీ పిండి వంటి ఏదైనా రిఫ్రిజిరేటర్‌లో ఉంచిన తర్వాత అన్ని వస్తువులను పూర్తిగా పాత్రతో కప్పి, వండిన ఆహారాన్ని 24 గంటల్లోపు తినాలి.

## ఈ గింజాలు ఆరోగ్యానికి వరం కంటే ఎక్కువ..! రోజూ తింటే రోగాలు మాయం.. మెరిసే, అందమైన చర్మం మీ సొంతం..!!



జాక్‌ఫ్రూట్ లాగానే జాక్‌ఫ్రూట్ విత్తనాలను తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. జాక్‌ఫ్రూట్ గింజల్లో ఐరన్, కాల్షియం, కాపర్, పొటాషియం వంటి అంశాలు ఉంటాయి. ఇవి అనేక వ్యాధులను నయం చేయడంలో సహాయపడతాయి. జాక్‌ఫ్రూట్ గింజలలో రిబోఫ్లావిన్, థయామిన్ కూడా ఉన్నాయి. ఇవి కళ్ళు, చర్మం, జుట్టుకు మేలు చేస్తాయి. అనేక పోషకాలు పుష్కలంగా ఉన్న పనస గింజలు జీర్ణవ్యవస్థను మెరుగుపరచడంలో సహాయపడతాయి. రక్తహీనతను అధిగమించడంలో జాక్‌ఫ్రూట్ గింజలు కూడా ప్రయోజనకరంగా పరిగణించబడతాయి. కావున, జాక్‌ఫ్రూట్ విత్తనాలను ఖచ్చితంగా తినండి. రక్తహీనతను అధిగమించడానికి జాక్‌ఫ్రూట్ విత్తనాలను తీసుకోవడం ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. ఎందుకంటే జాక్‌ఫ్రూట్ గింజలు ఇనుముకు మంచి మూలం. జాక్‌ఫ్రూట్ గింజలను తీసుకోవడం వల్ల శరీరంలో ఐరన్ పరిమాణం పెరుగుతుంది. ఇది రక్తహీనతను దూరం చేస్తుంది. జాక్‌ఫ్రూట్ గింజల్లో మంచి మొత్తంలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. జాక్‌ఫ్రూట్ గింజలను తీసుకోవడం కళ్ళకు చాలా ప్రయోజనకరం అంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఎందుకంటే జాక్‌ఫ్రూట్ గింజల్లో విటమిన్ ఎ గుణాలు పుష్కలంగా ఉన్నాయి. ఇది కంటి చూపును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. అందువల్ల, కంటి చూపును మెరుగుపరచడానికి, మీరు తప్పనిసరిగా జాక్‌ఫ్రూట్ గింజలను తినాలి. రోగ నిరోధక శక్తిని పెంచడంలో జాక్‌ఫ్రూట్ విత్తనాలను తీసుకోవడం చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. ఎందుకంటే జాక్‌ఫ్రూట్ సీడ్స్‌లో యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేసే విటమిన్ సి గుణాలు ఉంటాయి. దీని కారణంగా రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో సహాయపడుతుంది. బూస్ట్ జాక్‌ఫ్రూట్ గింజల్లో కార్బోహైడ్రేట్లు మరియు విటమిన్ బి కాంప్లెక్స్ ఉంటాయి. ఇవి మీ ఆహారాన్ని శక్తిగా మార్చడంలో మరియు ఆరోగ్యకరమైన జీవక్రియను పెంచడంలో సహాయపడతాయి. జాక్‌ఫ్రూట్ గింజలను తీసుకోవడం జీర్ణవ్యవస్థకు చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. ఎందుకంటే జాక్‌ఫ్రూట్ గింజల్లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. జాక్‌ఫ్రూట్ గింజలను తీసుకోవడం ద్వారా మలబద్ధకం, కడుపు సంబంధిత సమస్యలు నయమవుతాయి.

## మధుమేహుల ఆరోగ్యంపై సబ్జా గింజల మ్యాజిక్..లాభాలు మామూలుగా లేవుగా!!

జీవనశైలి సరిగ్గా లేకపోతే, శరీరంలో అనేక వ్యాధులు రావడం ప్రారంభమవుతాయి. అలసట, అనారోగ్యం ఒక వ్యక్తిని ఒత్తిడికి గురి చేస్తుంది. చెడు ఆహారపు అలవాట్లు, అస్తవ్యస్థమైన జీవనశైలి కారణంగా అనేక రోగాలు ప్రజలను వెంటాడుతున్నాయి. ప్రస్తుతం చాలా మంది ప్రజలు మధుమేహం, మలబద్ధకం వంటి ఆరోగ్య సంబంధిత సమస్యలను ఎదుర్కొంటున్నారు. మధుమేహం రావడం సర్వసాధారణం. నీరు, ఫైబర్ లేకపోవడం వల్ల మలబద్ధకం సమస్య ఏర్పడుతుంది. ఇటువంటి సమస్యలను తగ్గించడానికి లేదా ఉపశమనం పొందడానికి ఇంటి నివారణలు చక్కటి ఫలితాలను ఇస్తాయి. ఆయుర్వేదంలో చాలా ప్రయోజనకరంగా భావించే సబ్జా గింజలతో మధుమేహం, మలబద్ధకాన్ని ఎలా నివారించవచ్చో తెలుసుకుందాం.. మధుమేహం నయం కాదు. అయితే, కొన్ని ఇంటి చిట్కాలు, ఆయుర్వేద ఔషధాలు తీసుకోవడం వల్ల బ్లడ్ షుగర్‌ను అదుపులో ఉంచుకోవచ్చు. సబ్జా విత్తనాల్లో ప్రోటీన్, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు, కార్బోహైడ్రేట్లు పుష్కలంగా ఉన్నాయి. మీరు తరచుగా మలబద్ధకంతో బాధపడుతుంటే, ప్రతిరోజూ సబ్జా గింజలను తినండి. ఇందులో పీచు పుష్కలంగా ఉండి మలబద్ధకాన్ని దూరం చేస్తుంది. మధుమేహంతో బాధపడేవారు సబ్జా గింజలను తీసుకోవచ్చు. వీటిని మీరు తాగే నీళ్లలో నానబెట్టుకుని తాగటం ఉత్తమం. ఖాళీ కడుపుతో ఈ నీటిని తాగటం వల్ల ఫలితం ఉంటుంది. శరీరంలోని బ్లడ్ షుగర్ లెవెల్‌ను కంట్రోల్‌లో ఉంచడంలో సహాయపడుతుంది. తక్కువ నీరు త్రాగడం, సరైన జీవనశైలి కారణంగా యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్ వస్తుంది. సబ్జా గింజలు వీలైనంత ఎక్కువ నీరు త్రాగడమే కాకుండా మూత్రనాళ ఇన్ఫెక్షన్లను కూడా నయం చేస్తాయి.

# నిమిషాల్లో రూ. 1లక్ష విత్ డ్రా..
# పీఎఫ్ ఖాతాదారులు చేయాల్సిందిదే..

ప్రావిడెంట్ ఫండ్(పీఎఫ్) ఖాతా ప్రతి ఉద్యోగికి ఉంటుంది. ఇది పదవీవిరమణ తర్వాత జీవితానికి ఉపయోగపడేలా రూపొందించిన స్కీమ్. దీనిని కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఎంప్లాయీ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్(ఈపీఎఫ్ఓ) నిర్వహిస్తుంది. ప్రతి నెలా ఉద్యోగి నుంచి అలాగే తను పనిచేసే కంపెనీ నుంచి కొంత భాగం దానిలో జమవుతుంది. సాధారణంగా దీనిలో మొత్తాన్ని పదవీవిరమణ తర్వాత తీసుకోవాల్సి ఉంటుంది. అయితే కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో ఎంప్లాయీ కంట్రిబ్యూషన్ నుంచి కొంత మొత్తాన్ని తీసుకునే వీలుంటుంది. వైద్య చికిత్స, వివాహాలు, విద్య, గృహ రుణాలు, గృహ నిర్మాణ ఖర్చులు వంటి నిర్దిష్ట ఆర్థిక అవసరాలకు దీని నుంచి నగదును ముందస్తుగా ఉపసంహరించుకునే వీలుంటుంది. అయితే ఎక్కువ శాతం మెడికల్ ఎమర్జెన్సీ వచ్చిన సమయంలోనే దీని నగదు విత్ డ్రా చేసేందుకు ఖాతాదారులు మొగ్గుచూపుతున్నారు. ఈ క్రమంలో అత్యవసర చికిత్సల వేళ పీఎఫ్ నుంచి నగదు ఎలా విత్ డ్రా చేసుకోవచ్చు? తెలియాలంటే ఈ కథనం .. మెడికల్ ఎమర్జెన్సీ వేళ పీఎఫ్ ఉపసంహరణ.. వైద్యపరమైన అత్యవసర పరిస్థితులు లేదా ప్రాణాంతక పరిస్థితుల కారణంగా ఆస్పత్రిలో చేరిన సందర్భంలో,



ఈపీఎఫ్ఓ ??సభ్యులు రూ. 1 లక్ష వరకు విత్‌డ్రా చేసుకోవచ్చు. గతంలో ఈ అడ్వాన్స్ తీసుకోవాలంటే ఆస్పత్రి నుంచి ఎస్టిమేషన్ సమర్పించాల్సి వచ్చేది. అయితే ఇప్పుడు ఎటువంటి డాక్యుమెంటేషన్ అవసరం లేకుండానే రూ. లక్ష ఏక మొత్తంలో మెడికల్ అడ్వాన్స్ మంజూరు చేస్తున్నారు. ఎందుకంటే ప్రాణాంతకమైన అనారోగ్యాల విషయంలో, రోగిని అతని/ఆమె ప్రాణాలను కాపాడేందుకు అత్యవసర పరిస్థితుల్లో వెంటనే ఆసుపత్రిలో చేర్చడం తప్పనిసరి అని, అటువంటి తీవ్రమైన పరిస్థితుల్లో ఆసుపత్రి నుంచి అంచనాను పొందడం సాధ్యం కాదని ఈపీఎఫ్ఓఈ నిర్ణయం తీసుకుంది. కొన్ని షరతులు ఉన్నాయి.. అయితే ఏక మొత్తంలో రూ. లక్ష విత్ డ్రా చేసే సమయంలో వ్యాధి చికిత్సకు సంబంధించి ఈఎస్ఐసీ లేదా సీజీహెచ్ఎస్ ఎంప్యానెల్డ్ హాస్పిటల్ వంటి ప్రభుత్వ లేదా ప్రభుత్వ రంగ విభాగంలో చేరిన వారు ఉపసంహరణలు చేయవచ్చు. ప్రైవేట్ ఆసుపత్రి విషయంలో మాత్రం ఈపీఎఫ్ఓ ప్రాథమికంగా కొన్ని అంశాలు తనిఖీ చేసి అడ్వాన్స్ ఇవ్వవచ్చా లేదా అనేది నిర్ణయిస్తారు. ఈపీఎఫ్ అడ్వాన్స్ క్లెయిమ్ ఇలా.. ఈపీఎఫ్ఓ పోర్టల్‌కి వెళ్లండి. మీ యూనివర్సల్ అకౌంట్ నంబర్ పాస్‌వర్డ్‌ని నమోదు చేయండి. లాగిన్ చేయడానికి క్యాప్చా కోడ్‌ను టైప్ చేయండి. మీకు ఓపెన్ అయిన పేజీలో మీ బ్యాంక్ ఖాతా సమాచారాన్ని నమోదు చేసి, కొనసాగించడానికి "వ్యాలిడేట్" ఎంచుకోండి. ఈ సమాచారం మీ పీఎఫ్ ఖాతాకు లింక్ అవుతుంది. ఇప్పుడు, నిబంధనలు, షరతులను అంగీకరించడానికి "ఎస్"పై క్లిక్ చేయండి. ఆ తర్వాత "ఆన్‌లైన్ సర్వీసెస్" లింక్‌ని క్లిక్ చేసి, అనారోగ్యం కోసం క్లెయిమ్ ఫారమ్-31ని ఎంచుకోండి దీని తర్వాత, 'ప్రొసీడ్ ఫర్ ఆన్‌లైన్ క్లెయిమ్'పై క్లిక్ చేయండి. రోగి ఆస్పత్రి నుండి డిశ్చార్జ్ అయినట్లయితే, పీఎఫ్ ఉపసంహరణ సౌకర్యాన్ని పొందేందుకు ఒక ఉద్యోగి తప్పనిసరిగా 45 రోజులలోపు మెడికల్ బిల్లులను ఈపీఎఫ్ఓకి సమర్పించాలి. ప్రాసెస్ చేసిన తర్వాత, క్లెయిమ్ ఆమోదం కోసం యజమానికి ఇది వెళ్తుంది. సబ్‌స్క్రైబర్‌లు 'ఆన్‌లైన్ సర్వీస్' విభాగంలో 'క్లెయిమ్ స్టేటస్' ఎంపికను ఎంచుకోవడం ద్వారా మీ క్లెయిమ్ స్థితిని పర్యవేక్షించవచ్చు.

## ఏజెంట్లతో జాగ్రత్త సుమా? పెట్టుబడి పెట్టేముందు ఈ విషయాలు తెలుసుకోకపోతే నష్టపోతారు..

పెట్టుబడి పథకాలు మార్కెట్లో చాలానే ఉంటాయి. వాటిల్లో బెస్ట్ ఎంపిక చేసుకోవడం, దానిలో పెట్టుబడి పెట్టడం అనుకున్నంత సులభం కాదు. జాతీయ స్థాయిలో చాలా పథకాలు మనకు అందుబాటులో ఉంటాయి. వాటిని నేషనల్ సేవింగ్స్ స్కీమ్స్(ఎన్ఎస్ఎస్) అని పిలుస్తారు. వీటిల్లో పెట్టుబడి పెట్టేందుకు కొంత మంది ఏజెంట్ల ఆశ్రయిస్తారు. వారి ద్వారా తమ పెట్టుబడులను డైవర్సిఫై చేస్తుంటారు. అయితే మీ ఆర్థిక లక్ష్యాలను చేరుకోడానికి మీరు చేసే ఈ ప్రయత్నంలో మీరు విజయం సాధించాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి.. ముఖ్యంగా ఏజెంట్ ద్వారా పెట్టుబడులు పెట్టే వారు ఈ విషయాన్ని తప్పక తెలుసుకోవాలి. అందుకే నేషనల్ సేవింగ్స్ ఇన్‌స్టిట్యూట్ వెబ్ సైట్ లో అందుబాటులో ఉన్న టాప్ సేవింగ్స్ స్కీమ్స్, ఏజెంట్ ద్వారా వాటిల్లో పెట్టుబడులు పేట్టేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. నేషనల్ సేవింగ్స్ స్కీమ్స్ రకాలు ఇవి.. నేషనల్ సేవింగ్స్ ఇన్‌స్టిట్యూట్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం, నేషనల్ సేవింగ్స్ స్కీమ్‌లలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న పథకాలు ఇవి.. పోస్ట్ ఆఫీస్ సేవింగ్ అకౌంట్ నేషనల్ సేవింగ్ రికరింగ్ డిపాజిట్ అకౌంట్ నేషనల్ సేవింగ్ టైమ్ డిపాజిట్ అకౌంట్ జాతీయ పొదుపు నెలవారీ ఆదాయ ఖాతా సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ కిసాన్ వికాస్ పత్ర పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ అకౌంట్ సుకన్య సమృద్ధి ఖాతా మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్ 2023 వీటిల్లో పెట్టుబడులు పెట్టేందుకు మీకు అధీకృత ఏజెంట్లు మీకు సహాయం చేస్తారు. అయితే వారిపై పూర్తిగా ఆధారపడటం మంచిది కాదు. ఏదైనా నిర్ణయాలు తీసుకునే ముందు మీ పరిశోధన చేయండి లేదా ఆర్థిక సలహాదారుని సంప్రదించండి నేషనల్ స్మాల్ సేవింగ్స్ స్కీమ్స్ లో ఏదైనా ఖాతా ను మీరు వ్యక్తిగతంగా పోస్టాఫీసు/బ్యాంక్ బ్రాంచ్‌ను సందర్శించడం ద్వారా డబ్బును స్వయంగా జమ చేయవచ్చు. కిసాన్ వికాస్ పత్ర, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, సుకన్య సమృద్ధి ఖాతా వంటి నిర్దిష్ట పథకాలకు ఆన్‌లైన్ డిపాజిట్లు చేసే సౌకర్యం కూడా అందుబాటులో ఉంది. ఇప్పుడు ఏజెంట్ల ద్వారా పెట్టుబడి పెట్టే ముందు చేయాల్సిన, చేయకూడని అంశాలను పరిశీలిద్దాం. మొదటిగా ఏజెంట్ల సర్టిఫికెట్ ఆఫ్ అథారిటీ, ఏజెన్సీ చెల్లుబాటు తేదీని తనిఖీ చేయడం ద్వారా అధీకృత ఏజెంట్ల గుర్తింపును తెలుసుకోండి. దరఖాస్తు ఫారమ్‌ను మీరే పూరించండి. అయితే, ఏజెంట్ సహాయం/మార్గనిర్దేశం పొందవచ్చు. ఖాతా తెరవడం లేదా డిపాజిట్ చేయడం కోసం ఏజెంట్‌కు డబ్బు/పరికరాలు, పత్రాలను అందజేసేటప్పుడు ఏజెంట్ పూర్తి చేసిన అధీకృత రసీదులను అడగండి. ఈ రసీదు పుస్తకాలను ప్రభుత్వం ఏజెంట్లకు సరఫరా చేస్తుంది. ఖాతా మెచ్యూరిటీ అయ్యే వరకు కౌంటర్‌ఫాయిల్‌లను భద్రపరచండి. రసీదు



ఇవ్వడానికి ఏజెంట్ తిరస్కరిస్తే ఆ విషయాన్ని పోస్టల్/జిల్లా అధికారులకు నివేదించండి. పెట్టుబడి పెట్టిన తేదీ నుంచి 10 రోజులలోపు ఏజెంట్ నుంచి పాస్‌బుక్ అందినట్లు నిర్ధారించుకోండి. పెట్టుబడి పెట్టిన తేదీ నుంచి 10 రోజులలోపు ఏజెంట్ నుంచి పాస్‌బుక్ అందని పక్షంలో, అపాయింటింగ్ అథారిటీకి ఫిర్యాదు చేయండిబీ ప్రాంతీయ డైరెక్టర్, నేషనల్ సేవింగ్స్ ఇన్స్టిట్యూట్‌బీ పోస్ట్‌మాస్టర్ కు ఫిర్యాదు చేయొచ్చు. పాస్‌బుక్‌లో పేర్కొన్న మొత్తం, తేదీ, స్టాంపు, సంతకం మొదలైన వాటి కచ్చితత్వాన్ని ఎప్పటికప్పుడు సంబంధిత పోస్టాఫీసు నుంచి ధ్రువీకరించుకోండి. అనధికార వ్యక్తికి నగదును అందజేయవద్దు లేదా ఏజెంట్‌కు అనుకూలంగా చెక్కును జారీ చేయవద్దు. రూ. 10,000, అంతకంటే ఎక్కువ పెట్టుబడులకుబీ సంబంధిత పోస్ట్‌మాస్టర్‌కు అనుకూలంగా మాత్రమే చెక్కును జారీ చేయండి. మెచ్యూరిటీకి ముందు ఉపసంహరణ ఫారమ్‌ను పూరించవద్దు/సంతకం చేయవద్దు.

## ఇకపై జొమాటోలో ఆ సేవలు కూడా.. పేటీఎంతో రూ. 2వేల కోట్ల ఢీల్..

ప్రముఖ ఫుడ్ డెలివరీ యాప్ జొమాటో తన సేవలను విస్తరిస్తోంది. కేవలం ఫుడ్ డెలివరీకి మాత్రమే పరిమితం కాకుండా ఇతర సేవలను సైతం యూజర్లకు అందిస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే జొమాటో యూపీఐ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చిన విషయం తెలిసిందే. జొమాటో నుంచి ఫుడ్ ఆర్డర్ చేసుకొని పేమెంట్ కోసం ఇతర పేమెంట్ ప్లాట్‌ఫామ్‌లను ఉపయోగించుకునే పనిలేకుండా నేరుగా జొమాటోలోనే పేమెంట్ చేసేందుకు గాను ఈ సేవలను తీసుకొచ్చినట్లు కంపెనీ ప్రకటించింది. ఇదిలా ఉంటే తాజాగా మరో కొత్త సర్వీస్‌ను జొమాటో పరిచయం చేసింది. జొమాటోలో ఇకపై టికెట్లు, ఈవెంట్ టికెట్లు బుక్ చేసుకునే అవకాశం కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా పేటీఎంతో జొమాటో ఢీల్ చేసుకుంది. పేటీఎంకు చెందిన మూవీ, ఈవెంట్స్ టికెటింగ్ వ్యాపారాలను కొనుగోలు చేయనున్నట్టు జొమాటో ఓ ప్రకటన విడుదల చేసింది. ఎంటర్‌టైన్‌మెంట్ సెగ్మెంట్‌లోనూ సత్తా చాటేందుకు జొమాటో ఈ నిర్ణయం తీసుకుంది. మూవీ, ఈవెంట్స్ టికెటింగ్ వ్యాపారాలను 244.2 మిలియన్ డాలర్లకు కొనుగోలు చేయనున్నట్లు జొమాటో ప్రకటించింది. మన కరెన్సీలో చెప్పాలంటే సుమారు రూ. 2వేల కోట్లకు పైమాటే. కాగా ప్రస్తుతం ఈ రంగంలో బుక్‌మై షో దూసుకుపోతున్న విషయం తెలిసిందే. అయితే లు, లైవ్ ఈవెంట్ల కోసం భారతదేశ ఆన్‌లైన్ టికెటింగ్ మార్కెట్‌లో పోటీనిచ్చేందుకే జొమాటో ఈ నిర్ణయం తీసుకుంది. టికెట్లను విక్రయించే 'టికెట్ న్యూ' ప్లాట్‌ఫామ్‌తో పాటు లైవ్ ఈవెంట్లకు టికెట్లను నిర్వహించే 'ఇన్‌సైడర్' ప్లాట్‌ఫామ్‌ని విక్రయించడం ద్వారా తన మార్కెట్ వాటాను పేటీఎం జొమాటోకు అప్పగించనుంది. ఈ కొనుగోలుతో వచ్చే రెండేళ్లలో నాన్ కోర్ వ్యాపారాల్లో ఆదాయం మూడు రెట్లు పెరుగుతుందని తమ షేర్ హోల్డర్స్‌కి లెటర్‌లో పేర్కొంది.




## ఉచితంగా నెట్‌ఫ్లిక్స్ సేవలు పొందే అవకాశం.. స్పెషల్ రీఛార్జ్ ప్లాన్స్

టెలికం కంపెనీల మధ్య నెలకొన్న పోటీ నేపథ్యంలో యూజర్లను ఆకర్షిస్తున్నాయి. ఇటీవల టెలికం కంపెనీలు రీఛార్జ్ ధరలను పెంచిన తర్వాత యూజర్లను అట్రాక్ట్ చేసే పనిలో పడ్డాయి. ఇందులో భాగంగానే రకరకాల ఆఫర్లను అందిస్తున్నాయి. ముఖ్యంగా ఓటీటీ ప్లాట్‌ఫామల వినియోగం పెరిగిన తర్వాత వారిని టార్గెట్ చేసుకొని రీఛార్జ్ ప్లాన్స్‌ను తీసుకొస్తున్నారు. ఇందులో భాగంగానే పలు టెలికం సంస్థలు నెట్‌ఫ్లిక్స్‌ను ఉచితంగా అందించే ప్లాన్స్‌ను అందిస్తున్నాయి. జియో, ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియాల్లో నెట్‌ఫ్లిక్స్ ఉచితంగా లభిస్తున్న కొన్ని బెస్ట్ రీఛార్జ్ ప్లాన్స్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. నెట్‌ఫ్లిక్స్ ఉచితంగా లభిస్తున్న రీఛార్జ్ ప్లాన్స్‌లో రూ. 1299 ఒకటి. ఈ ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకుంటే నెట్‌ఫ్లిక్స్‌ను ఉచింగా యాక్సెక్ చేసుకోవచ్చు. 84 రోజుల వ్యాలిడిటీ లభించే ఈ ప్లాన్ ద్వారా అన్‌లిమిటెడ్ కాల్స్ పొందొచ్చు. రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు పొందొచ్చు. మొత్తం 168 జీబీ డేటా పొందొచ్చు. రోజుకు 2 జీబీ డేటా పొందొచ్చు. ఇక జియో అందిస్తోన్న మరో బెస్ట్ రీఛార్జ్ ప్లాన్స్‌లో రూ. 1799 ఒకటి. ఈ ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకుంటే 84 రోజులు వ్యాలిడిటీ లభిస్తుంది. రోజూ 3 జీబీ డేటా పొందొచ్చు. అలాగే అన్‌లిమిటెడ్ కాల్స్, రోజుకు 100 ఉచిత ఎస్ఎంఎస్‌లతో పాటు నెట్‌ఫ్లిక్స్ ఉచితంగా యాక్సెస్ చేసుకోవచ్చు. నెట్ ఫ్లిక్స్ ఉచితంగా పొందేలా వొడాఫోన్ ఐడియా రూ. 1198 రీఛార్జ్ ప్లాన్‌ను అందిస్తోంది. ఈ ప్లాన్ మొత్తం 70 రోజుల పాటు 2 జీబీ డేటా పొందొచ్చు. మొత్తం 140 జీబీ పొందొచ్చు. అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్, రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు పొందొచ్చు. వొడాఫోన్ ఐడియా అందిస్తోన్న మరో బెస్ట్ ఫ్లాన్ రూ. 1599. ఈ ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకుంటే 84 రోజులపాటు వ్యాలిడిటీ లభిస్తోంది. ప్రతీ రోజూ 2.5 జీబీ డేటా పొందొచ్చు. మొత్తం 210 జీబీ డేటా లభిస్తుంది. ఇక ఉచిత నెట్‌ఫ్లిక్స్‌తో పాటు.. అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్, ఎస్ఎంఎస్‌లు పొందొచ్చు. ఇక ఎయిర్ కూడా ఇలాంటి ఒక ప్లాన్‌ను అందిస్తోంది.ఎయిర్‌టెల్ తీసుకొచ్చిన రూ.1798 ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకుంటే 84 రోజుల వ్యాలిడిటీ లభిస్తుంది. ప్రతీ రోజూ 3 బీబీ డేటా చొప్పున మొత్తం 252 జీబీ డేటా పొందొచ్చు. అన్‌లిమిటెడ్ కాల్స్‌తో పాటు, రోజుకు 100 ఉచిత ఎస్ఎంఎస్‌లుపొందొచ్చు. అన్‌లిమిటెడ్ 5జీ డేటా లభిస్తుంది.



# వ్యాపారం

## పర్యాటకులకు శుభవార్త..
## ఈ దేశం భారత్ సహా 35 దేశాలకు వీసా రహిత యాక్సెస్




ఒక దేశం నుంచి మరో దేశానికి వెళ్లాలంటే వీసా తప్పనిసరి కావాల్సిందే. అయితే ఇటీవల కాలం నుంచి కొన్ని దేశాలు ఎలాంటి వీసా లేకుండా అనుమతి ఇస్తున్నాయి. భారత్‌తో పాటు ఇతర దేశాలకు కొన్ని దేశాలు వీసా రహిత సదుపాయాన్ని కల్పిస్తున్నాయి. భారతీయ పాస్‌పోర్ట్ హెూల్డర్‌లకు పొరుగు దేశం శ్రీలంక శుభవార్త అందించింది. పొరుగు దేశం భారతదేశంతో సహా అనేక దేశాల నివాసితులకు వీసా రహిత ప్రాప్యతను ప్రకటించింది. ప్రకటన ప్రకారం, భారతీయ ప్రయాణికులు త్వరలో శ్రీలంకకు వీసా రహిత సదుపాయం పొందవచ్చు. 35 దేశాలు 6 నెలల పాటు ప్రయోజనం వార్తా సంస్థ పీటీఐ నివేదిక ప్రకారం, శ్రీలంక 35 దేశాలకు వీసా-రహిత యాక్సెస్ సౌకర్యాన్ని ప్రకటించింది. వాటిలో భారతదేశం, అమెరికా, బ్రిటన్ వంటి దేశాలు ఉన్నాయి. అక్టోబరు 1 నుంచి ఈ మార్పు అమల్లోకి రానుంది. 6 నెలల పాటు దీన్ని అమలు చేస్తున్నారు. ఈ మార్పును శ్రీలంక ప్రభుత్వ క్యాబినెట్ ఆమోదించింది. భారత్‌తో పాటు ఈ దేశాల నుంచి వచ్చే ప్రయాణికులు ప్రయోజనం శ్రీలంక పర్యాటక మంత్రి హరీన్ ఫెర్నాండోను ఉటంకిస్తూ నివేదిక పేర్కొంది. అక్టోబర్ 1 నుండి 35 దేశాల నుండి వచ్చే ప్రయాణికులకు శ్రీలంకకు వెళ్లడానికి వీసా అవసరం లేదు. ఈ పాలసీ ఆరు నెలలపాటు ఉంటుంది. చైనా, జర్మనీ, నెదర్లాండ్స్, బెల్జియం, స్పెయిన్, ఆస్ట్రేలియా, డెన్మార్క్, పోలాండ్, కజకిస్తాన్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, నేపాల్, ఇండోనేషియా, రష్యా, థాయిలాండ్‌తోపాటు భారతదేశం, అమెరికా, బ్రిటన్‌లు ఈ సదుపాయాన్ని పొందబోతున్నాయి. ఈ దేశాల పాస్‌పోర్ట్ హెూల్డర్‌లకు కూడా సౌకర్యం.. మలేషియా, జపాన్, ఫ్రాన్స్, కెనడా, చెక్ రిపబ్లిక్, ఇటలీ, స్విట్జర్లాండ్, ఆస్ట్రియా, ఇజ్రాయెల్, బెలారస్, ఇరాన్, స్వీడన్, దక్షిణ కొరియా, ఖతార్, ఒమన్, బహ్రెయిన్, న్యూజిలాండ్ వంటి దేశాల పాస్‌పోర్ట్ హెూల్డర్లు కూడా వీసా రహిత యాక్సెస్‌ను పొందబోతున్నారు. భారతీయులు వీసా ఛార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదు శ్రీలంక ఆర్థిక వ్యవస్థకు పర్యాటకం చాలా ముఖ్యమైనది. ప్రతి సంవత్సరం వివిధ దేశాల నుంచి లక్షలాది మంది పర్యాటకులు శ్రీలంకను సందర్శించేందుకు వస్తుంటారు. కొద్ది రోజుల క్రితమే శ్రీలంకలో వీసా ఆన్ అరైవల్ ఫీజును పెంచి వివాదం సృష్టించారు. శ్రీలంకలో వీసా ఆన్ అరైవల్ సౌకర్యాన్ని ఒక విదేశీ కంపెనీ నిర్వహిస్తోంది. భారతదేశం, చైనా, జపాన్, రష్యా, మలేషియా, థాయ్‌లాండ్, ఇండోనేషియా నుండి ప్రజలు ఎటువంటి రుసుము లేకుండా శ్రీలంకలో పర్యాటక వీసాలు పొందుతారు.

## దేశంలోని 540 నగరాల్లో టాటా ఛార్జింగ్ స్టేషన్లు.. ఈ కంపెనీలతో ఒప్పందం



టాటా మోటార్స్ తన ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ సదుపాయాలను మరింత మెరుగుపరచడానికి డెల్టా ఎలక్ట్రానిక్స్ ఇండియా, థండర్‌ప్లస్ సొల్యూషన్స్ అనే రెండు ప్రముఖ కంపెనీలతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాలను మరింత సౌకర్యవంతంగా, అందుబాటులోకి తీసుకురావడమే ప్రధాన లక్ష్యం పెట్టుకుంది టాటా. భారతదేశంలోని ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీలలో ఒకటైన టాటా మోటార్స్ ఎలక్ట్రిక్ వాహనాల రంగంలో కూడా వేగంగా అభివృద్ధి చెందుతోంది. సంస్థ ఈ భాగస్వామ్యంలో 540 కొత్త ఫాస్ట్ ఛార్జింగ్ స్టేషన్లు స్థాపించింది. తద్వారా ఎలక్ట్రిక్ వాహనాల యజమానులు ఛార్జింగ్ కోసం ఆప్షన్లను పొందవచ్చు. అలాగే వారు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఎక్కువ దూరం ప్రయాణించవచ్చు. 50కి పైగా నగరాల్లో ఛార్జింగ్ స్టేషన్లు: టాటా మోటార్స్ ఈ ఛార్జింగ్ పాయింట్ 50 కంటే ఎక్కువ నగరాల్లో ఇన్‌స్టాల్ కానున్నాయి. ఈ నగరాల్లో 540కి పైగా ఛార్జింగ్ స్టేషన్లు నిర్మించనున్నారు. టాటా మోటార్స్ ప్రకారం, ఈ ఛార్జింగ్ స్టేషన్ ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగళూరు, పూణె, కొచ్చి వంటి నగరాల్లో ఏర్పాటు కానున్నాయి. అలాగే, ఎక్కువగా ఉపయోగించే రూట్లలో ఛార్జింగ్ మౌలిక సదుపాయాలను విస్తరించనున్నట్లు టాటా మోటార్స్ తన ప్రకటనలో తెలిపింది. తద్వారా కస్టమర్లు మరింత సౌలభ్యాన్ని పొందుతారు. ఈవీ వాహనాలకు మరింత ప్రోత్సాహాన్ని పొందుతారు. మీరు ఈ విధంగా ప్రయోజనం పొందుతారు. ఛార్జింగ్ సౌకర్యాలు సులభంగా అందుబాటులో ఉంటే, ఎక్కువ మంది ప్రజలు ఎలక్ట్రిక్ వాహనాలను అవలంబిస్తారు. ఇది కాలుష్యాన్ని తగ్గించడమే కాకుండా దేశ ఇంధన భద్రతను కూడా పెంచుతుంది. అదనంగా, టాటా మోటార్స్ రాబోయే సంవత్సరాల్లో కొత్త ఈవీ మోడళ్లను విడుదల చేయడానికి తన ఈవీ పోర్ట్‌ఫోలియోను మరింత విస్తరింపజేస్తుందని, ఇది భారతీయ కస్టమర్ల అవసరాలు, ప్రాధాన్యతలను దృష్టిలో ఉంచుకుని రూపొందించబడుతుందని స్పష్టం చేసింది. ఛార్జింగ్ నెట్‌వర్క్‌ను ప్రోత్సహించడానికి ప్రాధాన్యత ఈ భాగస్వామ్యం ద్వారా టాటా మోటార్స్ ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ నెట్‌వర్క్‌ను ప్రోత్సహించడమే కాకుండా, స్థిరమైన, పర్యావరణ అనుకూల రవాణా వ్యవస్థను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ దశ భారతదేశ ఈవీ పరిశ్రమ అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని, దేశం క్లీన్, గ్రీన్ ఎనర్జీ వైపు పయనించడంలో సహాయపడుతుందని కంపెనీ విశ్వసిస్తోంది.

# మహానటిలో ఎన్నార్ పాత్ర నా అదృష్టం
## నటుడు నాగచైతన్య వెల్లడి

'మహానటి' సినిమాలో పాత్రను తప్పించుకోవడానికి ఎన్నో ప్రయత్నాలు చేసినట్లు నటుడు నాగచైతన్య తెలిపారు. జీ5లో ప్రసారమయ్యే 'జయమ్ము నిశ్చయమ్మురా' కార్యక్రమానికి ఆయన అతిథిగా హాజరయ్యారు. తన కెరీర్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. అలాగే, ప్రతి ఒక్కరి జీవితంలో ఒడుదొడుకులు ఉంటాయని, వాటి నుంచి పాఠం నేర్చుకొని పాజిటివ్‌గా ఆలోచిస్తూ ముందుకు వెళ్తే జీవితం ఆనందంగా ఉంటుందన్నారు. మహానటి' సినిమా గురించి ఆయన గుర్తుచేసుకుంటూ.. 'నాగ్ అశ్విన్ నాకు 'మహానటి'లో తాతయ్య పాత్ర (ఏఎన్‌ఆర్) చేయాలని చెప్పగానే తప్పించుకోవడానికి చాలా ప్రయత్నం చేశా. ఎందుకంటే ఆయన లాగా నటించడం మరొకరికి సాధ్యం కాదు. 'నేను ఏఎన్నార్‌లా చేయడం ఏంటి?. నా వల్ల కాదు. అది అసాధ్యం. మర్చిపోండి' అని నాగ్ అశ్విన్‌తో చెప్పాను. పైగా ఆ సమయంలో 'సవ్యసాచి' షూటింగ్ చేస్తున్నా. గడ్డంతో డిఫరెంట్ లుక్‌లో ఉన్నా. ఆ సినిమాలో ఏఎన్నార్ పాత్రకు ఈ లుక్ సరిపోదని కారణం చెప్పి తప్పించుకోవాలనుకున్నా. గడ్డం తీయలేనని పంపించేశా. మళ్లీ నెలన్నర తర్వాత నాగ్ అశ్విన్ నా దగ్గరకు వచ్చాడు. 'వీఎఫ్ఎక్స్‌లో గడ్డం తీసేస్తాను. ఈ క్యారెక్టర్‌లో నువ్వు మాత్రమే నటించాలి' అని పట్టుబట్టాడు. దీంతో ఓకే చెప్పానన్నారు. తర్వాత ఆలోచిస్తే ఒక విషయం అర్థమైంది. ఒకవేళ నేను చేయకపోతే వేరే నటుడు ఆ పాత్రలో చేస్తాడు. తాతయ్యగా వేరే వాళ్లు చేయడమంటే నా మనసు అంగీకరించదు. నాకు ఆఫర్ వచ్చాక.. నేనుండగా ఆ పాత్ర మరొకరు చేయడం ఏంటి? అనిపించింది. ఎవరేమనుకున్నా చేయాలి అని నిర్ణయించుకున్నా. ఆయనలాగా నేను నటించడం నాకు దక్కిన అదృష్టమని భావించాను. ఆయనపై నా ప్రేమను చూపించడానికి నాకు దక్కిన అవకాశమని అంగీకరించానని నాగచైతన్య చెప్పారు.







# చాలాకాలం తరవాత మళ్లీ తెర మీదకు సమంత
## మా ఇంటి బంగారం'తో ఫ్యాన్స్ ముందుకు



స్టార్ హీరోయిన్ సమంత చాలా రోజుల తర్వాత మళ్లీ సిల్వర్ స్క్రీన్‌కి రాబోతున్నారు. హెల్త్ ప్రాబ్లం కారణంగా సినిమాలకు కొంత బ్రేక్ ఇచ్చిన సమంత తర్వాత ప్రొడ్యూసర్ గా ఎంట్రీ ఇచ్చి తన ప్రొడక్షన్ హౌస్ 'ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్' పేరిట 'శుభం' మూవీతో నిర్మాతగా తన అడుగులు పెట్టి మొదటి చిత్రం తోనే హిట్ అందుకుంది. ఇప్పుడు మరో ప్రాజెక్ట్ 'మా ఇంటి బంగారం'తో ఫ్యాన్స్ ముందుకు రాబోతుంది. గతేడాది ఈ మూవీ నుండి విడుదల చేసిన అనౌన్స్‌మెంట్ వీడియోలో సమంత గన్, మెడలో తాళి బొట్టు, రక్తంతో నిండిన ముఖంతో ఫుల్ డ్రామా లుక్‌లో కనిపించారు. ఈ లుక్ చూసిన ఫ్యాన్స్ ఈ సినిమా షూటింగ్ ఎప్పుడు మొదలవుతుందని ఎదురు చూసే పరిస్థితి నెలకొంది. ఆ అప్‌డేట్ కోసం సోషల్ మీడియా ఫ్యాన్స్ చాలా కాలంగా ఎదురుచూస్తున్నారు. ఇక ఇప్పుడు ఈ నెలలోనే 'మా ఇంటి బంగారం' షూటింగ్ ప్రారంభం అవుతుంది అంటూ సమంత స్వయంగా తెలిపారు. దీంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుష్. చాలా రోజుల తర్వాత సమంతను మళ్లీ స్క్రీన్‌లో చూడబోతున్నాం అంటూ మురిసి పోతున్నారు. సోషల్ మీడియాలో ఇప్పటికే ఈ వార్త ట్రెండ్ అవుతోంది.

# గృహిణి అని గర్వగా చెప్పండి
## నామోషీ పడాల్సిన పనిలేదన్న అమితాబ్

బాలీవుడ్ షహెన్‌షా అమితాబ్ బచ్చన్ మాటలంటే ఎంత స్పెషల్‌గా ఉంటాయో అందరికీ తెలిసిందే. తాజాగా కేబీసీ షోలో బిగ్‌బీ చెప్పిన మాటలు ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యాయి. ఓ కంటెస్టెంట్‌ని ఉద్దేశించి ఆయన.. చాలామంది మహిళలు 'నేను గృహిణిని' అని చిన్నగా అంటారు. కానీ ఇది చిన్న విషయం కాదు. గర్వంగా చెప్పండి! ఇంటి పనులు చూసుకోవడం, కుటుంబాన్ని కాపాడుకోవడం అంటే పెద్ద బాధ్యత' అని చెప్పడం అక్కడ ఉన్నవారినే కాదు, టీవీ ముందు చూసిన వాళ్లను కూడా ఇన్‌స్పైర్ చేసింది.ఇంకా ఆయన ఒక ఇంట్రెస్టింగ్ పాయింట్ షేర్ చేశారు. 'కోవిడ్ సమయంలో పురుషులు ఇంటి పనులు చేయాల్సి రావడం తో, గృహిణుల కష్టాలెంత కఠినమో అర్థమైంది' అన్నారు. బిగ్‌బీ చెప్పిన ఈ మాటలు వేదికపైనే చప్పట్ల వర్షం కురిపించాయి. నిజంగానే కదా.. మనం సాధారణంగా తీసుకునే 'ఇంటి పనులు' వెనుక అంత కష్టం, డెడికేషన్ ఉంటుందని ఆయన ఒక్క మాటలో చెప్పేశారు. అదే కాకుండా, ఇటీవల జరిగిన మహిళల క్రికెట్ వరల్డ్ కప్ మ్యాచ్‌లో భారత్ పాకిస్థాన్‌పై సాధించిన అద్భుత విజయాన్ని కూడా బిగ్‌బీ ప్రత్యేకంగా ప్రశంసించారు. 'భారతదేశానికి వీళ్లు అతిపెద్ద సంపద' అంటూ ట్వీట్ చేశారు. ఇలా ఎప్పటికప్పుడు పాజిటివ్‌గా మాట్లాడే అమితాబ్ బచ్చన్ కామెంట్స్ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి.




# క్రికెటర్ సచిన్‌తో ప్రయాణం జీవితంలో మరవలేని అనుభూతి: తమన్



ప్రముఖ సంగీత దర్శకుడు ఎస్.ఎస్. తమన్ మరోసారి వార్తల్లో నిలిచారు. సంగీతంతో ప్రేక్షకుల మనసు దోచుకుంటూనే, సోషల్ మీడియాలోనూ యాక్టివ్‌గా ఉంటూ తన సినిమాలకు సంబంధించిన అప్‌డేట్స్‌తో పాటు వ్యక్తిగత అనుభవాలను పంచుకుంటూ అభిమానులను ఎప్పటికప్పుడు అలరిస్తూ ఉంటారు. తాజాగా తమన్ తన ఎక్స్ ఖాతాలో షేర్ చేసిన ఓ పోస్ట్ నెట్టింట్లో వైరల్ అవుతోంది. ఇందులో ఆయన తనకు తారసపడిన అరుదైన క్షణాన్ని అభిమానులతో పంచుకున్నారు. డల్లాస్ నుండి దుబాయ్‌కు వెళ్తున్న సమయంలో తనతో కలిసి ప్రయాణించిన క్రికెట్ లెజెండ్ సచిన్ టెండూల్కర్ గురించి ట్వీట్ చేస్తూ, ఆయనతో దిగిన ఫోటోను పోస్ట్ చేశారు. క్రికెట్ దేవుడు సచిన్ టెండూల్కర్ గారితో డల్లాస్ నుంచి దుబాయ్ వరకు ప్రయాణించడం గొప్ప అనుభవం. ప్రయాణ సమయంలో మేమిద్దరం చాలా విషయాలు మాట్లాడుకున్నాం. సీసీఎల్ మ్యాచ్‌లలో నా బ్యాటింగ్ వీడియోలు చూపించాను. చూసిన వెంటనే సచిన్ 'నీ బ్యాట్ స్పీడ్ అద్భుతంగా ఉంది' అని ప్రశంసించారు. ఇది నా జీవితంలోని గొప్ప క్షణం. త్వరలోనే ఆయనతో కలిసి పని చేసే అవకాశం రావొచ్చు' అంటూ తమన్ పేర్కొన్నారు.తమన్ చివరిగా 'త్వరలో కలిసి పని చేయొచ్చు' అనే వ్యాఖ్య నెటిజన్లలో ఆసక్తిని రేపుతోంది. దీనిపై సోషల్ మీడియాలో వివిధ ఊహాగానాలు వెలువడుతున్నాయి. 'సచిన్ సినిమాల్లో నటించనున్నారా?, తమన్ సచిన్ బయోపిక్‌కి సంగీతం అందించనున్నారా?, లేదా ఇద్దరూ ఏదైనా క్రికెట్ ప్రాజెక్ట్ కోసం కలవబోతున్నారా? అని అభిమానులు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. తమన్ కేవలం సంగీత దర్శకుడిగానే కాకుండా సెలబ్రిటీ క్రికెట్ లీగ్ లో తెలుగు వారియర్స్ తరపున క్రికెట్ ఆడుతూ తన బాటింగ్ టాలెంట్‌ను చూపించారు. చాలా మ్యాచుల్లో తన ఆటతో జట్టుకు విజయాన్ని అందించారు. ఇప్పుడు ఆయన బ్యాటింగ్ గురించి సచిన్ కూడా మాట్లాడటం తమన్‌కు మరింత గర్వకారణంగా మారింది. ఇటీవలే పవన్ కల్యాణ్ నటించిన 'ఓజీ' చిత్రానికి సంగీతం అందించి మ్యూజికల్ బ్లాక్‌బస్టర్‌గా మార్చిన తమన్, ప్రస్తుతం 'అఖండ 2: తాండవం', ప్రభాస్ 'ది రాజా సాబ్' వంటి భారీ ప్రాజెక్టులకి పనిచేస్తున్నారు. 'ఓజీ'లో తమన్ సంగీతం సినిమా విజయానికి కీలక కారణమైందని దర్శకుడు సుజీత్ ప్రత్యేకంగా అభినందించిన విషయం తెలిసిందే.

# నాగశౌర్య కొత్త సినిమా బ్యాడ్ బాయ్ కార్తీక్ టీజర్ విడుదల చేసిన మేకర్స్

నాగశౌర్య ప్రధానపాత్రలో నటిస్తోన్న చిత్రం 'బ్యాడ్ బాయ్ కార్తీక్' రామ్ దేశినా (రమేశ్) దర్శకత్వం వహిస్తున్నారు. విధి కథానాయిక. తాజాగా ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. యూత్‌ఫుల్, యాక్షన్ ఎంటర్‌టైనర్ కథతో దీనిని తెరకెక్కించినట్లు టీజర్ ఆధారంగా అర్థమవుతోంది. నటి పూర్ణ సీరియస్ లుక్‌లో కనిపించగా.. సాయి కుమార్ పోలీస్ పాత్రలో తనశైలిలో డైలాగ్ చెప్పారు. ఛలో సినిమాతో సూపర్ హిట్ అందుకుని బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ వచ్చిన నాగశౌర్య కొంత కాలంగా సైలెంట్ అయ్యాడు. చివరిగా 2023 లో రంగబలి అనే సినిమాతో ఆడియెన్స్ ముందుకు వచ్చాడు. ఆ సినిమా కూడా యావరేజ్ టాక్ తెచ్చుకుంది. దాంతో సినిమాలకు లాంగ్ గ్యాప్ ఇచ్చేసాడు. ఇక ఇప్పుడు లేటెస్ట్ గా నాగ శౌర్య 'బ్యాడ్ బాయ్ కార్తీక్' అనే యాక్షన్-ప్యాక్డ్ ఎంటర్‌టైనర్‌తో ప్రేక్షకులని అలరించటానికి వస్తున్నాడు. నూతన దర్శకుడు రామ్ దేశిన దర్శకత్వం వహించిన ఈ సినిమాను ఎప్పుడో ప్రకటించాడు శౌర్య. ఎప్పటినుండో సెట్స్ పై ఉన్న ఈ సినిమా టీజర్ ను ఈ రోజు రిలీజ్ చేసారు మేకర్స్. అవుట్ అండ్ అవుట్ యాక్షన్ ఎంటె÷-టంల్గ÷నర్ గా బ్యాడ్ బాయ్ కార్తీక్ టీజర్ ను రిలీజ్ చేసారు. భార్గ్ ÷ట్స్, రొటీన్ డైలాగ్స్ తో నింపేసారు. ఇక చివర్లో వెన్నెల కిషోర్ తో ఏదో కామెడీ అని ట్రై చేసారు. ఓవరాల్ గా చూస్తే బ్యాడ్ బాయ్ కార్తీక్ ఒక రొటీన్ కమర్షియల్ టీజర్ లానే అనిపిస్తోంది. ఈ సినిమాలో సీనియర్ నటుడు సముద్రఖని, సీనియర్ నరేష్, సాయికుమార్, మరియు శ్రీదేవి విజయ్‌కుమార్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాకి రసూల్ ఎల్లోర్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా తమిల్ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ హారిస్ జయరాజ్ సంగీతం అందిస్తున్నారు. నాగ శౌర్య కు జోడిగా వీధి హీరోయిన్ గా నటిస్తుండగా వైష్ణవి ఫిలింస్ పతాకంపై శ్రీనివాసరావు చింతలపూడి ఈ చిత్రాన్ని నిర్మించారు.




Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 9014159785, Mail:thecrimenews123@gmail.com